

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

25-6-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 146 పేజీలు: 10+4 వెల: 6.50


హజ్ యాత్రలో 1,301 మంది మృతి 5లో

కేరళ పేరు మార్పునకు అసెంబ్లీ తీర్మానం



## కొలువుదీరిన కొత్త సభ

ప్రమాణం చేసిన ప్రధాని, మంత్రులు

18వ లోక్‌సభ సమావేశాలు ఆరంభం

ప్రోటెం స్పీకర్ నియామకంపై విపక్ష కూటమి నిరసన

26న స్పీకర్ ఎన్నిక, 27న ఉభయ సభల నుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



ప్రమాణం చేస్తున్న ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, జూన్ 24:** ఎన్డీయే ప్రభుత్వ పాలన ప్రారంభం అయింది. 18వ లోక్‌సభ తొలిరోజు సమావేశాల్లో ఎంపిలు, కేబినెట్ మంత్రులు ప్రమాణస్వీకారాలుచేసారు. సమావేశాల ప్రారంభానికి ముందు రాష్ట్రపతి భవన్‌లో ప్రొటెమ్‌స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు. ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు షురూ అయ్యాయి. కేబినెట్ మంత్రులప్రమాణ స్వీకారాలు మెహతాబ్ ఆధ్వర్యంలో జరిగాయి. ప్రమాణస్వీకారం అనంతరం ప్రధానిమోడీ, లోక్‌సభలో ఇతర నాయకులు మెహతాబ్‌ను అభినందిస్తూ ప్రసంగాలుచేసారు. తర్వాత ప్రధాని నరేంద్రమోడీ ముందుగా ప్రమాణస్వీకారంచేసారు. ఆతర్వాత కేంద్ర మంత్రులు మొత్తంగా తొలిరోజు ప్రమాణాలుచేసారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్‌షా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్, జ్యోతిరాదిత్య సింధియా, కింజరాపు ఎర్రన్నాయుడు, వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, విద్యుత్‌మంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్, రోడ్ల రవాణా మంత్రి నితిన్ గడ్కరీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజులతోతో ప్రొటెమ్ స్పీకర్‌ప్రమాణ స్వీకారాలు చేయించారు. ఇక వచ్చే రెండురోజులపాటు జరిగే సమావేశంలో ఇతర సభ్యుల >>2



సోమవారం పార్లమెంటుకు పంచెకట్టుతో వచ్చిన మంత్రి కిషన్ రెడ్డి, ఎంపి అప్పలనాయుడు

## పార్లమెంటులో తెలుగు పరిమళం

పంచెకట్టుతో వచ్చిన మంత్రి కిషన్ రెడ్డి, ఎంపి అప్పల నాయుడు

పురందేశ్వరి సహా నలుగురు ఎంపీలు తెలుగులో ప్రమాణం

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లోక్‌సభ సభ్యులు ప్రమాణ స్వీకారం సమయంలో తెలుగుదనం వెల్లివిరిసింది. ఎపి నుంచి లోక్‌సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, సభ్యులు సోమవారం అచ్చతెలుగు ఆహార్యంలో వచ్చి తేట తెలుగులో ప్రమాణ స్వీకారం చేసారు. ఈ ముచ్చట దేశవ్యాప్తంగా ఎపి, తెలంగాణ, తెలుగువారున్న అనేక ప్రాంతాల్లోని ప్రజలను ఉప్పొంగింప చేసింది. తొలిపదాలతో "---అనే" అంటూ మన వాళ్లు ప్రమాణం చేస్తుంటే వర్తమానం భాషాభిమానం ఉప్పొంగింది. యాస మరిచి అందంగా ఈ దృశ్యాలను హృదయాల్లో పదిల పరుచుకుంది. 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రోటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎంపీలు తెలుగులో ప్రమాణం చేసిన మహా విశేషాన్ని సృష్టించారు. తొలుత ఎన్డీయే మంత్రివర్గంలోని కేంద్రమంత్రులు జి. కిషన్‌రెడ్డి, కింజరాపు రామ్మోహన్ నాయుడు (టిడిపి), పెమ్మసాని చంద్రశేఖర్ (టిడిపి), బండి సంజయ్ (బిజెపి), భూపతిరాజు శ్రీనివాసవర్మ (బిజెపి) తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిమండలి సభ్యుల ప్రమాణం పూర్తయిన తర్వాత ఆంగ్ల అక్షరమాల >>2



సోమవారం కేబినెట్ మీటింగ్‌లో సిఎం చంద్రబాబు

## త్వరలో 7 శ్వేత పత్రాలు

• పోలవరం, అమరావతి సహా ఏడు అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేస్తామన్న సిఎం చంద్రబాబు
• మంత్రిమండలి కీలక నిర్ణయం
• మెగా డిఎస్సీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, సామాజిక పింఛను మొత్తాల పెంపు
• హెల్త్ విశ్వవిద్యాలయానికి తిరిగి ఎన్టీఆర్ పేరు
• గంజాయి నియంత్రణకు హోంమంత్రి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. అధికారంలోకి రాగానే వాగ్దానాలను అమలు చేసేందుకు తాను తొలిసారి సంతకాలు చేసిన అయిదు అంశాలు తక్షణం అమలులోకి వస్తాయన్నారు. నూతనంగా రాష్ట్రంలో అధికారంలో వచ్చిన టిడిపి, జనసేన, బిజెపి పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తొలి మంత్రివర్గ సమావేశం సోమవారం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఈ కేబినేట్ భేటీలో పలు కీలకంశాలపై చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్దితి,



కేబినెట్ మీటింగ్‌లో పాల్గొన్న డిప్యూటీ సిఎం పవన్, హోంమంత్రి అనిత తదితరులు

లాఅండ్ ఆర్డర్, పోలవరం, అమరావతి, విద్యుత్తు, పర్యావరణం, మద్యం అంశాలను విడుదల చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఎం చంద్రబాబు అయిదు కీలక డాక్యుమెంట్లుపై సంతకాలు చేసారు.

వీటిపై ఒక్కొక్కటిగా క్యాబినెట్‌లో చర్చ జరిగింది. తొలి సంతకం చేసిన మేగా డిఎస్సీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కొత్తగా టెట్ నిర్వహణ, టెట్ లేకుండా డిఎస్సీ నిర్వహణ ప్రతిపాదనలపై చర్చించారు. డిఎస్సీ నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు క్యాబినెట్ ముందుంచారు. జూలై1 నుంచి ప్రక్రియను ప్రారంభించి డిసెంబర్ 10లోపు 16,347 పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళికను రూపొందించారు. ఫించన్ల పెంపుపై మంత్రి వర్గంలో చర్చించారు. మేగా డిఎస్సీలో కేటగిరి వారిగా గమనించినప్పుడు ఎస్టీటీ 6371, పిఇటి 132, స్కూల్ అసిస్టెంట్లు 7725, టిజిటి 1781, పిజిటి 286, ప్రిన్సిపల్స్ 52, ఇతర పోస్టులు ఉన్నాయి. >>2



సోమవారం శ్రీశైల మల్లికార్జునుడి దర్శనానికి వచ్చిన తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మంత్రి జూపల్లి, పలువురు ఎమ్మెల్యేలు 6లో

## గనులు, ఎక్సైజ్ పూర్తి ప్రక్షాళన

-మంత్రి కొల్లు రవీంద్ర బాధ్యతల స్వీకారం



సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జూన్ 24,ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్ల కాలంలో పూర్తి స్థాయిలో నిర్లక్ష్యానికి గురైన గనులు, ఎక్సైజ్ శాఖలను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టంచేసారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన ఖనిజ సంపద వనరులను ప్రజా శ్రేయస్సు కోసం సద్వినియోగం చేస్తామన్నారు. సోమవారం ఉదయం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం మూడో బ్లాక్ మొదటి అంతస్తులో ఆయనకు కేటాయించిన ఛాంబరులో వేదపండితుల మంత్రోశ్చారణల మధ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 2022వ సంవత్సరం నుంచి పెండింగ్ ఉన్న ఓఎన్జీసీ పెట్రోలియం మైనింగ్ లీజు పునరుద్ధరణ ఫైల్‌పై తొలి సంతకం చేశారు. పెట్రోలియం నేచురల్ గ్యాస్ నిబంధన 1959 ప్రకారం కొన్ని షరతులకు లోబడి >>2



సోమవారం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన చలనచిత్ర నిర్మాతలు

## చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అండ

తనను కలిసిన సినీ నిర్మాతలకు డిప్యూటీ సిఎం పవన్ హామీ

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుచలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయి సహకారం అందిస్తుందని డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. తెలుగు చిత్రరంగం నుంచి వచ్చిన తనకు పరిశ్రమ బాధలు తెలుసునన్నారు. తాను ఇప్పటికి చలనచిత్ర పరిశ్రమకు చెందిన వాడిననే విషయం మరువద్దన్నారు. ఒక సినిమా నిర్మాణం దాని వెనుక కష్టాలు, నిర్మాతలు, దర్శకులు, నటులు పడుతున్న ఇక్కట్లు, సినిమాలు విడదలయి అవ్వకముందే జరిగే నేగిటివ్ ప్రచార ప్రభావంపై ఎటువంటిదో తనకు తెలుసున్నారు. తప్పకుండా ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి అందరి సూచనలు, సలహాలు తీసుకుని ముందుకు అడుగులు వేస్తామన్నారు. సినిమా చంద్రబాబుకు సినిమా వారి అభ్యున్నతి గురించి మంచి దూర దృష్టితో కూడిన ఆలోచన ఉందన్నారు. పవన్ కల్యాణ్‌తో తెలుగు సినీ నిర్మాతలు సోమవారం మధ్యాహ్నం తరువాత భేటీ అయ్యారు. చిత్ర పరిశ్రమ సమస్యలు, రాష్ట్రంలో సినీరంగం విస్తరణకు ఉన్న అవకాశాలు, తదితర కీలక అంశాలపై చర్చిస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకొన్న నిర్మాతలు.. అక్కడి నుంచి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అప్పుడే తొలి క్యాబినెట్ భేటీ ముగిసిన తర్వాత అక్కడికి చేరుకున్న పవన్‌తో సమావేశమయ్యారు. సినీ పరిశ్రమ ఇబ్బందులను పవన్‌కు నివేదించారు.

ఈ సమావేశంలో సినిమా టొగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సైతం ఉన్నారు. పవన్‌ను కలిసిన వారిలో ప్రముఖ నిర్మా తలు అల్లు అరవింద్, అశ్వనీదత్, సురేశ్‌బాబు, ఏఎం రత్నం, >>2

## తొలిసంతకాలు చేసిన లోకేష్

♦ మంత్రిగా బాధ్యతలు స్వీకారం ♦ విద్యాలయాలకు అత్యంత ప్రాధాన్యమిస్తానని వెల్లడి

**విజయవాడ,జూన్ 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఐటి, విద్యా, ఆర్టీజీ శాఖల మంత్రిగా నారా లోకేష్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. సోమవారం సచివాలయంలో తనకు కేటాయించిన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన బాధ్యతలను స్వీకరించారు. పలు దస్త్రాలను ఆయన పరిశీలించారు. మెగా డిఎస్సీ సంబంధిత దస్త్రంపై నారా లోకేష్ మొదటి సంతకం చేసారు. 16,347 పోస్టుల భర్తీకి విధివిధానాలను క్యాబినెట్ ముందుపెట్టే ఫైల్‌పై ఆయన సంతకం పెట్టారు. అంతకు ముందుకు సచివాలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు పండితులు వేద మంత్రోచ్ఛరణలతో స్వాగతం పలికారు. చాంబర్‌లోకి నారా లోకేష్ ప్రవేశించిన తరువాత వేదాశీస్సులు అందించారు.

ఈ నడుమ బాధ్యతలను స్వీకరించిన అనంతరం నారా లోకేష్‌కు సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, తెలుగుదేశం పార్టీ నేతలు అభినందనలు తెలిపారు. మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, సవిత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక లోకేష్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించే ముందు తనకుర్చికివేసిన కవర్లు తీసివేసారు. ఇలా ఎప్పుడు చేయవద్దని అందరి మాదిరిగానే తనకుర్చి ఉండాలన్నారు. తమ మంత్రిత్వశాఖలకు చెందిన పలు అంశాలపై లోకేష్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు. ప్రతి అంశాన్ని ప్రాధాన్యతతో కూడినదిగా భావించి పనిచేద్దామన్నారు. లోకేష్ బాధ్యతలను స్వీకరించిన తరువాత మీడియాతో మాట్లాడుతూ ఏపీలో పాఠశాలనుంచి ఉన్నత విద్య వరకు నాణ్యతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు. ఐటిరంగంలోను పలు సంస్కరణలు తీసుకుని వస్తామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడి నాయకత్వంలో మానవ వనరుల రంగంలో మంచి ఫలితాలను సాధిస్తామన్నారు. విద్యారంగంలో ప్రభుత్వం చేపట్టే ప్రతి అంశాన్ని ఉపాధ్యాయవర్గాలతో చర్చిస్తామన్నారు. మంత్రిగా లోకేష్ బాధ్యతలను స్వీకరించిన సందర్భంలో ఉపాధ్యాయ, విద్యార్ధి సంఘాల



సోమవారం మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న నారా లోకేష్

నాయకులు ఆయనను స్వయంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. వారితో లోకేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ. విద్యార్ధి వర్గాలకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## ఉచిత సీట్ల జీవో రద్దు చేసిన హైకోర్టు

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యాహక్కు చట్టంలో భాగంగా ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు కల్పించాలంటూ గత ప్రభుత్వం జారీచేసిన జీవోను రద్దు చేస్తూ ఎపి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాహక్కు చట్టం పరిధిలో అన్‌ఎయిడెడ్ పాఠశాలలపై 25శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని తూర్పుగోదావరి జిల్లా ప్రైవేటు పాఠశాలల అసోషియేషన్, ఇస్మా సంయుక్తంగా వేసిన పిటిషన్లను హైకోర్టు సోమవారం విచారించింది. ప్రభుత్వం జీవోలు జారీ 2022-23.2023-24 విద్యాసంవత్సరాలకుగాను ప్రైవెట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25శాతం ఉచిత సీట్లు కల్పించాలన్న గత ప్రభుత్వ జీవోలను ప్రభుత్వ నిర్ణయాన్ని ఎపి హైకోర్టు తప్పుబట్టింది. ఈ నిర్ణయాన్ని తొందరపాటు చర్యగా అభివర్ణించింది. ఈ కేసులో పిటిషనర్ల తరపున న్యాయవాది మతుకుమిల్లి శ్రీవిజయ్ వాదనలను విన్పించారు. ఈ కేసులో జీవోలను రద్దు చేసినందున ప్రభుత్వ ఉత్తర్వులు అమలులో ఉండవని హైకోర్టు స్పష్టం చేసింది.


సోమవారం పార్లమెంటుకు సైకిల్‌పై వచ్చిన విజయనగరం ఎంపి అప్పల నాయుడు

# త్వరలో 7 శ్వేత పత్రాలు

>> వీటన్నింటిని ఒక షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. దీని కింద ఇచ్చే మొత్తం రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచే నిర్ణయానికి ఆమోదం తెలిపారు. జూలై1 నుంచి పెంచిన పింఛన్లు అందజేయాలని నిర్ణయించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కరికి రూ.7వేల ఫించను అందనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 65లక్షల మంది లబ్దిదారులకు ఈ మొత్తాలను పంపిణీ చేయనున్నారు. 'ఎన్టీఆర్ భరోసా" పేరుతో ఇక ఈ పథకం అమలులో ఉంటుంది. వృద్దులు, వితంతువు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులకు ఇప్పటి వరకు అందుతున్న రూ.3వేల ఫించన్‌ను పెంచి ఒకేసారి రూ.4వేలు అందజేయనున్నారు. వీరికి ఏప్రిల్ నుంచే పెంపును అమలు చేయనున్నారు. జూలై1 పింఛను కింద వీరికి రూ.7వేలు అందిస్తారు. ఇందులో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో రూ.3వేలు మాత్రమే జమచేసినందున మిగిలిన రూ.1000ని జూలైతో కలిపి ఇస్తారు. దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.3వేలను ఒకే సారి రూ.6వేలకు పెంచారు. పూర్తి స్థాయిలో అస్వస్థతకు గురైన వారికి, తీవ్ర అనారోగ్యంతో మంచాన పడినవారికి, వీల్‌చైర్‌లో ఉన్న వారికి అందే రూ.5వేలు ఫించను రూ.15వేలకు పెంచారు, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజ్‌కు ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఫించను కింద అందే రూ.5వేలను రూ.10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కుష్ఠ కారణంగా బహుళ వైకల్యం సంభవించిన వారికి రూ.6 వేలు ఫించను ఇవ్వనున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటీన్లు పునరుద్దరణ, నైపుణ్య గణన అంశాలను మంత్రివర్గంలో చర్చించారు. వాటిని ఆమోదించారు. విజయవాడలోని హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరును పునరుద్దరిస్తూ మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హయంలో జరిగిన అక్రమాలు, అవినీతి, వాస్తవ పరిస్థితులను ప్రజలకు చెప్పేందుకు శ్వేత పత్రాలు విడుదల చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం ఏడు అంశాల్లో శ్వేత పత్రాలు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ శ్వేతపత్రాల రూపకల్పనపై మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసారు. మంత్రుల కమిటీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లతో కమిటీ ఏర్పాటు చేసారు. ఇందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నెల 28 నుండి జూలై18 వరకు ప్రతిరెండు, మూడు రోజులకు ఒక సారి పత్రాలు విడుదల గంజాయి మాదక ద్రవ్యాల నియంత్రణకు హోంమంత్రి అనిత నేతృత్వంలో మంత్రివర్గ ఉప కమిటీ చేసారు. ఈ కమిటీలో విద్యామంత్రి నారా లోకేష్ కూడా సభ్యుడిగా ఉంటారు. గిరిజన, ఆరోగ్య, రెవెన్యూ శాఖ మంత్రులు కమిటీలో ఉంటారు. మంత్రివర్గ సమావేశానికి ఉప ముఖ్య మంత్రి హోదాలో పవన్ కల్యాణ్‌ను హాజరయ్యారు. ఆయనకు తొలిసారి శాసనసభకు రావడం, తొలిసారి కేబినేట్ సభా ప్రాంగణంలో అధికారికంగా హాజరు పుస్తకంలో సంతకం చేసి రావడం గమనార్హం, అయిదేళ్ల తరువాత నాలుగవ సారి ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యకతన జరిగిన కేబినేట్‌లో పలు కీలకాంశాలపై చర్చ జరిగింది. గతంలో శాసనమండలిలో సభ్యునిగా మంత్రి వర్గంలో పనిచేసిన నారా లోకేష్ ఈ సమావేశంలో ఎంఎల్ఏగా గెలిచి మినిస్టర్‌గా పాల్గొన్నారు. కేబినేట్ సమావేశంలో ఆయా అంశాలు చర్చకు వచ్చినప్పుడు పలు విషయాలు గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రస్తావించారు. గత ప్రభుత్వం అవినీతి అక్రమాలు ప్రజా పరిపాలనా వ్యవస్థను నిర్వీర్యం చేసాయన్నారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టడం కీలకంగా మనం అడుగులు ముందుకు వేయాలన్నారు.


డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ను అభినందిస్తున్న రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

# అయోధ్య రామాలయం పనులు వచ్చే యేడాది మార్చి కల్లా పూర్తి

## - కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా

**లక్నో, జూన్ 24:** అయోధ్య రామమందిరం నిర్మాణ పనులను కమిటీ చైర్మన్ నృపేంద్రమిశ్రా ఆదివారం పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను పరిశీలించిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. రామమందిరం మొదటి అంతస్తు నిర్మాణం 90 శాతం పూర్తయ్యిందని పేర్కొన్నారు. వచ్చే జూలై నాటికి తొలి అంతస్తు పూర్తిగా సిద్ధమవుతుందన్నారు. మొదటి అంతస్తులో రామ్ దర్బార్‌ను ఏర్పాటు చేయనున్నారు. 2025 మార్చి నాటికి ప్రాకారం తోసహా మందిర నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. ఆ తర్వాత తొలి అంతస్తులో రామ్ దర్బార్ విగ్రహాలను పాలరాతిలో తయారు చేయనున్నట్లు నృపేంద్ర పేర్కొన్నారు. ఇందుకోసం రాజస్థాన్‌కు చెందిన నలుగురు శిల్పులతో చర్చలు జరిపారని.. టెండర్ ప్రక్రియ సైతం జారీ చేసినట్లు పేర్కొన్నారు. నెలాఖరులోగా టెండర్లు తెరువనున్నట్లు చెప్పారు. విగ్రహ తయారీకి శిల్పిని ఎంపిక చేస్తారన్నారు. ఇదిలా ఉండగా.. గర్భాలయంలో కొలువుదీరిన రామ్‌ల్లాను దర్శించుకునేందుకు భక్తులు తరలి వస్తున్నారు. ప్రస్తుతం నిత్యం లక్షమందికిపైగా భక్తులు తరలివస్తున్నారు. ప్రాణప్రతిష్ఠ తర్వాత ఇప్పటిరకు దాదాపు రెండు కోట్ల మందికిపైగా దర్శనం చేసుకున్నారు.

# తెలుగు పరిమళం

>> క్రమం ప్రకారం రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ప్రమాణం చేశారు. తొలుత ఎపి ఎంపీలకు అవకాశం రాగా.. అందులోనూ కొందరు ఎంపీలు తెలుగులో ప్రమాణం చేశారు. వీరిలో మతుకుమిల్లి శ్రీభరత్ కలిశెట్టి అప్పల నాయుడు, దగ్గుబాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని), లావు శ్రీకృష్ణ దేవరాయులు ఉన్నారు. మిగతావారు హిందీ, ఇంగ్లీష్‌లలో ప్రమాణం చేశారు. ఇక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలుగుదేశం ఎంపీ అప్పలనాయుడు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో తొలిరోజు సభకు హాజరయ్యారు. విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సైకిల్‌పై పార్లమెంటుకు వచ్చారు. నేటి తరానికి అప్పుడెప్పుడో మన పుచ్చలపల్లి సుందరయ్య తదితర ప్రజా ప్రతినిధులు చట్టలకు సైకిళ్లపై వెళ్లిన గాధలు ఆశ్చర్యం కలిగించేవి. వారి అడుగు జాడల్లో యువ ప్రజాప్రతినిధులు లోక్‌సభ హాజరు కావడం అద్భుత దృశ్యం.

# ప్రభుత్వం అండ

>> ఎస్.రాధాకృష్ణ, దిల్ రాజు, ఎన్వీ ప్రసాద్, భోగవల్లి ప్రసాద్, డీవీవీ దానయ్య, సుప్రియ, బన్ని వాసు, నాగవంశీ, వంశీకృష్ణ, రవిశంకర్, నవీన్ యర్నేని తదితరులు ఉన్నారు. పవన్‌తో భేటీ అనంతరం అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడుతూ 'డిప్యూటీ సిఎం పవన్‌ను సినీ పరిశ్రమ తరపున అభినందించాం. అందరం కలిసి సరదాగా కాసేపు మాట్లాడుకున్నాం. సిఎం చంద్రబాబు అపాయింట్‌మెంట్ ఇప్పించాలని పవన్‌ను కోరాం. అన్ని అసోసియేషన్లు కలసి వచ్చి సిఎం చంద్రబాబును అభినందిస్తామని చెప్పాం. త్వరలోనే అపాయింట్‌మెంట్ ఇప్పిస్తామని చెప్పారు. త్వరలో సినీ పరిశ్రమకు సంబంధించి సమస్యలపైర సిఎంతో చర్చిస్తాం, పరిశ్రమకు చాలా సమస్యలున్నాయి. సినిమా టికెట్ల రేట్ల పెంపు అనేది మాకు చాలా చిన్న విషయం. సీఎంను కలిసినపుడు రిప్రజెంటేషన్ రూపంలో మా సమస్యలు తెలియజేస్తాం" అన్నారు.

# మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తాం

## - ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 24:** 18వ లోక్‌సభ తొలి సమావేశాల కోసం మోడీ పార్లమెంటుకు చేరుకుని మీడియాతో మాట్లాడారు. దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ధన్య వాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయం తీసుకుంటామని ప్రధాని అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో 18వ లోక్‌సభ సమావేశమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులకు మోడీ స్వాగతం పలికారు. ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. మా విధానాలను, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన రోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్తఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి అని మోడీ అన్నారు. ఇక 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతామన్నారు. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.

కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతామన్న ప్రధాని భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తామని చెప్పారు. అలాగే ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు రేపటితో 50 ఏళ్లు అని ప్రధాని మోడీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.
అప్పట్లో ప్రజలను అన్యాయంగా జైల్లలో పెట్టారు. 50 ఏళ్ల కిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోడీ తెలిపారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

# 26 నుంచి పవన్ వారాహి అమ్మవారి దీక్ష

**అమరావతి, జూన్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఈనెల 26వ తేదీ నుంచి వారాహి అమ్మవారి దీక్ష చేపట్టనున్నారు. 11 రోజులపాటు ఆయన దీక్ష చేయనున్నారు. ఇందులో భాగంగా పాలు, పండ్లు, ద్రవహారం తీసుకుంటారు. గత ఏడాది జూన్ మాసంలో పవన్ వారాహి విజయయాత్ర చేపట్టారు. ఆ యాత్ర సందర్భంలోనూ వారాహి అమ్మవారికి పూజలు నిర్వహించి దీక్ష చేపట్టారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:24/06/24

| DAY - SINGAM SERIES Dr No:245 | DAY - KUIL SERIES Dr No:245 |
|---|---|
| 1st Prize Rs.100000/- 082921 | 1st Prize Rs.100000/- 324491 |
| 2nd Prize Rs.7000/- 74643 | 2nd Prize Rs.7000/- 32029 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04579 04755 10415 14651 15208 | 01081 06298 19919 28500 28538 |
| 40946 45408 64990 88290 93941 | 44490 57018 81240 91156 92176 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0244 0461 0533 0539 3278 3694 3809 | 2032 2785 2931 4494 5216 6623 7605 |
| 6339 6974 7964 | 8173 9217 9444 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2184 3074 3493 3779 3922 5360 6470 | 0558 0844 2287 3080 3680 4176 4637 |
| 7116 9204 9367 | 7329 7464 9835 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0054 0995 2409 3685 5343 8050 9363 | 0013 1471 3378 4661 6129 7207 8479 |
| 0128 1047 2424 3878 5413 8061 9422 | 0019 1478 3410 4736 6139 7407 8592 |
| 0133 1087 2478 3897 5730 8076 9452 | 0061 1497 3497 4839 6341 7451 8604 |
| 0138 1161 2510 4194 6197 8390 9565 | 0152 1631 3609 4893 6346 7551 8743 |
| 0156 1188 2587 4215 6293 8405 9588 | 0174 1662 3642 4899 6534 7592 8893 |
| 0222 1195 2709 4351 6330 8477 9641 | 0185 1812 3671 4907 6534 7620 8923 |
| 0232 1213 2969 4628 6658 8494 9655 | 0249 2080 3768 5098 6589 7705 9169 |
| 0239 1287 2991 4754 6791 8520 9668 | 0392 2119 3899 5220 6690 8010 9287 |
| 0272 1518 3143 5000 6911 8552 9716 | 0394 2396 3990 5231 6850 8070 9457 |
| 0294 1536 3220 5085 7007 8601 9983 | 0474 2598 4026 5257 6926 8139 9534 |
| 0311 1539 3332 5088 7105 8787 | 0640 2981 4141 5294 6935 8251 |
| 0451 1556 3510 5161 7248 8901 | 0897 3069 4147 5305 6953 8319 |
| 0542 1656 3556 5181 7360 8978 | 0940 3171 4256 5860 7076 8329 |
| 0727 1988 3558 5279 7384 9067 | 1299 3179 4349 5915 7116 8361 |
| 0883 2225 3601 5301 7408 9289 | 1325 3229 4557 6062 7170 8432 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:24/06/24

| DAY - ROSA SERIES Dr No:245 | DAY - DEAR SERIES Dr No:245 |
|---|---|
| 1st Prize Rs.100000/- 992948 | 1st Prize Rs.100000/- 131575 |
| 2nd Prize Rs.7000/- 88803 | 2nd Prize Rs.7000/- 03828 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01725 02869 04981 07232 23162 | 17100 20107 37280 39670 45576 |
| 43712 52911 70609 76151 81088 | 75127 82597 83991 92786 95015 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0154 1327 3119 3502 5280 5665 5763 | 1586 1677 2425 2903 3635 3751 7888 |
| 7244 8700 9564 | 7911 8483 8894 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0518 3512 3572 3660 3713 4975 6430 | 0133 0910 2249 2771 3313 3379 4749 |
| 7329 7464 7571 | 5092 7503 9037 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0024 1359 2786 4595 5941 7275 9141 | 0024 1893 2824 4356 6235 7666 9121 |
| 0174 1522 2898 4609 6185 7277 9167 | 0051 1956 3172 4495 6250 7667 9426 |
| 0220 1553 2903 4693 6261 7384 9360 | 0083 2018 3231 4496 6385 7689 9482 |
| 0235 1586 2995 4710 6289 7408 9485 | 0228 2059 3340 4561 6394 7854 9636 |
| 0304 1626 3087 4780 6329 7494 9506 | 0425 2061 3448 4599 6434 8147 9789 |
| 0362 1636 3138 4792 6375 8013 9672 | 0456 2180 3457 4702 6478 8149 9813 |
| 0399 1676 3228 4837 6404 8054 9763 | 0643 2264 3712 4812 6530 8347 9922 |
| 0441 1813 3841 4910 6493 8181 9769 | 0989 2270 3835 4846 6585 8379 9927 |
| 0555 1891 3959 4939 6545 8202 9908 | 1131 2282 3851 4865 6589 8413 9989 |
| 0681 2081 4124 5023 6571 8203 9970 | 1215 2312 3987 4878 6799 8476 9993 |
| 0930 2128 4191 5381 6606 8391 | 1216 2427 4080 4895 6847 8478 |
| 0953 2338 4272 5637 6663 8734 | 1279 2453 4091 5235 7095 8647 |
| 1157 2419 4474 5688 7051 8899 | 1360 2477 4097 5678 7178 8729 |
| 1203 2655 4563 5893 7230 8975 | 1370 2530 4117 5871 7216 8902 |
| 1210 2766 4568 5918 7246 9020 | 1459 2802 4300 5996 7610 8939 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:24/06/24

| DAY - THANGAM SERIES Dr No:245 | DAY - VAIRAM SERIES Dr No:104 |
|---|---|
| 1st Prize Rs.100000/- 458284 | 1st Prize Rs.50000/- 672324 |
| 2nd Prize Rs.7000/- 05690 | 2nd Prize Rs.7000/- 31471 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09545 22995 50610 53867 59875 | 03411 03885 34003 54330 65107 |
| 72160 72896 81682 91608 99655 | 70552 75337 78414 85502 95737 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0083 0251 0494 0645 1432 2132 3381 | 0284 0652 2954 3275 3529 4600 5261 |
| 3705 4778 5430 | 6673 9109 9305 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1417 1695 3650 4667 5179 6333 6843 | 1216 2400 2960 4146 4741 6329 8175 |
| 7559 7648 8732 | 9154 9441 9767 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1818 3247 4406 5666 7503 9306 | 0026 1145 3613 5323 6764 7733 9247 |
| 0193 1878 3290 4456 5681 7752 9416 | 0202 1391 3663 5358 6805 7763 9350 |
| 0364 2035 3404 4494 5774 7768 9425 | 0398 1626 3792 5399 6821 7805 9580 |
| 0655 2068 3411 4613 6284 7884 9538 | 0419 1856 4133 5428 6822 7945 9635 |
| 0811 2076 3414 4882 6290 7950 9541 | 0436 1944 4196 5865 6882 7992 9669 |
| 1004 2237 3541 4991 6305 8075 9603 | 0518 1952 4235 5909 7080 8180 9761 |
| 1015 2295 3567 5225 6552 8271 9784 | 0520 2016 4239 6140 7088 8206 9787 |
| 1098 2354 3772 5226 6592 8655 9799 | 0522 2488 4244 6166 7106 8238 9872 |
| 1176 2470 3913 5244 6623 8663 9967 | 0567 2536 4410 6219 7221 8286 9924 |
| 1211 2603 3957 5258 6716 8694 9983 | 0648 2607 4431 6249 7272 8512 9990 |
| 1254 2654 3958 5267 6718 8734 | 0650 2716 5006 6350 7353 8873 |
| 1345 2661 4076 5289 6789 8778 | 0802 2767 5070 6396 7363 9003 |
| 1367 2671 4165 5296 6825 8916 | 0843 3130 5109 6477 7516 9023 |
| 1504 2706 4214 5495 7426 8933 | 0869 3423 5221 6510 7586 9062 |
| 1751 2888 4260 5610 7431 9005 | 0979 3490 5228 6645 7643 9112 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:24/06/24

| DAY - NALLANERAM SERIES Dr No:245 | DAY - MANI SERIES Dr No:104 |
|---|---|
| 1st Prize Rs.50000/- 967450 | 1st Prize Rs.50000/- 583638 |
| 2nd Prize Rs.7000/- 59905 | 2nd Prize Rs.7000/- 92518 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06815 11634 14012 14646 20948 | 04145 06611 07998 22033 46399 |
| 23688 69000 76007 95407 98571 | 47121 54234 54930 57029 78475 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1107 1648 2031 3024 3743 4101 5256 | 0054 0064 2848 3307 4338 5883 6336 |
| 7368 8558 9999 | 7117 7543 9062 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0041 0346 1930 4598 5063 5340 5922 | 0344 1886 2591 4885 5371 6159 7670 |
| 6519 7874 8585 | 9218 9227 9684 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0215 1358 2732 4299 5257 6646 8642 | 0031 1322 3060 4140 5952 6921 8585 |
| 0278 1416 2827 4300 5583 6668 8912 | 0034 1373 3182 4538 6027 6992 8601 |
| 0302 1419 2977 4366 5700 7231 8931 | 0075 1385 3187 4598 6157 7262 8821 |
| 0308 1491 3291 4402 5870 7451 8956 | 0147 1488 3203 4751 6353 7555 8851 |
| 0505 1534 3380 4452 5876 7567 9032 | 0156 1953 3357 4830 6392 7713 8878 |
| 0532 1718 3483 4496 5879 7580 9191 | 0223 1964 3575 4879 6449 7732 9185 |
| 0584 1789 3516 4507 5902 7692 9411 | 0577 2110 3596 5165 6529 7955 9743 |
| 0703 2113 3609 4597 5907 7840 9425 | 0587 2433 3677 5407 6634 8005 9819 |
| 0722 2127 3667 4804 6021 7845 9486 | 0671 2549 3806 5601 6701 8114 9861 |
| 0753 2218 3855 4821 6081 8012 9927 | 0833 2691 3822 5709 6724 8129 9884 |
| 0807 2303 3879 4846 6428 8069 | 0855 2722 3845 5746 6733 8160 |
| 0965 2381 3894 4975 6436 8201 | 0940 2730 3922 5819 6760 8266 |
| 1057 2391 3932 4985 6495 8284 | 1034 2859 3927 5875 6767 8374 |
| 1083 2448 4085 5115 6580 8366 | 1107 2936 3961 5903 6814 8387 |
| 1118 2666 4217 5172 6608 8500 | 1261 3055 4123 5913 6868 8393 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:24/06/24

| DAY - KUMARAN SERIES Dr No:245 | DAY - VISHNU SERIES Dr No:245 |
|---|---|
| 1st Prize Rs.50000/- 662447 | 1st Prize Rs.50000/- 237740 |
| 2nd Prize Rs.7000/- 34998 | 2nd Prize Rs.7000/- 56707 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25516 30708 47280 56870 72487 | 09277 39161 41758 41996 49410 |
| 74025 74077 82319 83074 97263 | 53332 63760 71859 83748 96618 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0549 0995 1561 1579 3985 5277 5343 | 0468 0990 1716 3174 6372 6463 6762 |
| 6403 7791 8908 | 7042 7137 9171 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0641 1058 1458 1815 2055 4024 6903 | 1681 1945 2053 3586 3636 3865 4457 |
| 7197 7918 8031 | 4786 5478 5561 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0070 1578 3166 4432 5790 7710 9352 | 0032 1427 3039 5135 6318 7978 8967 |
| 0120 1688 3202 4477 5946 7961 9384 | 0088 1457 3120 5148 6496 8039 9047 |
| 0156 1697 3231 4566 6144 8126 9396 | 0148 1612 3277 5177 6525 8071 9332 |
| 0275 1723 3263 4581 6307 8180 9420 | 0181 1644 3291 5222 6630 8165 9354 |
| 0358 2054 3335 4723 6424 8221 9455 | 0233 1698 3606 5251 6667 8337 9640 |
| 0443 2099 3412 4835 6447 8244 9727 | 0253 1877 3815 5347 6732 8348 9676 |
| 0541 2495 3461 5107 6766 8257 9728 | 0542 2007 3966 5567 6851 8363 9695 |
| 0627 2496 3597 5125 6863 8578 9816 | 0608 2159 4187 5642 6923 8431 9829 |
| 0807 2526 3910 5225 6983 8686 9821 | 1010 2261 4232 5808 7016 8459 9874 |
| 0857 2593 3926 5226 7018 8689 9936 | 1148 2386 4253 5940 7301 8657 9937 |
| 1012 2611 3997 5240 7043 8854 | 1163 2481 4298 5981 7341 8672 |
| 1085 2962 4048 5263 7292 9080 | 1211 2525 4307 6142 7587 8682 |
| 1217 3040 4185 5360 7497 9157 | 1218 2576 4365 6145 7697 8695 |
| 1373 3087 4309 5386 7565 9257 | 1266 2807 4427 6165 7803 8775 |
| 1536 3104 4344 5673 7645 9332 | 1420 2863 4651 6290 7891 8843 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:24/06/24

| DAY - SWARNALAXMI SERIES Dr No:245 | DAY - LION SERIES Dr No:104 |
|---|---|
| 1st Prize Rs.50000/- 795513 | 1st Prize Rs.50000/- 859981 |
| 2nd Prize Rs.7000/- 62426 | 2nd Prize Rs.7000/- 48954 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16483 27360 27951 49815 51855 | 15116 26709 37825 48393 59338 |
| 62138 73547 84554 84845 95818 | 61292 61774 72251 83574 94545 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3713 4359 4535 4949 4985 5505 5666 | 0577 1375 2227 2560 3152 5239 6487 |
| 6129 6973 9404 | 7079 7086 7721 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0257 0575 1824 2576 3724 5679 5912 | 3805 4556 4704 4709 4726 5040 6313 |
| 6816 7049 9421 | 6334 6707 7200 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0093 1617 3071 4127 5613 7150 9354 | 0373 1523 3110 4442 5626 7969 9538 |
| 0123 1638 3215 4435 5665 7211 9518 | 0378 1569 3253 4588 5774 7989 9552 |
| 0319 1644 3243 4619 5669 7552 9589 | 0400 1721 3275 4677 5775 8040 9586 |
| 0392 1789 3311 4689 5761 7606 9627 | 0415 1732 3418 4743 6004 8044 9601 |
| 0514 1821 3324 4714 5895 7944 9749 | 0489 1867 3571 4837 6076 8318 9668 |
| 0664 1943 3478 4781 5919 8012 9750 | 0624 1883 3686 4844 6085 8343 9735 |
| 0684 2194 3546 4926 5993 8051 9759 | 0637 1976 3721 4957 6165 8386 9783 |
| 0935 2311 3571 4988 6006 8127 9784 | 0815 2310 3793 5013 6695 8521 9892 |
| 0942 2439 3648 5198 6070 8244 9864 | 1054 2329 3795 5062 6732 8530 9914 |
| 1175 2445 3771 5268 6144 8452 9940 | 1133 2388 3798 5131 6763 8543 9984 |
| 1181 2493 3790 5338 6151 8642 | 1170 2550 3932 5191 7168 8756 |
| 1224 2563 3879 5345 6263 8653 | 1243 2759 4117 5218 7389 9079 |
| 1339 2624 3901 5375 6707 8754 | 1336 2854 4211 5572 7436 9195 |
| 1347 2805 3951 5399 6716 9138 | 1382 2911 4263 5574 7507 9474 |
| 1515 2926 3959 5524 7082 9237 | 1464 2988 4303 5593 7823 9488 |

# కొలువుదీరిన కొత్త సభ

>> ప్రమాణ స్వీకారాలకు సీనియర్ సభ్యులు రాధామోహన్‌సింగ్; ఫగ్గన్‌సింగ్ కులస్తేలు సహకరిస్తారని లోక్‌సభ సెక్రటేరియట్‌ప్రకటించింది. కాగా తొలిరోజు 280 మంది సభ్యులవరకూ ప్రమాణం చేయాల్సి ఉంది. అయితే అందరూ హాజరుకాలేదు. 26వ తేదీ స్పీకర్ ఎన్నికకు నామినేషన్లు వేస్తారు. 27న రాజ్యసభ కూడా ప్రారంభం అవుతుంది. 26నే పూర్తికాలపు స్పీకర్ ఎన్నిక తర్వాత సభా కార్యక్రమాలుయథావిధిగా సాగుతాయి లేదా తదుపరి తేదీకి వాయిదాపడతాయి. కాగా 27వ తేదీనే ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. కాగా సోమవారంనుంచి ప్రారంభం అయిన సమావేశాలు వచ్చే జులై 3వరకూ కొనసాగుతాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధర్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలు వంటివి కొనసాగుతాయి. కాగా లోక్‌సభలో గంటకు 28 మంది ఎంపిలుప్రమాణం చేసేలా షెడ్యూలు ఖరారుచేసారు. తొలిరోజు 280 మంది తర్వాత రోజు మిగిలిన అందరిచేత ప్రమాణం చేయిస్తారు. ఉదయం 11నుంచి సాయంత్రం ఆరువరకూ ప్రమాణస్వీకరాలు జరుగుతాయి. స్పీకర్ ఎన్నిక, రాష్ట్రపతిప్రసంగం తర్వాత సభ వర్షాకాల సమావేశాలనిమ్తిం జులై 22వ తేదీ సమావేశం అవుతుంది. అప్పుడే కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

**ప్యానెల్ చైర్‌పర్సన్లుగా హాజరుకాని విపక్ష సభ్యులు**

కాగా విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ సీనియర్‌సభ్యుడు కోడికున్నిన్ సురేష్‌నుకాదని మెహతాబ్‌ను ప్రొటెమ్‌స్పీకర్‌గా ప్రకటించడాన్ని ప్యానెల్ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. అందువల్లనే విపక్షనేతలు సురేష్, టిఆర్‌బాలు, సుదీప్ బంధోపాధ్యాయ్‌లు నేటిప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్యానెల్ ఛైర్ ర్సన్స్‌గా పాల్గొనలేదు. అంతేకాకుండా పార్లమెంటు ఆవరణలో ఇండియా కూటమి సభ్యులు పెద్ద ఎత్తుననిరసనకు దిగారు. ఎనిమిదిసార్లు ఎన్నికైన సురేష్‌ను కాదని బిజెపిరాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని, ఎన్డీయే అనుసరిస్తునవిధానాలనువ్యతిరేకిస్తామని, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నదని కూటమి సభ్యులు తీవ్రనిరసన వ్యక్తంచేసారు. విపక్ష ఇండియా కూటమి ఎంపిలు పార్లమెంటు సముదాయంలోని పాతభవనం వద్ద కలుసుకుని అక్కడినుంచి కొత్తభవనం వరకూ ర్యాలీగా వచ్చారు. మొన్నటివరకూ మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరుప్రతులు చేతపట్టుకుని కొంతసేపు నిరసన ప్రదర్శనచేసారు. అనంతరం ఒకేసారి విపక్ష సభ్యులు లోక్షభలోకి వెళ్లారు. 293 మంది సభ్యులతో ఎన్డీయే పక్షం కొనసాగుతుంటే ప్రతిపక్ష ఇండియా కూటమికి 234 మంది సభ్యుల బలం ఉంది. వీరిలో కాంగ్రెస్‌బలం 99 మందివరకూ ఉన్నారు. అలాగే బిజెపికిఎ న్డీయే కూటమిలో 240 మందివరకూ మద్దతు ఉంది. దీన్నిబట్టిచూస్తే ప్రతిపక్షాలకు ఉపసభా పతి పదవి ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వస్తోంది. లేనిపక్షంలో స్పీకర్ ఎన్నికకు ఏకాభిప్రాయసాధన వీలుపడదని, పోటీకి ఇండియా కూటమి అభ్యర్థిని దించాల్సిందేనని నేతలు నిర్ణయించారు. దీన్నిబట్టిచూస్తే 26వ తేదీ ప్రమాణస్వీకారాలుపూర్తయిన తర్వాత స్పీకర్ ఎన్నికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# గనులు, ఎక్సైజ్ పూర్తి ప్రక్షాళన

>> 2040 సంవత్సరం వరకూ ఈ లైసన్స్ పునరుద్ధరణ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ద్వారా రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నూతన ఎక్సైజ్ విధానాన్ని రూపకల్పన చేసి, మధ్యం లావాదేవీలు, డిస్టిలరీల నుంచి మధ్యం పంపిణీ తదితర కార్యక్రమాలను అత్యంత పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందన్నారు.
అక్రమ ఇసుక రవాణాను నియంత్రించి, ప్రజావసరాల కనుగుణంగా ఇసుకను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అత్యంత కీలకమైన గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖలు తమకు కేటాయించడం ఒక గురుతర బాధ్యతగా భావిస్తూ, సమర్థవంతంగా పని చేసి, వాటి ద్వారా రాష్ట్ర ఖజానాకు పెద్ద ఎత్తున ఆదాయం చేకూర్చడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు.
తమకు ఇటువంటి కీలకమైన శాఖలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, మచిలీపట్నం నియోజకవర్గ ప్రజానీకానికి రాష్ట్ర ప్రజలకు శిరసాభినందనాలు చేస్తున్నట్లు తెలిపారు. నేడు రాష్ట్ర మంత్రిగా బాద్యతలు చేపట్టిన కొల్లు రవీంద్రను రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు గనుల శాఖ కార్యదర్శి డా. ఎన్. యువరాజ్ డైరక్టర్ మైన్స్ ప్రవీణ్ కుమార్, ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాధవ్, డైరెక్టర్ చేతన్ ఇతర అధికారులు ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 25-06-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
చవితి రా.11.11,
శ్రవణం మ.2.32,
వర్జ్యం సా.6.17-7.47,
దు.ఉ.8.21-9.14, 2) రా.12.09-1.02
శుభసమయం : ఉ.6.20-7.20,
సా.5.30-6.35
రాహుకాలం : సా.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలు లాభిస్తాయి. నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** శ్రమధికం. పనులలో ఎదురైనా ఆటంకాలు తొలగుతాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మిథునం:** అనుకోని అవకాశాలు మీ దగ్గరకు వస్తాయి. ముఖ్యవ్యక్తులను కలిసి సహాయం పొందుతారు.

**కర్కాటకం :** పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. గృహనిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి.

**సింహం:** ఇంటర్వ్యూలలో తొందరపాటు వద్దు. వృత్తి వ్యాపారాలలో సమస్యలు ఎదురై చికాకులు పెట్టిన అధిగమిస్తారు.

**కన్య :** జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వివాహ యత్నాలు అనుకూలిస్తాయి.

**వృశ్చికం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** పనులు ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది. ఆరోగ్య సమస్యలు కొంత వరకు తీరుతాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కుంభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** ప్రయాణాలలో తొందర పాటు వద్దు. వృత్తి, వ్యాపారాలలో ఏర్పడిన అవరోధాలు కొంత వరకు తొలగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## గుంతకల్లు-కర్నూలు మధ్య రద్దు చేసిన రైలు సర్వీసులను పునరుద్ధరించాలి

### - కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలి

**గుంతకల్లు రైల్వే, జూన్ 24 ప్రభాతవార్త** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లుల మధ్య రద్దు చేసిన రైలు సర్వీసులను తక్షణమే పునరుద్ధరించాలని ప్రయాణికుల కోరుతున్నారు. గతంలో గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు మధ్య నెంబర్ 77414/57467 పాసింజర్ రైలు సర్వీసులతోపాటు, గుంతకల్లు-కాచిగూడ- గుంతకల్లుల మధ్య 07671/70 రెండేసి చొప్పున పాసింజర్ రైలు సర్వీసులు తిరిగేవి. కోవిడ్-19 కారణంగా రైల్వే శాఖ ఈ రైళ్లను కూడా రద్దు చేసింది. కాలక్రమేణా గుంతకల్లు-కాచిగూడ-గుంతకల్లు రైళ్లను పునరుద్ధరించినప్పటికీ, గుంతకల్లు-కర్నూలు- గుంతకల్లు పాసింజర్ రైలు సర్వీసులను పునరుద్ధరించలేదు. సరికదా, హైదరాబాద్ డివిజన్ పరిధిలోని గద్వాల- మహబూబ్‌నగర్‌ల మధ్య జరుగుతున్న డబ్లింగ్/విద్యుత్ రైలు మార్గం పనులను సాకుగా చూపి వీటిని కూడా రద్దు చేశారు. దీంతో నిత్యం గుంతకల్లు-ద్రోణాచలం-కర్నూలు-గుంతకల్లు మధ్య రాకపోకలు సాగించే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, దినసరి కూలీలు వివిధ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున రైల్వే నిర్వహణ విభాగం అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కనీసం గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు మధ్య పాసింజర్ రైలు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# మంచిరోజులొస్తాయి.. భయపడొద్దు

### - కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందాం - మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**పులివెందుల, జూన్ 24, ప్రభాతవార్త :** మనకు మంచిరోజులొస్తాయి, ఎవరూ భయపడకూడదని, కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందామని మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌ను కలిసిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మనం చేసిన మంచి ఉందని, మనపట్ల ప్రజలకు విశ్వాసం ఉందన్నారు. మళ్లీ ప్రజల్లోకి వస్తానని, భవిష్యత్తు మనదేనని వైఎస్ఆర్‌సీపీ శ్రేణులకు జగన్ ధైర్యం చెప్పారు. వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ నేతలతో కూడా చర్చించారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ అండగా ఉంటుందని, అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న కాలంలో ప్రతి కార్యకర్తకు తనతోపాటు వైఎస్ఆర్‌సీపీ తోడుగా ఉంటుందని, వైఎస్ జగన్ భరోసాఇచ్చారు. నిరంతరం ప్రజాశ్రేయస్సుకు అనుగుణంగా అడుగులు వేయాలని శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు, కడప మేయర్ సురేష్‌బాబు, వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి, జిల్లా, నియోజకవర్గంలోని ముఖ్యనేతలు పాల్గొన్నారు.

**- ఆప్యాయంగా పలకరింపు:** జగన్‌ను కలిసేందుకు జిల్లాలోని నలుమూలల నుండి భారీగా జనం తరలివచ్చారు. ఆప్యాయంగా పలకిరస్తూ వారి నుంచి వినతులు స్వీకరించారు. పులివెందులకు భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్‌సీపీ శ్రేణులను ఓపికతో జగన్ పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. ధైర్యంగా ముందుకు వెళ్లాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది.

**- ముగిసిన వైఎస్ జగన్ పర్యటన :** మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులకు వచ్చి మూడు రోజుల పాటు అందుబాటులో ఉన్నారు. వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు, అభిమానులతో ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుండి వినతులు స్వీకరించారు. జగన్‌ను కలిసేందుకు మూడు రోజుల పాటు ఉమ్మడి జిల్లాల నలుమూలల నుండి భారీగా అభిమానులు తరలివచ్చారు. సోమవారం మధ్యాహ్నం వరకు ప్రజాదర్బార్ నిర్వహించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి భారతిలు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బెంగళూరులోని నివాసానికి చేరుకున్నారు.

**- ముఖ్య నాయకులపై ఆగ్రహం :** వైఎస్ఆర్‌సీపీ ముఖ్య నాయకులపై ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, కానీ కష్టపడిన వారికి కాకుండా వేరే వారికి పనులు కట్టబెట్టడం జరిగిందని పలువురు ఆరోపించడంతో ఈ విషయమై ముఖ్య నేతలను జగన్ మందలించినట్లు తెలుస్తోంది. అలాగే వందల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉంటే ఎందుకు తమ దృష్టికి తీసుకురాలేదని ఆ నేతలపై జగన్ అసహనం వ్యక్తం చేశారు.

# తిరుమల సమాచారం

## సుప్రభాత సేవనుండి ఏకాంతసేవ వరకు ఆలయంపై ఇఒ అవగాహన

### - భక్తులకు సమయపాలనపై ఆరా



**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో అనాదికాలం నుండి కొనసాగుతున్న స్వామివారి నిత్య కైంకర్యాలు, ఆర్జితసేవలు సుప్రభాత సేవనుండి ఏకాంతసేవ వరకు వివరాలను టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు అవగాహన కల్పించుకున్నారు. స్వామివారి ఆలయం, చరిత్ర, విశిష్టత, వాస్తుశిల్పం, సంబంధిత విశేషాలపై సవివరంగా సమీక్షించారు. సోమవారం సాయంత్రం తిరుమలలోని గోకులం అతిథి గృహంలో జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ నందకిశోర్,సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలిసి సమావేశం నిర్వహించారు. ఆలయ అధికారులు స్వామివారి సేవలు, దర్శన సమయం వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ద్వారా ఆలయ చరిత్ర, వైఖానస ఆగమం, జీయంగార్ల వ్యవస్థ, వివిధ ఆచార వ్యవహారాలు, నిత్య,వార,మాస ,వార్షిక సేవా కార్యక్రమాలు నిర్వహణపై అవగాహన కల్పించుకున్నారు. ఆలయంలో ఉదయం సేవలు, విఐపి దర్శనం, సర్వదర్శనం, ఆర్జితసేవలు ఇతర దర్శనాలు కల్పించే విషయంగా సమీక్షించారు. అమలవుతున్న దర్శనాల సమయం వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో తిరుమల ఆలయంలో మరింత ప్రక్షాళన చేసి, సామాన్య భక్తులకు ఆలయంలోనికి చేరువగా వెళ్ళే మార్గాన్ని అన్వేషించి, వీలైనంత త్వరగా సంతోష దర్శనం చేయించనున్నారనేది తెలుస్తోంది.

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.20లక్షలు విరాళం



**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు విరాళాలు సమర్పిస్తున్నారు. సోమవారం ఉదయం జార్ఖండ్‌కు చెందిన సరళ ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ యాజమాన్యం టిటిడి ట్రస్టులకు 20లక్షలు రూపాయలు డిడిలను విరాళంగా ఇచ్చారు. ఈ విరాళాల్లో ఎస్వీబిసి ట్రస్ట్‌కు 10లక్షలు, అన్నప్రసాదం ట్రస్ట్‌కు 10లక్షలు అందించారు. సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర టిటిడి ఇఒ శ్యామలరావుకు డిడిలు అందజేశారు.

## వీలైనంత త్వరగా భక్తులకు స్వామి దర్శనం

### - రద్దీ సమయాల్లో క్యూలైన్లను నియంత్రించాలి: టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి కలియుగవైకుంఠమ్ తిరుమలకు వస్తున్న భక్తులకు వీలైనంత వరకు గంటల తరబడి నిరీక్షణ లేకుండా, త్వరగా స్వామి దర్శనమ్ చేయించేందుకు ప్రణాళికలు రూపొందించే దిశగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు పనితీరు సాగిస్తున్నారు. ఇప్పటికే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు, అదనపు క్యూలైన్లలో భక్తులు గంటల తరబడి నిరీక్షణ, భక్తుల ఇబ్బందులు గమనించిన ఇఒ తాజాగా సోమవారం తిరుమలలోని వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో కంపార్టుమెంట్లు, క్యూలైన్లు, నారాయణ గిరి ఉద్యానవనంలోని షెడ్లు, క్యూలైన్లను జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒ నంద కిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డితో కలసి తనిఖీ చేశారు. క్యూలైన్లలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఎంత సమయం వేచివుంటున్నారు,

ఎన్ని గంటలకు షెడ్లలోకి ప్రవేశించారు అనే వివరాలు ఆరాతీశారు. యాత్రికుల రద్దీని సమర్ధవం తంగా నిర్వహించాలని అధికారులకు నిర్ధేశం చేశారు. అంతేగాక క్యూలైన్లు కొంత ఇబ్బందికరంగా ఉండటాన్ని, భక్తులకు అన్నప్రసాదాలు ఇచ్చే విధానం, అత్యవసర సమయాల్లో వెలుపలకు వచ్చే విధానాన్ని గమనించిన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్యూలైన్లలో మార్పులు చేయాలని ఇఒ ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

## కొండపై వైఎస్సార్సీ నేతల మఠాలను స్వాధీనం చేసుకోవాలి :జనసేన



**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండపై భక్తుల పేరుతో పలు మఠాధిపతులు, స్వామీజీలు నిర్మించిన మఠాలు వైసిపి నేతల చేతుల్లో ఉన్నాయని, వాటిని టిటిడి స్వాధీనం చేసుకోవాలని జనసేననేతలు డిమాండ్ చేశారు. తిరుమలలోని గోగర్భమ్‌డ్యామ్ సమీపంలో విశాఖ శారదాపీఠంకు చెందిన స్వరూపానందస్వామి మఠం అక్రమంగా నిర్మించారని, అంతేగాక అదనంగా స్థలం ఆక్రమించుకుని మరింతగా నిర్మాణాలు చేశారని జనసేన నేతలు ఆరోపించారు. తిరుపతికి చెందిన జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, హరిప్రసాద్, లోకేశ్, జీవన్, సుమన్‌బాబు,కిషోర్,మంజుతో కలసి విశాఖ శారదాపీఠం మఠం, ఇతర మఠాలను తనిఖీ చేశారు. తిరుమలలో స్వరూపానందస్వామి నిబంధనలను,చట్టాన్ని అతిక్రమించి స్టార్ హోటళ్ళను తలపించేలా కొండపై అక్రమంగా కట్టడాలు నిర్మించారని ఆరోపించారు. వైసిపి నేతలు మఠాల పేరుతో పెద్ద ఎత్తున భక్తులను దోపిడీ చేస్తున్నారని, అక్రమ కట్టడాలకు పాల్పడుతున్నారన్నారు.

వీటన్నిటినీ జనసేన అడ్డుకుని అక్రమ కట్టడాలను తొలగించేలా టిటిడి ఇఒ శ్యామలరావు దృష్టికి తీసుకెళతామన్నారు. మఠాలు నిర్వహిస్తున్న వారు మాత్రం కొండపై భక్తుల వద్ద పెద్దఎత్తున దోపిడీకి పాల్పడు తున్నారని కిరణ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అవినీతి అక్రమాలను అడ్డుకుని నియంత్రిస్తుందన్నారు.

## గవర్నర్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన డా. హరి జవహర్‌లాల్

**విజయవాడ జూన్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ కార్యదర్శిగా నియమితులైన ఎల్ఎఫ్‌బి, ఐఎమ్ఎస్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ డా.ఎం.హరి జవహర్‌లాల్ నియమితులయ్యారు.ఈ నేపథ్యంలో ఆయన సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసి,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ అయిన అనిల్ కుమార్ సింఘాల్ స్థానంలో డా.హరి జవహర్ లాల్ నియమితులయ్యారు. సోమవారం రాజ్‌భవన్‌కు చేరుకున్న డా.హరి జవహర్‌లాల్‌కు గవర్నర్ సంయుక్త కార్యదర్శి పి.ఎస్. సూర్యప్రకాష్, ఉప కార్యదర్శి పి. నారాయణ స్వామి, గవర్నర్ ఎడిసిలు మేజర్ దీపక్ శర్మ, శ్రీ ఎన్.వి రామాంజనేయులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు డాక్టరు హరి జవహర్‌లాల్‌కు



గవర్నర్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డా. హరి జవహర్‌లాల్

ఆశీర్వచనం అందజేశారు. రాజ్‌భవన్ అధికారులు, సిబ్బంది డాక్టర్ హరి జవహర్‌లాల్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్‌గా ఆధ్వర్యంలో వారి కార్యదర్శిగా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేసారు.

## బిజెపిలో చేరాల్సిన కర్మ, అవసరం నాకు లేదు

### - వైఎస్సార్సీ ఎంపి పి.మిథున్‌రెడ్డి



**విజయ వాడ, జూ న్ 2 4 , ప్రభాత వార్త ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీలో చేరాల్సిన కర్మ, అవసరం తనకు లేవని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడు పి.మిథున్‌రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పార్లమెంట్‌లో తాను పనిచేస్తానని తెలిపారు. లోక్‌సభ సభ్యునిగా ప్రమాణం చేసేందుకు పార్లమెంట్ సమావేశాలకు హజరైన మిథున్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాజంపేట ప్రజల మద్దతుతో మూడోసారి ఎంపీగా ఎన్నికయ్యానన్నారు. హ్యాట్రిక్ విజయాలతో పార్లమెంటులో అడుగుపెట్టడం సంతోషంగా ఉందన్నారు. మా పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు ధన్యవాదాలన్నారు. జాతీయ,రాష్ట్ర ప్రయోజనాలు ఉండే బిల్లులకు మద్దతిస్తామన్నారు.రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటే వ్యతిరేకిస్తామన్నారు. బిజెపిలో నేను చేరతానంటూ కూటమి నేతలు మైండ్‌గేమ్ ఆడుతున్నారన్నారు.గతంలో తాను విపక్షంలో ఉన్నప్పుడు ఇదే రకమైన ప్రచారం చేసారన్నారు.వైఎస్ జగన్ నన్ను సొంత తమ్ముడిలా భావిస్తారన్నారు.తిరిగి తమ పార్టీకి పూర్వవైభవం జగన్ నేతృత్వంలో వస్తుందన్నారు. రాజంపేటలో అత్యధికంగా రహదారులు నిర్మించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు.మేము ప్రజలకు మంచి చేసామన్నారు.జగన్‌ను ప్రజలు ఇప్పటికి మాట మీద నిలబడే నేతగా అభిమానిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలకు తమ ప్రభుత్వం షరతులు పెట్టలేదన్నారు.

కచ్చితంగా అతి కొద్ది కాలంలోనే ప్రజలు చంద్రబాబు మోసాన్ని గ్రహిస్తారన్నారు. మళ్ళీ, మళ్ళీ తాము రాష్ట్ర ప్రయోజనాలకే కట్టుబడి ఉన్నామని చెబుతున్నా మన్నారు. ఆ దిశలోనే తమ పార్టీ పార్లమెంటులో వ్యవహరిస్తుందన్నారు.

## కసాయి భర్తను కడతేర్చిన భార్య

**శ్రీకాకుళం, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి** కన్నకొడుకును హతమార్చడన్న కోపం.. గతంలో తననే అనుమానిస్తూ వేధించాడన్న కక్ష కలిసి భర్తనే హత్య చేసేందుకు ఓ భార్యను ప్రేరేపించాయి. ఫలితంగా కొంద్ర కుప్పయ్య (55) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఎచ్చెర్ల మండలం కుప్పిలి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ దారుణానికి సంబంధించి పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం కుప్పిలి గ్రామానికి చెందిన కుప్పయ్య ఆదివారం రాత్రి ఇంటి డాబాపై నిద్రిస్తున్న సమయంలో అతని భార్య హారమ్మ (51) అర్ధరాత్రి సమయంలో కత్తితో అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. తర్వాత నిందితురాలు నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయింది. ఆమె ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుప్పయ్య, హారమ్మలకు నలుగురు సంతానం. ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. కాగా కుప్పయ్యకు భార్య ప్రవర్తనపై గతం నుంచి అనుమానం ఉండేది. పలుమార్లు ఆ విషయంలో భార్యను నిలదీసి గొడవలు పెట్టినా సొంత కుటుంబ సభ్యులు, ఊరిపెద్దలు తన భార్య హారమ్మనే సమర్థిస్తూ తనను మందలించడాన్ని తట్టుకోలేకపోయాడు.దాంతో కుటంబం మొత్తాన్ని అంతం చేయాలనుకున్నాడు. ఏడాది క్రితం జూన్ 27న అర్ధరాత్రి ఇంటిలో అందరూ నిద్రిస్తున్న సమయంలో కుప్పయ్య సరుగుడు తోటలు నరికే కత్తితో తొలుత పెద్దకుమారుడు తాతారావుపై దాడి చేసి నరికేశాడు. ఈ అలికిడికి మెలకువ వచ్చిన మిగతా కుటుంబ సభ్యులు అడ్డుకోవడానికి ప్రయత్నించినా ఏ మాత్రం వెనక్కి తగ్గని కుప్పయ్య రెండో కొడుకు కామరాజుపై దాడి చేసి గాయపరిచాడు. దాంతో భయాందోళనతో మిగతావారు కేకలు పెట్టడం, చుట్టుప్రక్కకల వారు పెద్దసంఖ్యలో చేరుకోవడంతో కుప్పయ్య పారిపోయాడు. రంగంలోకి దిగిన పోలీసులు కొద్ది రోజుల్లోనే అతన్ని అరెస్ట్ చేసి జైలులో పెట్టారు. కేసు విచారణలో ఉండగానే కొన్ని నెలల క్రితం బెయిల్‌పై విడుదలయ్యాడు. కానీ స్వగ్రామమైన కుప్పిలికి వెళ్లకుండా కుటుంబాన్ని పట్టించుకోకుండా శ్రీకాకుళం నగరంలోని కూలి పనులు చేసుకుంటూ గడపసాగాడు. ఈ తరుణంలో కుప్పిలిలో జరిగే అసిరితల్లి అమ్మవారి పండుగలు ఉత్సవాల్లో పాల్గొనేందుకు కుప్పయ్య స్వగ్రామానికి వచ్చి ఇంటిలోనే ఉండడం ప్రారంభించాడు. అయితే పండుగలు పూర్తి అయినా కుప్పయ్య ఇంటి నుంచి కదలకపోవడాన్ని భార్య హారమ్మ ప్రశ్నించింది. తాను శ్రీకాకుళం తిరిగి వెళ్లనని ఇక్కడే ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటానని కుప్పయ్య స్పష్టం చేశాడు. కానీ భర్త ఇంట్లో తనతో పాటు ఉండడం హారమ్మకు ఏమాత్రం ఇష్టం లేదు. గతంలో అనుమానాలతో తనను వేధించడం, అభ్యంతరం చెప్పిన కుమారుడిని హతమార్చాడన్న కారణంతో భర్త తమతో కలిసి ఉండడం హారమ్మకు ఇష్టం లేదు. దాంతో అర్ధరాత్రి నిద్రిస్తున్న కుప్పయ్యపై దాడి చేసి హతమార్చింది. స్వయంగా వచ్చి లొంగిపోయిన హారమ్మ ఇచ్చిన సమాచారం ప్రకారం సీఐ రామచంద్రరావు, పోలీస్ సిబ్బంది కుప్పిలి గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపారు. కేసు నమోదు చేసారు.

## మృత్యుంజయస్వామికి అభిషేకాలు



**శ్రీకా ళ హస్తి, జూన్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం సోమవారం మృత్యుంజయ స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో మృత్యుంజయ లింగానికి విశేష ప్రాధాన్యత ఉంది. కష్ట కాలంలోనూ, కరువు కరాళ నృత్యం చేస్తున్న సమయంలోనూ మృత్యుంజయస్వామికి విశేష పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతు దోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్య కళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషే కాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసారు.

# కొండపై హాకర్ల రాజ్యం!




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి తమ కష్టాలు చెప్పుకుని మొక్కులు తీర్చుకుందామని వచ్చే భక్తులకు హాకర్ల దోపిడీ ఎక్కువైంది. ఎంతో భక్తిభావంతో... పవిత్రమైన మనసుతో తిరుమలకు చేరుకున్న భక్తులను అక్కడా ఇక్కడా అని గాకుండా కొండపై కాలుమోపగానే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌ల నుండి స్వామివారి దర్శనం చేసుకుని వెలుపలకు వచ్చిన తరువాత ఆలయం పరిసరాల్లో హాకర్లు పలురకాలుగా వెంటపడి ఇబ్బందులు పెడుతున్నారు. వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ పరిసరాల్లో అనధికార హాకర్లు తమ ఇష్టారాజ్యంగా తయారై శీతల పానీయాలు, తినుబండరాలు,చివరకు స్వామి వారి పూజకు వినియోగించే వెండి వస్తువులు కూడా భక్తులకు బలవంతంగా అంటగడు తున్నారంటే వారి దోపిడీ ఏ పాటిదో అర్థమ వుతుంది. గత ఐదేళ్ళలో హాకర్లు ఎక్కువై వ్యాపారాల్లో గొడవలకు దిగి హత్యాయత్నాలకు పాల్పడిన ఘటనలు జరిగాయి. ఏకంగా సిఆర్ఒ, షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో కూడా హాకర్లు ఘర్షణలు చోటుచేసుకున్నాయి. గత ఏడాది ఏకంగా ఆలయ ఉత్తరమాఢవీధిలో ఇద్దరు హాకర్లు గొడవకు దిగిన ఉదంతం తెలిసిందే. ఇలా హాకర్లను కట్టడిచేయడంలో టిటిడి విజిలెన్స్‌గానీ, పోలీసులు గానీ సాహసం చేయడం లేదంటే రాజకీయ ఒత్తిళ్ళు భయం తోనేననేది వాస్తవం. హాకర్లను, అనధికార హాకర్లను కట్టడిచేయాలని రెండురోజుల క్రిందట తెలుగుదేశం పార్టీ తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, తిరుమల కమిటీ నాయకులు రాజుయాదవ్, వెంకీ రాయల్ కలసి ఏకంగా టిటిడి ఇఒకు ఫిర్యాదు చేశారు. తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రానికి ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. ఇలా వస్తున్నవారిలో సర్వదర్శనం భక్తులు 40వేలమందివరకు ఉంటున్నారు. ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు 25వేలమంది వరకు ఉంటారు. క్యూకాంప్లెక్స్ వద్దకు చేరుకుంటే సాంప్రదాయ దుస్తులు ధరించకపోతే పంచలు విక్రయాలు అధికార లైసెన్స్‌ఉన్న వ్యాపారులే చేయాలి.

### అనధికార వ్యాపారాలపై కొరడా ఝుళిపిస్తారా?

# ఈ షాప్‌లపై విజిలెన్స్ దాడులు!

### - నిషేధిత సిగరెట్లు స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 24, ప్రభాతవార్త :** నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఆకస్మిక దాడులు నిర్వహించి నిషేధిత సిగరెట్లను స్వాధీన పర్చుకున్నారు. నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం.. నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలకు సంబంధించి విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణంలోని వివిధ ప్రాంతాలలోని మూడు షాపులపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, రెవెన్యూశాఖ, లీగల్ మెట్రోలజీ అధికారులు, కమర్షియల్ టాక్స్ అధికారులతో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. స్థానిక గొల్లగూడెంలోని రామకృష్ణ వీధిలో గల ఎంఎస్ నిషిక ఎంటర్ ప్రైజెస్‌ను తనిఖీ చేసి ఏడు బ్రాండ్లకు చెందిన బ్రాండెడ్ కాని నిషేధిత సిగరెట్లు సుమారు రూ.14,33,600ల విలువైన వాటిని స్వాధీన పర్చుకున్నారు. తాళ్లరేవుకు చెందిన నున్నా వెంకట బుచ్చిరాజు గుంటూరుకు చెందిన వెంకట్ అనే వ్యక్తి నుం చి సిగ రెట్ల ను సేక రిం చి, తన అల్లుడు ఎస్వీఆర్ఎన్ఎస్ సోబిత్ ద్వారా నిషిక ఎంటర్‌ప్రైజెస్ వ్యాపార ప్రాంగణంలో ఉంచి రిటైల్‌గా స్థానిక వ్యాపారులకు విక్రయిస్తున్నాడని



అధికారులు తెలిపారు.సదరు షాపు నందు గల సిగరెట్ ప్యాకెట్లపై చట్టబద్ధమైన వివరాలను ప్రకటించనందుకు లీగల్ మెట్రాలజీ అధికారులు ఎల్ఎం యాక్ట్ - 2009 క్రింద నమోదు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
క్యాంటీను అద్దె ప్రకటన
సంఖ్య: 4930/2022/టిఒ, తేది: 20.06.2024
ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బత్తులవారిగూడెం నగరవనము నందు గల క్యాంటీన్ ఒక సంవత్సర కాలానికి (తేది: 01.07.2024 నుండి 30.06.2025 వరకు) సంబంధించి లీజు ప్రకటన. అర్హులైన ఔత్సాహికులు తేది: 27.06.2024న జిల్లా అటవీశాఖ అధికారి వారి కార్యాలయము, ఏలూరు నందు ఉ.10.00గం. నుండి బహిరంగ వేలములో పాల్గొనగలరు. ఇతర వివరాలకు సెల్ నెం. 9440810041, 9440810227 నందు సంప్రదించగలరు.
సం/-. జిల్లా అటవీశాఖ అధికారి, ఏలూరు.
DIPR.No. 13576/CL/Advt/1/1/2022-23 తేదీ: 24.06.2024

వార్త

పేద జనానికి తిండి తిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్టు లెక్క.

-జాన్సన్

# ప్రకృతితో పరాచకాలొద్దు!

విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ఆస్తి, ప్రాణ నష్టాలకు కారణాలవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారి తీస్తున్నాయి.ఇందుకు తప్పు పట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణాలవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణ వినాశనం వల్ల వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటుతెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెడితే కొండలు తొలచి రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో చేసే నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం భారత్‌లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి విపరీతంగా పెరుగుతుందని ప్రధానంగా అటవీ సంపద అత్యంత వేగంగా కనుమరుగైపోతున్నదని స్పష్టంచేసింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. మరొకపక్క అడవుల నరికివేత కార్యక్రమం విపరీతంగా పెరిగిపోయింది. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీకగా ప్రకృతి కూడా తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకేసారి, ఒకే ప్రాంతంలో కుంభవృష్టిగా కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్లతోపాటు భూకంపాలు కూడా తరచుగా చోటు చేసుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టం గురించి చెప్పాల్సిన పనిలేదు. పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలతో ప్రాణ, ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. మొన్న ఆ మధ్య చైనాలో ప్రకృతి సృష్టించిన విలయం ఇందుకు సజీవ సాక్ష్యంగా చెప్పొచ్చు. ఆర్థికంగానో, సాంకేతికపరంగానో ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలోని సెంట్రల్ ప్రావిన్స్‌లో 2021లో ఒక్కరోజే ఏకంగా457.5 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ఎల్లో నది ఉగ్రరూపు దాల్చి ముంచెత్తివేసింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేక దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్న, చితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ముంబాయి నగరానికి ప్రతి వర్షాకాలంలోనూ వరద ముంపు తప్పడం లేదు. రోజుల తరబడి జనజీవనం స్తంభించిపోతున్నది. అలాగే తుఫాన్‌ల బారి నుంచి తీర ప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివి సీమలో గతంలో సంభవించిన తుఫాను సిరిధాన్యాలతో తులతూగే ఆ ప్రాంతం శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. 1993లో మహారాష్ట్రలోని లాథూర్ భూకంపం ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. 2004లో సునామీ, ఇలా ఎన్నో వైపరీత్యాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉత్తరా ఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు. వరదలు ఎప్పుడు ఏ రూపంలో వస్తాయో, భూకంపాలు ఎప్పుడు ముంచు కొస్తాయో చెప్పలేని పరిస్థితి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే వాతావరణంలో అంచనా వేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈసారి ఖరీఫ్ ఆశాజనకంగా ఉంటుందని, సకాలంలో వర్షాలు కురుస్తాయని అటు పంచాంగ శాస్త్ర కర్తలు, ఇటు వాతావరణ శాస్త్రజ్ఞులు అందరూ అంచనా లు వేసారు. అందుకు తగ్గట్టుగానే రోహిణికార్తెలో వర్షాలు కురియడంతో చాలా ప్రాంతాల్లో జొన్న, మొక్కజొన్న, వేరుశనగ లాంటి మెట్టపంటలతో పాటు వరి వేసుకునేందుకు నారుమళ్లు కూడా తయారు చేసుకున్నారు. నైరుతి రుతుపవనాలు అదిగో వస్తున్నాయి, ఇదిగో వస్తున్నాయని, కేరళకు వచ్చేశాయంటూ పదేపదే చెప్పారు. అయితే ఏమైందోఏమోకానీ ఆ వర్షాలు అడ్రసు లేకుండాపోయాయి. వానల సంగతి అటుంచి ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి. రోహిణికార్తెలో ఉండాల్సిన ఎండలు మృగశిర కార్తెలో విజృంభించాయి. వడగాల్పులతో మరణాలు చోటుచేసుకుంటున్నాయంటే ఉష్ణోగ్రత ఏస్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. ఏదిఏమైనా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిన తరుణమిది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మానవ జీవనమే ప్రశ్నార్థకంగా మారుతుంది.

వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.



డబ్ల్యు.ఎమర్సన్

ఇరవైయేళ్ల వయసుంటేనే యువకుడి కింద లెక్కకాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించే వారే యువకులు.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



### అవును అది గౌరవ సభ

ఇది గౌరవ సభ అని నూతన శాసనసభ నిరూపించింది. ఆంధ్రప్రదేశ్ కొత్త శాసనసభ కొలువు తీరిన వాతావరణం పరిశీలిస్తే ప్రజాస్వామ్య దేవాలయం ఇంకా పవిత్రంగా నూతన సభలోఉండటం చాలాసంతోషం. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత శాసనసభ్యుడు జగన్మోహన్ రెడ్డిపై సభ చూపిన గౌరవం, మర్యాద గతశాసనసభకు పూర్తి భిన్నంగా ఉంది.గతసభలో ప్రతిపక్ష సభ్యులను వేధించిన విధానం, చంద్రబాబు, సతీమణిని, కుటుంబ సభ్యులను అవమానపరిచిన తీరు మనసులో పెట్టుకొని ప్రస్తుత ప్రతిపక్ష సభ్యులను, జగన్‌ని అవమానపరచడం కానీ, మాటలు, నినాదాలతో ఎటువంటి గలాభా చేయవద్దని చంద్రబాబు తమ సభ్యులకు సూచించడం వారి హుందాతాన్ని ప్రజాస్వామ్యదేశాలయాన్ని గౌరవించడం ఎంతో గొప్ప చర్య.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండ

### రైళ్ల రద్దుతో అవస్థలు

ఈస్ట్‌కోస్ట్ రైల్వే పరిధిలోని వాల్తేరు రైల్వే డివిజన్‌లో వేలాది మంది నిత్యం ప్రయాణించే పేరొందిన రైళ్లను రద్దు చేస్తున్నారు. రైల్వేశాఖ ఆదాయమే ప్రధానమన్నట్టుగా వ్యవహరిస్తోంది. అధిక ఆదాయంవచ్చే వందే భారత్‌రైళ్ల నడపడం పైనే శ్రద్ధ చూపిస్తోంది. దక్షిణ మధ్య రైల్వేకు చెందిన విజయవాడ డివిజన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, భద్రతాపరమైన తనిఖీలు నిర్వహిస్తున్నారంటూ యేడాది కాలంగా సామాన్యులు ప్రయాణించే ప్రసిద్ధ రైళ్లను రద్దు చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వపెద్దలు సాధారణ ప్రయాణీకుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పూర్తిస్థాయిలో రైళ్లు నడిచేలా చర్యలు తీసుకోవాలి.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

### ఆటోలలో భద్రత ప్రశ్నార్థకం

విద్యార్థులను బడికి చేర్చే ఆటోలలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆటోడ్రైవర్ల అత్యాశతల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. ఒక్కొక్క ఆటోలో కనీసం పది నుంచి పన్నెండుమంది విద్యార్థులరు కుక్కేస్తున్నారు.ఆటో సమాచారాన్ని సంబంధిత పాఠశాలలకు తల్లిదండ్రులే అందించాలి. స్కూల్ యజమాన్యాలు, సిబ్బంది కూడా వారి స్కూళ్లకు ఎక్కువ మంది పిల్లలను తీసుకువచ్చే ఆటోలను అనుమతించకూడదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పన్నుల మోత

గత కొంతకాలంగా కేంద్రప్రభుత్వం వారు దాదాపు ప్రతి వస్తువుపై పన్నుల మోత మోగిస్తుండటంతో సామాన్య ప్రజలు బేజారేత్తిపోతున్నారు. ముఖ్యంగా ప్యాక్ చేయని వస్తువులను మినహాయిస్తే ప్యాకింగ్ అయిన ప్రతివస్తువుపై కేంద్రప్రభుత్వం ఎడాపెడా జిఎస్టీ విధిస్తూ సామాన్య ప్రజల అరకొర ఆదాయంపై చాలా తీవ్రస్థాయిలో కొరడా ఝుళిపిస్తుండటంతో వారు దిక్కుతోచనిపరిస్థితులలోకి నెట్టివేయబడుతున్నారు. ఒక విడ్డూరమైన, విచిత్రమైన విషయం ఏమంటే విదేశాలలో సంపన్నులు, ధనవంతులు చెల్లించే పన్నులతో సామాన్యులు అభివృద్ధి సాధిస్తుంటే, మనదేశంలోనేమో సామాన్యుల నుంచి వసూలు అయిన పన్నులతో ధనికులు మరింత సంపన్నులుగా అభివద్ధి చెందుతుండటం కడుశోచనీయం. అంటే మనదేశంలోని సామాన్యుల స్థితిగతులు ఇతరదేశాలతో పోలిస్తే చాలా అధ్వాన్నంగా, కడు దయనీయంగా ఉంటున్నాయి. మన దేశంలో బ్యాంక్‌పాస్ బుక్ తీసుకోవాలన్నా 18శాతం జిఎస్టీ వడ్డన తప్పదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### మాతృభాషపై మక్కువ

నిజాయితీగా మాట్లాడితే మాతృభాష వద్దు అన్నా అందరికీ వస్తుంది. పూర్వంరోజుల్లో బ్రాహ్మణులు పంతుళ్లు,కర్ణాలు ఇళ్లకి వెళ్లి ఎక్కాలు, శతకాలు, వారు సంస్కృతంలో మాట్లాడితే చాలా బాగుంటుందనే భావనతో వారి భాష నేర్చుకోవాల్సిన అవసరం సామాన్య ప్రజలకు పల్లె ప్రజలకు ఉండేది. ఇప్పుడు వాటి అవసరంలేదు. ప్రతిఇంట్లో చదువుకునే వాళ్లు పెరిగినారు.మాతృభాష మాట్లాడగలరు.అనుమానం ఏమీలేదు. లగ్జరీస్ లైఫ్ గడపడానికి ఎదుటి వాళ్లను మోసం చేయడానికి మాత్రమే ఇంగ్లీష్ భాష మాట్లాడడం అవసరం. నిజానికి ఇప్పుడు అవసరమైనది అందరూ మాట్లాడవలసిన భాష హిందీ.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### పెరిగిపోతున్న నేరాలు

ఇటీవల కాలంలో కొన్ని చోట్ల మనదేశంలో నేర ప్రవృత్తి ప్రజలలో పెరగడం ఆందోళనకరం. చిన్నచిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకోవడం లేకపోతే హత్యలు చేయడం, అమ్మాయిలను వేధించడం చూస్తుంటే మనదేశ పరిస్థితి ఇలా కావడం బాధాకరం.రాజకీయ నాయకులు డబ్బులు ఖర్చుపెట్టి, ఎలక్షన్లలో గెలిచి పదవులు పొంది, తిరిగిడబ్బు సంపాదన కొరకే ఆలోచిస్తున్నారు. ఇటువంటి నేరాల మీద ఫోకస్ పెట్టడం లేదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పోలీసులకు ప్రాథమిక సూత్రాలు

**చట్టానికి మాత్రమే జవాబు దారులం అన్న ప్రాథమిక సూత్రాన్ని ఎట్టి పరిస్థితులలో విస్మరించకూడదు. అక్రమ అరెస్టులు, మితిమీరిన జోక్యం, చట్టాన్ని దాటి ప్రవర్తించటం లేనప్పుడు పోలీసుల మంచితనాన్ని సమాజం గుర్తిస్తుంది. ప్రభుత్వం చట్టప్రకారం చెప్పే విధులను నిర్వర్తించాలేకానీ చట్టాలను ఉల్లంఘించే విధులు నిర్వర్తించే బాధ్యతను కాదని చెప్పే నైతికత, ధైర్యం ఉన్నప్పుడే రాజకీయ నాయకులు, పాలకులు పోలీసుల పారదర్శకతకు గౌరవం ఇవ్వడమే కాకుండా చట్టాలను వారు కూడా పాటించడం, చట్ట ప్రకారం ప్రభుత్వం నడపడం బాధ్యతగా నిర్వహిస్తారు.**



రావులపాటి సీతారాంరావు

ఎన్నికలు ముగిసిన వేళ పోలీసులు ఒకే ఒక మౌలికసూత్రాన్ని ఆలంబనగా చేసుకొని రాజ్యాంగ బద్ధంగా విధులను నిర్వహించడం ఇక నుంచైనా మొదలు పెట్టే ప్రజలు సంతోషిస్తారు. పోలీసుల విధులను గౌరవిస్తూ సహకారం అందించడానికి ప్రయత్నిస్తారు. ఆ ఒక్క మౌలిక సూత్రం ఏమిటంటే పోలీసులు చట్టానికి మాత్రమే జవాబుదారీగా ఉండటమే. అయితే కొందరు మేధావులు 'మరి ప్రభుత్వానికి పోలీసుల జవాబుదారీతనం ఉండదా? అని తెలివిగా అడగవచ్చు. పోలీసులు చెప్పాల్సిన జవాబు 'తప్పకుండా' అని మాత్రమే! ఎందుకంటే ప్రభుత్వాలు చట్ట బద్ధంగా ప్రజాస్వామ్యం పరధులలో ప్రజల అభీష్టం మేరకు అంటే ఓటు ద్వారా వచ్చినవే! ప్రభుత్వాలూ చట్టానికి జవాబుదారీగా ఉండక తప్పదు. మరి పోలీసులు చట్టాలను కాదని అక్రమ అరెస్టులు ఎందుకు చేస్తున్నారు? పోలీసులు (కొంతమంది) జవాబుగా ప్రభుత్వం శాసిస్తున్నది. అందుకే సక్రమం అనుకొని ఆ అరెస్టుల్లాంటివి చేస్తున్నాం అని చెబుతున్నారు. ప్రభుత్వం చట్టప్రకారం పోలీసులను శాసిస్తే విధి నిర్వహణలో భాగంగా పోలీసులు చేయక తప్పదు. అలా కాకుండా చట్టపరిధిని అతిక్రమించి శాసనాలను ఉల్లంఘించే చర్యలను వారి స్వలాభం కోసం చేయమంటే చేయడం కుదరదు అని విధుల నిర్వహణలో భాగంగా చెప్పక తప్పదు. పోలీసులు చట్టాలను అమలు చేయడానికి నియమించబడ్డవారు.ఉల్లంఘించడానికి కాదు. ఈ ప్రస్తావనా, విశ్లేషణా ప్రస్తుత పరిస్థితులలో పోలీసులు తమ పరధులు దాటి,చట్ట ఉల్లంఘనకు తలపడ్తుండటం వల్ల చేయక తప్పడం లేదు. వాస్తవాలు, చట్టాలూ, విధులూ అన్నీ ఒక పేజీలో భాగమే! ఆ పేజీనే పోలీసులు పదేపదే గుర్తు చేసుకోవాలి.సుప్రీంకోర్టు 2024 ( మే నెలలో ప్రజల స్వేచ్ఛకు సంబంధించి కీలకమైన తీర్పులు ఇచ్చింది. మొదటగా ఒక తీర్పును పరిగణనలోకి తీసుకున్నప్పుడు ముద్దాయిని కస్టడీలోకి, చార్జిషీటు వేయకముందు కొన్ని క్రిమినల్ కేసులలో తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్ట పరిచింది. కింది కోర్టులు ఈ జడ్జిమెంటులోని డైరెక్టివ్‌ను ఆచరిస్తే, నిజంగా కేసులు దర్యాప్తు చేసే పోలీసులకు పెద్ద ఊరట లభిస్తుంది. అరెస్టు రాద్ధాంతాన్ని సృష్టించే రాజకీయ నాయకుల నోళ్లకు తాళాలు వేసినట్లు అవుతుంది. ప్రతి ముద్దాయినీ అరెస్టు చేసే అవసరం లేదన్న ప్రాథమిక సూత్రం నిజాయితీగా పోలీసులు ఆచరిస్తే సగం బెడద తగ్గుతుంది. ప్రజలు పోలీసులతో సన్నిహితంగా మెలిగే అవకాశాలు మెండవుతాయి. పోలీసులు చట్టాన్ని అమలుపరుస్తుండటం కేవలం ప్రజల రక్షణ కోసమే. ముద్దాయి శిక్షించబడేంతవరకూ, అమాయకుడిగానే పరిగణించక తప్పదని చట్టం చెబుతున్నది. రెండవ తీర్పు అరెస్టు ముందుకు రాతపూర్వకంగా ఎందుకు అరెస్టు చేయవలసి వస్తున్నదో కారణాలు అరెస్టు చేయబడు



తున్న వ్యక్తికి తెలపాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 22ను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించడం జరిగింది. పిఎంఎల్ఎ (ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్)కు సంబంధించిన ఈ తీర్పులో ఈ నిబంధన స్పష్టపరచబడి ఉంది. ఆర్టికల్ 22(1) ప్రకారం అరెస్టు చేయబడ్డ వ్యక్తి అరెస్టుకు కారణాలు కస్టడీ ముందుకానీ తర్వాత కానీ తెలపక తప్పదు. చార్జిషీట్ వేసేటప్పుడు ముద్దాయిని కోర్టులో హాజరు పర్చాల్సిన అవసరం లేదని కూడా చట్టాలు చెబుతున్నాయి. పోలీసులతో ప్రజలకు కానీ, పోలీసులకు ప్రభుత్వాలతో కానీ పేచీ వచ్చేది ఈ అరెస్టుల మూలంగానే అని చెప్పక తప్పదు. అక్రమ అరెస్టులు ఎవరో చెప్పారని, ఎవరినో సంతోషపర్చడానికో పోలీసులు తలపెట్టే పోలీసుల వృత్తి ధర్మాన్ని అతిక్రమించినట్లే. కేవలం ప్రజలను ఇబ్బంది పెట్టడానికి పోలీసులు అన్న భావనను తొలగించాల్సిన అవసరం పోలీసు శాఖకుఉంది. పోలీసులు 'రక్షకులు' మాన్రతమే అన్నఆలోచనను వారి నడవడిక ద్వారా,చేతల ద్వారా చట్టప్రకారం విధులు నిర్వర్తించడం ద్వారా,ప్రజలకు బలం కలిగించే అవకాశాన్ని, వారికి దగ్గరయ్యే అవకాశాన్ని పోలీసులు వృత్తి ధర్మాన్ని చట్టాలనూ మర్చిపోవడం వల్ల కోల్పోతున్నారు. సంఘంలో చట్టాలను కఠినంగా పోలీసులు కేవలం 10శాతం మంది వ్యక్తుల మీద మాత్రమే అమలు పర్చాల్సిన అవశ్యకత ఉంది. మిగతా 90 శాతం ప్రజలకు పోలీసులతో సంబంధాలు కేవలం నామమాత్రంగానే ఉంటాయి. చిన్న చిన్న పెట్టీ కేసులలో మరీ కఠినంగా వ్యవహరించడం ఈనాటి సమాజం హర్షించదు.వారిలో చాలా మందికి చట్టాలు ఏమిటో, ఏవిధంగా వాటిని పోలీసులు అమలు పర్చాలనో, విద్యాబుద్ధులు నేర్చుకోవడం వల్ల తెలుసుకోగలుగుతున్నారు. అందుకే పోలీసుల ప్రవర్తనను నిశితంగా పరిశీలించడమేగాకుండా విచక్షణారహితంగా పోలీసులు ప్రవర్తిస్తే గర్హిస్తున్నారు. పోలీసులు ఆ విషయాన్ని గమనంలోకి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు మేలు చేసేపోలీసు వ్యవస్థగా మారాలంటే పోలీసులు విధాయకంగా కొన్నినిబంధనలను పాటించక తప్పదు. స్నేహపూర్వకంగా పోలీసు స్టేషన్‌కు వచ్చేవారితో మెలగడం చాలా అవసరం. ఫ్రెండ్లీ పోలీసు అనిమాటల్లో చెప్పడంకాదు చేతల్లోచూపాలి. సివిల్ తగాదాల్లో, ఆస్తుల తగాదాల్లో తలదూర్చటం కూడదని చట్టాలు చెబుతున్నాయి. అలాంటి తగాదాలు శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రమాదం ఉన్నప్పుడే జోక్యం చేసుకోవాలి.ప్రస్తుతం పోలీసుల అనవసర జోక్యం (అనేక కారణాల వల్ల) వారికి చెడ్డపేరు తెస్తుంది. చట్టానికి మాత్రమే జవాబు దారులం అన్న ప్రాథమిక సూత్రాన్ని ఎట్టి పరిస్థితులలో విస్మరించకూడదు. అక్రమ అరెస్టులు, మితిమీరిన జోక్యం, చట్టాన్ని దాటి ప్రవర్తించటం లేనప్పుడు పోలీసుల మంచి తనాన్ని సమాజం గుర్తిస్తుంది. ప్రభుత్వం చట్టప్రకారం చెప్పే విధులను నిర్వర్తించాలేకానీ చట్టాలను ఉల్లంఘించే విధులు నిర్వర్తించే బాధ్యతను కాదని చెప్పే నైతికత, ధైర్యం ఉన్నప్పుడే రాజకీయ నాయకులు, పాలకులు పోలీసుల పారదర్శకతకు గౌరవం ఇవ్వడమే కాకుండా చట్టాలను వారు కూడా పాటించడం, చట్ట ప్రకారం ప్రభుత్వం నడపడం బాధ్యతగా నిర్వహిస్తారు. ●

# రుణమాఫీతో రైతులంతా సాఫీ



సాదం వెంకట్

ఎవరన్నా మంచి పని చేస్తే ఆ రుణం తీర్చలేంది అంటాం. అర చేతిలోకూర పెడితే ఆరునెలలు గుర్తు ఉంటది అంటారు. కూరకే ఆరు నెలలు గుర్తు పెట్టుకుంటే అధికారం అనే మహా అవకాశం ఇచ్చిన రైతుల రుణ మాఫి 66 లక్షలనుంచి 26 లక్షలకు కుదించాలనుకోవటం, అసమంజస అడ్డంకులు రేషన్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు పెట్టాలనుకుంటేఎలా? వ్యతిరేకతను అనుకూలం చేసుకోవడమే జీవితం. పాలన వ్యవస్థ కూడా అంతే. అలా చేస్తే మీ పురోగమనాన్ని చేతులారా తిరోగమానపర్చన్నట్లే వ్యతిరేకతకు స్వాగతం పలికినట్లే. హామీలు వాగ్దానాల వల్ల అందనత అధికారాన్ని ఇస్తే ఎక్కినా తొక్కుతాము అంటే చరిత్ర క్షమించని దాఖలాలే ఎక్కువ. కొంత వెనుకా ముందుఅంతే. పెడతానంటే ఆశ కొడతానంటే భయం అనే చందంగా రుణ మాఫీ చేస్తారనే ఆశతో సగానికి సగం తగ్గిస్తారనే భయంతో రుణమాఫీ కోసం అన్నదాతలు కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ తీరు గందరగోళ అగమ్య గోచరంగా ఉంది.ప్రభుత్వం రుణమాఫీ కోసం అధికారులతో రివ్యూ మీటింగుల కన్నా నేరుగా ప్రజల నుంచే తెలుసుకోవడం మంచిది. ఎన్నికల ప్రచారంలో అధికారానికి వచ్చే నెల రోజులు ముందు వరకు కాంగ్రెస్ ఈ రోజే రుణం తీసుకోండి అధికారానికి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ ఆరు గ్యారంటీలు కాకుండా 130కిపైగా ప్రజలకు హామీలిచ్చారు. వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంది. ప్రజల్లోకి ఆశలు రేకెత్తించింది. ఆరు నెలలు అయినా మోక్షం లేకపోవడంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు. దానికి ప్రభుత్వం ఎన్నికలు రావడం తదితర కారణాలు చెబుతుంది. ఈ ఆరు గ్యారంటీలు కాకనే 130 హామీలు ఇచ్చారు. నేడు ప్రధానంగా రైతుల్లో వ్యవసాయ రుణమాఫీ గురించి విపరీతంగా చర్చ జరుగుతుంది. ఎప్పుడెప్పుడా అని రైతులు ఎదురుచూస్తున్నారు. రుణ మాఫీ చేసేందుకు ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతున్నట్లు కనిపిస్తుంది. వాస్తవానికి ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్న





మాట కూడా వాస్తవమే. రైతు రుణమాఫీలో కొన్ని లోటుపాట్లు ఉన్నది వాస్తవమే. ఉద్యోగులకు, టాక్స్ పేయర్స్‌కి భూస్వాములకు, ఎమ్మెల్యే, ఎంపిల తదితరులకు రద్దు చేయడం సమంసజమే. ప్రభుత్వ ఖజానాలో డబ్బులేదు కనుక ఐదు ఎకరాల నిబంధన పెడితే కూడా పెట్టండి. కానీ పనిలో పనిగా రేషన్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం ఉండాలని సవాలక్ష సాంకేతిక కారణాలు చూపడం సమంజసం కాదు. పేదరికమే ప్రధాన నిబంధనగా ఐదు ఎకరాల భూమి క్రైటీరియగా తీసుకుని రుణమాఫీ చేయాలి. రుణ మాఫీ చేస్తేనే రైతులు ఆర్థికంగా సాఫీ అవుతారు. ప్రభుత్వానికి సహకరిస్తారు. ఎన్నికల ముందు నోటికొచ్చిన హామీలు ఇచ్చి అమలు చేయకపోతే సమంజసంగా ఉండదు. కానీ రేషన్‌కార్డు పట్టాదారు పాసుపుస్తకం ఉన్నోళ్లకే ఇస్తాం అనడం వ్యతిరేక చర్య అవుతుంది. పెడితే ఐదు ఎకరాలు నిబంధన పెట్టండి. దానితో పేదరికమే గీటురాయిగా ఉంటుంది. ఇంకా ఏ నిబంధనలు అవసరం లేదు. రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకొని ఆరు నెలలు అవుతుంది. అవి ఇవ్వకుండా ఆ కార్డు కావాలని నిబంధన ఎలా పెడతారు. ఇది ఎలా ఉంది అంటే వ్యాపారాల్లో ప్రకటనలో పెద్ద ఆడ్ ఇచ్చి చిన్నగా టర్మ్స్ అండ్ కండిషన్స్ అప్లై అన్నట్టుగా ఉంది. ఈ నిబంధనల తీరు పేదరికం ఆధారంగా ఐదు, ఆరు ఎకరాలు నిబంధన పెట్టొచ్చు. మొన్నటిదాకా కెసిఆర్ 66 లక్షలాది మందికి ఏ నిబంధనలేకుండా ఇచ్చారు. దాన్ని సగానికిపైగా కుదించుతానంటే ప్రతిపక్షాలు దుమ్ము ఎత్తిపోస్తాయి. రైతుల్లో కాంగ్రెస్ వ్యతిరేకత మూట కట్టుకుంటుంది. ఈ నిబంధనలు పెట్టి సగానికిపైగా రుణమాఫీ ఇవ్వమని ఓటు అడగలేదుగా అని పౌరసమాజం నుండి ప్రశ్నలు ఎదుర్కోవాల్సివస్తోంది. 1980 తర్వాత ప్రాంతీయ పార్టీల హవా పెరిగింది. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీల స్థాయికి కుదించబడ్డాయి. దాంతో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాల శకం ఏర్పడింది. అక్కడ స్థానం సంపాదించుకోవడం కోసం ప్రాంతీయ పార్టీలు ఒకరికిమించి ఒకరు ప్రజలను ఆకర్షించడం కోసం వాగ్దానాలు చేస్తుంటారు. సహజంగా ప్రజలు హామీలకు ఆకర్షితులై ఓట్లువేస్తుంటారు. కాంగ్రెస్ రుణమాఫీ అందులో భాగమే. ఇంతకుముందు కాంగ్రెస్‌కి కమ్యూనిస్టులు ఇతర చిన్నచితక పార్టీలు నామమాత్రపు పోటీ ఉండేది. అందుకే కాంగ్రెస్ సుదీర్ఘకాలం అధికారంలో ఉంది. వాగ్దానాలు హద్దుమీరి అమలు చేయలేనిస్థితికి పార్టీలు దిగజారుతున్నాయి. అందువల్ల చెప్పింది ఒకటి చేసేది మరొకటి అనే స్థితికి నెట్టబడుతున్నాయి. ●

# ఆ సమస్యల చీకటి జీవోకు మూడేళ్లు!

దాసరి శంకర్

రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసమని ఉద్యోగులు ఉపాధ్యాయుల కేటాయింపులో భాగంగా గత ప్రభుత్వం ఆగమేఘాల మీద డిసెంబరు 6-2021 సంవత్సరంలో రాష్ట్రపతి ఉత్తర్వులు 317వ జీవోను తేవడం జరిగింది. నూతన జోన్ల విభజనలో భాగంగా స్థానికత అనే అంశాన్ని మర్చిపోయి కేవలం సీనియార్టీకి పెద్దపీట వేసి అనేక సమస్యలను కేంద్ర బిందువుగా తయారు చేసుకుంది అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం. ఏ స్థానికత కోసమైతే ఏ ఉద్యోగాల కోసమైతే నీళ్లు, నిధులు నియామకాల కోసం 60 యేళ్ల సుదీర్ఘపోరాటంతో అలసిపోయిన తెలంగాణ ప్రజానీకానికి అప్పటి కాంగ్రెస్ కేంద్రప్రభుత్వం నుంచి శుభవార్తఅందించి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది. ఇకనైనా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగుల జీవితాలు మారుతాయి అనే ఆశతో తెలంగాణ ఉద్యమ సమయంలో భాగంగా తెలంగాణ సకలజనుల సమ్మె సైరన్, పెన్‌డౌన్, అనేక కార్యక్రమాలు చేసిన ఉద్యోగులకు బిఆర్ఎస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది. 317వ జీవోతో ఉద్యోగులను నమ్మించి వెనక నుండి జీవితంలో ఊహించని వెన్నుపోటు పొడిచింది.ఎవరి స్థానంలో వారు ఉండి సాఫీగా ఉద్యోగం చేసుకుంటున్న క్రమంలో ఆ రోజు రాత్రికిరాత్రే నూతనజోన్ల విభజనల పేరుతో ఉద్యోగుల మొబైల్ నెంబర్‌కి ఆర్డర్ కాపీలను రాత్రికిరాత్రే సిద్ధం చేసి బదలీల ఆర్డర్ కాపీలను పంపివ్వడం తెలంగాణలోని ఉద్యోగ లోకమంతా ఒకేసారిగా ఉలికిపడింది. 317 చీకటి జీవోను గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు రావడంతో అన్యాయంగా మా స్థానికతను మేము జీవితాంతం కోల్పోవాల్సిందేమోనని కొంత మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు మనస్థాపంతో అకాల మరణం చెందారు. గత ప్రభుత్వ పాలకుల వల్ల 317 జీవోతో అనేక మంది ఉద్యోగులు వందల కిలోమీటర్ల దూరప్రాంతాలకు వెళ్లవలసి వచ్చింది. ఈ జీవోవల్ల బాధిత ఉద్యోగుల బతుకులు చీకటిగా మారాయి. అందుకే ఇప్పటికీ ఈ 317 జీవోను చీకటి జీవోగానే పిలుస్తున్నారు. ఆనాడు ఈ 317 జీవో రావడం వలన ఉద్యోగులు ఒక చోట, కుటుంబ సభ్యులు మరొక్క చోట, గుట్టకొక్కరు, పుట్టకొక్కరైనారు. అయినప్పటికీ బాధిత ఉద్యోగులం ప్రభుత్వ పేరును నిలబెట్టడం కోసం అనేక పథకాలు అమలుపరచడంలో భాగంగా కృషి చేశారు. 317 జీవో రావడంతో మేము మనోధైర్యానికి గురికాకుండా కుటుంబాలను విడిచిపెట్టి మరీ, ఉద్యోగ నిమిత్తం ప్రతిరోజు వందల కిలోమీటర్ల మేరకు సుదీర్ఘప్రాంతాలకు నిత్యం ప్రయాణం చేసి ఉద్యోగాన్ని కాపాడుకుంటున్నారు. గత మూడు సంవత్సరాల నుండి ఇప్పటివరకు నిత్యం ప్రయాణం చేయడం ద్వారా శారీరక, మానసిక, సమస్యలతో బాధపడుతూ బలవంతంగా విధులను నిర్వహిస్తున్నారు. ఈ 317 జీవో వలన వేలాది ప్రభుత్వ ఉద్యోగులు స్థానికతను కోల్పోవడాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ 317 జీవో సమస్యను పరిష్కరిస్తామని 2023 సంవత్సరంలో జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికల సమయంలో వారి ఎన్నికల




మేనిఫెస్టోలో పొందుపర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి మీ స్థానికతను మీకు కల్పిస్తామని హామీ ఇవ్వడం వల్ల 317 జీవో బాధిత ఉద్యోగులు వారి వంతుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మద్దతు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం 317 జీవో సవరించడానికి ముగ్గురు రాష్ట్ర మంత్రులతో కూడిన ఒక సబ్ కమిటీని నియమించి నూతన వెబ్‌పోర్టల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా వెబ్‌పోర్టల్‌ను క్రియేట్ చేయడం వలన బాధిత ఉద్యోగులలో ఆశలు చిగురించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక 317 జీవోను ఉద్యోగులను ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని ఉద్యోగుల్లో ఆనందం స్పష్టంగా కనబడుతుంది. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బాధిత ఉద్యోగులకు స్థానికతను కల్పించాలని సబ్ కమిటీ పలుమార్లు సమావేశమై తీర్మానం చేసుకొని ఒక నూతన వెబ్‌పోర్టల్ ఏర్పాటు చేసి బాధిత ఉద్యోగుల నుండి ఈ నెల 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించుకోవాలని కోరడం జరిగింది.ఆ వెబ్‌పోర్టల్ ద్వారా ఉద్యోగుల నుండి అప్లికేషన్లను తీసుకోవడం కోసం ఆ వెబ్ పోర్టల్‌లో గ్రౌండ్‌లో మెడికల్, స్పౌజ్, మ్యూచువల్, అదర్స్ అనే ఆప్షన్‌తోపాటు స్థానికత అనే ఆప్షన్ పొందుపరిచారు. స్థానికత అనేఆప్షన్‌లో ఉద్యోగి ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు ఎక్కడ చదువుకొని ఉంటే ఆ జిల్లా, ఆజోన్, ఆ మల్టీజోన్, కిందికి వస్తారని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒకపక్క ఈ ప్రక్రియ అంత జరుగుతున్నప్పటికీ మరోపక్క అన్ని శాఖలలో సాధారణ బదలీలు చేపట్టాలనే కొత్త అంశం తెరమీదికి కొన్ని ఉద్యోగసంఘాల నాయకులు, కొన్ని శాఖల లీడర్‌లుతీసుకురావడం వలన 317జీవో బాధిత ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. 317వ జీవోను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషిచేస్తున్న క్రమంలో 317జీవో బాధిత ఉద్యోగుల మీద విషంచిమ్మడానికి కొంతమంది ఉద్యోగ సంఘాల లీడర్లు కొన్నిశాఖల యూనియన్ నాయకులు, సాధారణ బదలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు. ఇలా ప్రభుత్వాన్ని ఒత్తిడిచేయడం వలన విద్యా శాఖలో, మొదటిసారిగా ఉపాధ్యాయుల్లో ఇప్పటికే సాధారణ బదలీలు చేపట్టారు. ఉపాధ్యాయుల్లో కూడా 317వ జీవో స్థానికత సమస్య ఇప్పటికీ అలాగే ఉన్నప్పటికీ కూడా కొంత మందిగుర్తింపు కలిగిన ఉద్యోగసంఘాల లీడర్లవల్లప్రభుత్వం విద్యాశాఖలో సాధారణ బదలీలు చేపట్టడం బాధాకరం, కొంతమంది ఉద్యోగ సంఘాల లీడర్లు సాధారణ బదలీలు వెంటనే చేపట్టాలని ప్రతిరోజూ రాష్ట్ర సచివాలయానికి పరుగులు పెడుతున్నారు.ప్రభుత్వం అన్ని శాఖలలో సాధారణ బదలీలు కొంత సమయం వరకు వేచి ఉండి, ముందుగా 317వ జీవోను పరిష్కరించి బాధిత ఉద్యోగులందరికి తిరిగి స్థానికతను కల్పించినట్లయితే ప్రస్తుతంరాష్ట్రంలో ఉన్న ఖాళీలను 317వ జీవో బాధిత ఉద్యోగులతో భర్తీ చేసినట్లయితే బాధిత ఉద్యోగులందరికీ తగిన న్యాయం జరుగుతుందని బాధిత ఉద్యోగులందరూ కోరుకుంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం 317వ జీవో బాధిత ఉద్యోగుల సమస్యను గుర్తించి త్వరలోనే బాధిత ఉద్యోగులకూ సొంత జిల్లాలకు, సొంత జోన్లకు సొంత మల్టీజోన్లకు బదలీ చేసిన తర్వాతే అన్ని శాఖలలో సాధారణ బదలీలు చేపట్టాలి. ఒకవేళ ప్రభుత్వం సాధారణ బదలీలు చేపట్టినట్లయితే 317వ జీవోతో బదలీపై వెళ్లిన ప్రస్తుతం ఉన్న ఆఖాళీలు దక్కకుండాపోతాయని జీవో బాధిత ఉద్యోగలందరూ భయాందోళన చెందుతున్నారు. ●

# శక్తిమంతమైన పార్టీగా బిజెడి



## రాజ్యసభ సభ్యులతో ఒడిశా మాజీ సిఎం

**భువనేశ్వర్,జూన్ 24:** రాజ్యసభలో పటిష్టమైన శక్తివంతమైన పార్టీగా కొనసాగాలని మనం ఎవ్వరికీ మద్దతు ఇవ్వవద్దని ఒడిశా మాజీ సిఎం నవీన్ పట్నాయక్ తన ఎంపిలకు ఉద్బోధించారు. పార్టీనుంచి కొనసాగుతున్న తొమ్మిది మంది రాజ్యసభ ఎంపిలతో ఆయన సోమవారం సమావేశం అయ్యారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో మనం శక్తివంతమైన బిజెడి ఎంపిలుగా కొనసాగాలని ఆయన సూచించారు. సమావేశాలు ఈనెల 27వ తేదీనుంచి ప్రారంభం కానున్నాయి. సమావేశంలో పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్రప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చే అంశాలను ఎక్కువ ప్రస్తావించాలని సూచించారు. సమావేశం తర్వాత ఎంపి సస్మిత్‌పాత్రా మాట్లాడుతూ బిజెడి ఎంపిలు ఈసారి కేవలం అంశాలపై మాట్లాడటమే కాకుండా అవసరమైతే బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వంపై ఒడిశా ప్రయోజనాలు నిర్లక్ష్యంచేస్తే పోరాటంచేస్తామని చెప్పారు. ఒడిశాకు ప్రత్యేక హోదా ఇవ్వాలన్న డిమాండ్‌తోపాటు మొబైల్ కనెక్టివిటీ సామర్థ్యం పెంచడం, బ్యాంకు శాఖలు ఎక్కువగా లేకపోవడం వంటి వాటిని లేవనెత్తాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే బొగ్గుపై ఇచ్చే రాయల్టీని సమీక్షించాలని, గత పదేళ్లుగా ఒకే రాయల్టీ కొనసాగుతోందని, దీనివల్ల రాష్ట్రానికి భారీ నష్టం కలుగుతోందని చట్టపరంగా వచ్చే వాటాను సాధించుకోలేకపోతున్నామని చెప్పారు.

పార్లమెంటులో ఒడిశా ప్రజల హక్కుల పరిరక్షణకు పోరాటంచేసే శక్తివంతమైన పార్టీగా బిజెడి సభ్యులు కొనసాగాలని నవీన్ పట్నాయక్ సూచించారని సస్మిత్ పాత్రా చెప్పారు. బిజెడి గతంలో కొనసాగించిన వైఖరినే ఇపుడు కూడా కొనసాగిస్తుందని, బిజెపిఆధ్వర్యంలోని ప్రభుత్వానికి ఇకపై ఎలాంటి మద్దతు ఉండదని కేవలం ప్రతిపక్షంగా మాత్రమే కొనసాగుతామని చెప్పారు. ఒడిశా ప్రయోజనాలకోసం ఏస్థాయికయినా వెళతామన్నారు. బిజెపికి మద్దతిచ్చే ప్రశ్నేలేదని బిజెడి అధ్యక్షుడు పటిష్టమైన శక్తివంతమైన ప్రతిపక్షంగా కొనసాగాలనే సూచించారన్నారు. ఒడిశా డిమాండ్లను నిర్లక్ష్యంచేస్తే ఖచ్చితంగా పోరాడతామని చెప్పారు. రాజ్యసభలో బిజెడికి తొమ్మిది మంది ఎంపిలున్నారు. అయితే ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కస్థానం కూడా సాధించలేకపోయింది. 1997లో పార్టీ ఆవిర్భవించిన తర్వాత మొట్టమొదటిసారి పార్టీ భారీ నష్టం చవిచూసింది.

రాష్ట్రంలో కూడా బిజెడి అధికారం కోల్పోయింది. 24ఏళ్ల బిజెడి పాలనను ఈసారి బిజెపి చేజిక్కించుకుంది. గడచిన కొన్నేళ్లుగా బిజెడి పార్లమెంటులో కొన్ని అంశాలపై బిజెపికి మద్దతివ్వలేదు. అయితే 2019, 2024లో అశ్వినివైష్ణవ్ రాజ్యసభకు ఎన్నికయ్యేందుకు మాత్రం సహకరించింది. మెజార్టీ మార్కుకు అదనంగా నాలుగు సీట్లు గెలుచుకున్నదని అసెంబ్లీలోప్రభుత్వం ఏర్పాటుచేసిన బిజెపి కేంద్రంలోకూడా సొంతంగా మెజార్టీలేదని అందువల్ల మనం మరింత సమైక్యంగా కష్టపడి పనిచేయాలని పార్టీని మరింతశక్తివంతంచేయాలని కోరారు.



సోమవారం న్యూఢిల్లీలోని పార్లమెంటు భవనంవద్ద ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అర్జున్ రామ్ మేఘావల్, మరికొందరు మంత్రులు

# క్షీణిస్తోన్న అతిశీ ఆరోగ్యం!



**న్యూఢిల్లీ, జూన్ 24:** హరియాణా ఢిల్లీకి నీటిని విడుదల చేయాలని ఒత్తిడి చేస్తూ నిరాహార దీక్ష చేస్తున్న ఆప్ నేత అతిశీ ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోందని వైద్యులు పేర్కొన్నారు. ఢిల్లీ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో హరియాణా ప్రభుత్వం దేశ రాజధానికి నీటిని విడుదల చేయాలన్న డిమాండ్‌పై ఒత్తిడి తెస్తూ ఢిల్లీ మంత్రి అతిశీ చేపట్టిన దీక్ష నాలుగోరోజుకు చేరుకుంది. సోమవారం ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యులు దీక్ష వల్ల ఆమె ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోందని పేర్కొన్నారు. వెంటనే ఆసుపత్రిలో చేరాలని కోరారు. అతిశీ మీడియాతో మాట్లాడుతూ 'నా రక్తపోటు, చక్కెరస్థాయిలు పడిపోతున్నాయి. బరువు తగ్గాను. దీని వల్ల భవిష్యత్తులో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. అయినా నేను ఢిల్లీ ప్రజల తరఫున పోరాడతాను. హరియాణా నీటిని విడుదల చేసే వరకు నిరాహార దీక్షను కొనసాగిస్తాను' అని పేర్కొన్నారు. ఎంత వేడుకున్నా హరియాణా ప్రభుత్వం రోజుకు 100 మిలియన్ గ్యాలన్ల నీటిని కూడా విడుదల చేయట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దీనివల్ల దేశ రాజధానిలో 28 లక్షల మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అతిశీ దీక్షను మద్దతుగా క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహిస్తామని ఆప్ పేర్కొంది. హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైనీని కలిసి తమ సమస్యను పరిష్కరించాలని కోరామని, ఆయన సానుకూలంగా స్పందించారని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా తెలిపారు.

# 10 రోజులు నీళ్లతో ప్రాణాలు కాపాడుకొని..!

### శాంతాక్రజ్ పర్వతాల్లో నడవడానికి వెళ్లి దారితప్పాడు

**న్యూయార్క్, జూన్ 24:** సరదాగా మూడు గంటలపాటు హైకింగ్‌కు (కొండల్లో నడవటం) వెళదామనుకొని బయల్దేరాడు ఆ వ్యక్తి. కానీ, అతడి టైమ్ బాగోలేదు.. మార్గం తప్పాడు. తిరిగి అతడు ఆ పర్వతాల నుంచి బయటకు రావడానికి 10 రోజులు పట్టింది. రోజుకు కొంత నీరు, అక్కడక్కడా దొరికే వైల్డ్ బెర్రీలతో మాత్రమే ప్రాణాలు నిలుపుకొన్నాడు. అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన లూకాస్ మెక్లిష్ అనే వ్యక్తి ఈ నెల 11న సరదాగా ది శాంటక్రజ్ పర్వతాలపైకి ఓ మూడుగంటలపాటు హైకింగ్‌కు వెళదామనుకొన్నాడు. అతడు కొద్దిసేపు నడిచాక దారి తప్పాడు. ముఖ్యంగా ఆ మార్గంలో ఉండాల్సిన గుర్తులు కార్చిచ్చు కారణంగా ధ్వంసమయ్యాయి. దీంతో అతడు తీవ్ర గందరగోళానికి గురయ్యాడు. అతడి కుటుంబసభ్యులు ఈ నెల 16 వరకు ఎదురుచూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తప్పిపోయిన మెక్లిష్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కొన్ని రోజులపాటు గాలించినా ఫలితం లేకపోయింది. ఈ నేపథ్యంలో గత వారం పలు డ్రోన్ల సాయంతో గాలింపు చేపట్టారు. అతడు పురాతన బిగ్ బేసిన్ రెడ్‌ఉడ్ స్టేట్ పార్క్‌లో చిక్కుకుపోయినట్లు గుర్తించారు. అత్యంత నీరసంగా ఉన్న పరిస్థితుల్లో అతడిని రక్షించారు. అమెరికాలోని ఇలాంటి చిక్కడి అడవుల్లో తప్పిపోతే ప్రాణాలతో బయటపడటం చాలా కష్టం.

# ఫుట్ పాత్ ఆక్రమణలను అధికారులు ఎందుకు పట్టించుకోరు?



### ముంబయి అధికార యంత్రాంగంపై హైకోర్టు చురకలు

**ముంబయి, జూన్ 24:** ప్రధానమంత్రి ఇతర ప్రముఖులు వచ్చే సమయంలో ఆ ఒక్కరోజు పర్యటనకోసం ఫుట్‌పాత్‌లు, మార్కెట్‌వీధులు అన్నీ ఖాళీచేయించే అధికారులు ప్రతినిత్యం అలా ఎందుకు చేయరని బాంబే హైకోర్టు చురకలువేసింది. స్పష్టంగా నిర్జనంగా ఉన్న ఫుట్‌పాత్‌పై సురక్షితంగా నడిచేవిధంగా చేయడం ప్రజలకున్న ప్రాథమిక హక్కు అని రాష్ట్ర అధికారులు విధిగా ఈ ఏర్పాట్లుచేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్‌జస్టిస్‌లు ఎంఎస్ సోనక్, కమల్‌ఖాతాలు పేర్కొన్నారు. అలాగే అనధికారిక హాకర్లు ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తున్నారని, నగరంలో ఈ విధానంపై అధికారులు ఎందుకు స్పందించరని న్యాయమూర్తులుప్రశ్నించారు. గత ఏడాది హైకోర్టు సువోమోటోగా దాఖలయిన పిటిషన్‌ను స్వీకరించింది. అక్రమంగా, అనధికారికంగా ఫుట్‌పాత్‌లను హాకర్లు, వెండార్లు నగరంలో ఆక్రమిస్తుండటంపై పిటిషన్ దాఖలయినసంగతి తెలిసిందే. సోమవారం బెంచ్ పిటిషన్ విచారణలోన్యాయమూర్తులు స్పందిస్తూ ఈ సమస్య తీవ్రమైనదని తెలుసునని, రాష్ట్ర ఇతర ఉన్నతాధికారులు స్థానిక మునిసిపల్ అధికారులు అలా వదిలివేస్తే సమస్య మరింత తీవ్రం అవుతుందని, అందువల్లనే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి లేదా మరికొందరు వివిఐపిలు వస్తున్న సమయంలో వీధులు, ఫుట్‌పాత్‌లను వెంటనే ఖాళీచేయిస్తారని, వారున్నతంసేపు రోడ్లపై ఈగలు కూడా తిరగనీయనంతగా బందోబస్తు ఉంటుందని, అప్పుడు చేయగలిగిన అధికారులు ప్రతినిత్యం ఎందుకు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రజలు పన్నులు చెల్లించేవారని వారికి నడిచేందుకు సరైన ఫుట్‌పాత్, నడిచేందుకు రక్షణపూర్వక వాతావరణం ఉండాలని సూచించారు. బృహన్‌ముంబయి మున్సిపల్‌కార్పొరేషన్ తరపున సీనియర్ కౌన్సెల్‌ఎస్‌యు కాందార్ వాదనలు వినిపించారు.

ఒక నిర్దిష్ట ప్రణాళికప్రకారం చర్యలు తీసుకుంటున్నారరని, వెండార్లు, హాకర్లను ఖాళీచేయించినా మళ్లీ అక్కడికే వస్తున్నారన్నారు. అందుకోసమే ఇపుడు బిఎంసి అండర్‌గ్రౌండ్ మార్కెట్లు ఏర్పాటుకు యోచిస్తోందన్నారు. బెంచ్ ఈవివరణపై స్పందిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ ఈసమస్యను అండర్‌గ్రౌండ్‌లో సమాధి చేస్తున్నదన్నారు. అలాగే వెండార్లు, హాకర్లపై విధిస్తున్న జరిమానా సహేతుకంగా లేదని, రోజువారి వారి విక్రయాలు ఎక్కువే ఉంటాయని, అందుకు తగినట్లుగా జరిమానా వేయాలని సూచించారు.

చిన్న మొత్తాలు వారికిలెక్కలేదని, జరిమానా చెల్లించి మళ్లీ వ్యాపారాలు చేస్తారన్నారు. ఇలాంటి హాకర్లు, వెండార్ల డేటా బేస్‌ను ఏర్పాటు చేయాలని ఒకసారి ఖాళీచేసిన తర్వాత మళ్లీ ఆప్రాంతానికి రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలనిసూచించారు. తదుపరి విచారణను జులై నెల 22వ తేదీ కొనసాగిస్తామని బెంచ్ వాయిదా వేసింది.

# హజ్‌యాత్రలో 1,301 మంది మృతి..

### అధికారికంగా ప్రకటించిన సౌదీ



**కైరో, జూన్ 24:** ముస్లింల పవిత్ర హజ్‌యాత్ర సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు మృతి చెందారు. ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు వేల సంఖ్యలో యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో యాత్రకు వచ్చిన వారిలో 1,301 మంది చనిపోయారని సౌదీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. వారిలో 83 శాతం మంది అనధికారికంగా హజ్ చేయడానికి వచ్చారని తెలిపింది. కాగా, అస్వస్థతకు గురైన 95 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని వెల్లడించింది. చనిపోయిన వారిలో 98 మంది భారతీయులు ఉన్నారు. ఈ యేడాది హజ్ యాత్రకు దాదాపు 22 దేశాల నుంచి పది లక్షల మంది యాత్రికులు రాగా.. సౌదీ అరేబియా పౌరులు 2 లక్షల మందికిపైగా హాజరయ్యారు. ఈజిప్టునుంచి మరో 10 లక్షలకు పైగా ముస్లింలు తరలివచ్చారని ప్రభుత్వం తెలిపింది. అయితే అధిక ఎండలు, వేడి గాలుల వల్ల యాత్రికులు ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారని పేర్కొంది. ఉక్కపోతతో ఊపిరాడక వారంతా చనిపోయారని వెల్లడించింది. మరణాలు సంభవించిన రోజున రికార్డు స్థాయిలో 125 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు చెప్పారు. హజ్ యాత్రలో 98 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్లు విదేశీ మంత్రిత్వ శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. మొత్తంగా ఈ యేడాది 1,75,000 మంది భారతీయులు హజ్ యాత్రకు వెళ్లినట్లు తెలిపింది. అనారోగ్యం, వృద్ధాప్యం వంటి సహజ కారణాల వల్లే వీరంతా మరణించారని వెల్లడించింది. అయితే గతంలో కన్నా ఈ యేడాది మృతుల సంఖ్య తగ్గిందని, గత యేడా 187 మంది మరణించినట్లు పేర్కొంది.

# పన్నారైతుకు దొరికిన రూ.25 లక్షల వజ్రం!

**భోపాల్, జూన్ 24 :** వజ్రాలకు ప్రఖ్యాతి గాంచిన మధ్యప్రదేశ్‌లోని పన్నాలో ఓ రైతుకు తాను లీజు తీసుకున్న గనిలో విలువైన వజ్రం దొరికింది. రాత్రికి రాత్రి రూ.25 లక్షలు కలిసిరావడంతో ఆ రైతు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పట్టి బజారియా గ్రామానికి చెందిన దేశ్‌రాజ్ అనే రైతుకు లీజుకు తీసుకున్న గనిలో 6.65 క్యారెట్ల ఈ డైమండ్ దొరికింది. వెంటనే ఆ వజ్రాన్ని పన్నా డైమండ్ ఆఫీసులో దేశ్‌రాజ్ డిపాజిట్ చేశాడు. త్వరలో జరగనున్న వజ్రాల వేలంలో దీనిని ఉంచుతామని పన్నా డైమండ్ ఆఫీసుల అధికారులు తెలిపారు. వేలంలో ఈ వజ్రం సుమారు రూ.25 లక్షల వరకు పలుకుతుందని అంచనా వేశారు.

# బెండ రూ.650, కాకర రూ.1000




### బ్రిటన్‌లో కూరగాయల ధరలు

**లండన్, జూన్ 24:** కాకరకాయలు కేజీ రూ.1000, బెండకాయలు కేజీ రూ.650, ఆరు ఆల్ఫోన్సో మామిడికాయలు రూ.2,400.. ఈ ధరలు వింటుంటే గుండె హడలిపోతుందా? రేట్లు ఇలా మండిపోతుంటే తినేది ఎలా అని భయమేస్తుంది కదా? ప్రస్తుతం భారత్‌లోనూ నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నా ఈ పరిస్థితి ఉన్నది మాత్రం బ్రిటన్‌లోని భారతీయ స్టోర్స్‌లో. ఢిల్లీకి చెందిన చావి అగర్వాల్ ప్రస్తుతం లండన్‌లో నివసిస్తున్నారు. ఇండియన్ స్టోర్స్‌లో ఉన్న ధరలు చూసి, ఆమె ఆశ్చర్యపోయారు. ఒక స్టోర్‌లో సరుకుల రేట్లు చూపిస్తూ ఇన్‌స్టాగ్రాంలో ఒక వీడియో పోస్టు చేశారు. లేస్ మాజిక్ మసాలా ప్యాక్ భారత్‌లో రూ.20 ఉంటుందని, కానీ లండన్‌లో మాత్రం దాని ఖరీదు రూ.95గా ఉందని చెప్పారు. పన్నీర్ రూ.700 ఉందన్న ఆమె కూరగాయల ధరలను వెల్లడించారు.

ఈ వీడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. ఆ ధరలకు నెటిజన్ల మైండ్ బ్లాంక్ అయింది. అక్కడి కరెన్సీని మన రూపాయల్లో పోల్చి చూస్తే ధరలు ఎక్కువగానే ఉంటాయని, అయితే రేట్లు మాత్రం కాస్త ఎక్కువేననే అభిప్రాయం వ్యక్తమైంది. బ్రిటన్ ప్రజలు ద్రవ్యోల్బణంతో ఇబ్బందిపడుతున్న మాట వాస్తవమే కానీ, ఈ వీడియో కాస్త అతిగా ఉందని ఓ నెటిజన్ స్పందించారు. అక్కడ వ్యాపారం ప్రారంభిస్తే బెటరేమో అని మరికొందరు ఫన్నీగా బదులిచ్చారు.

వచ్చే నెలలో బ్రిటన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. జీవన వ్యయ సంక్షోభం అక్కడి ప్రజలను ఇబ్బందిపెడుతోంది. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను గాడిన పెడతామన్న హామీతో గద్దెనెక్కిన రిషి సునాక్‌కు మాంద్యం పరిస్థితులు ఎన్నికల వేళ తలనొప్పిగా మారాయి.


# బిజెపిరాజ్యసభా పక్షనేతగా జెపి నడ్డా



**న్యూఢిల్లీ,జూన్ 24:** రాజ్యసభలో అధికారపక్ష నాయకుడిగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపినడ్డా నియమితులయ్యారు. అలాగే వైద్యఆరోగ్య శాఖతోపాటు జెపినడ్డా కేంద్ర కేబినెట్‌లోని రసాయనాలు ఎరువుల శాఖను కూడా చేపట్టారు. పియూష్‌గోయల్ స్థానాన్ని ఇపుడు జెపినడ్డాతో కేంద్రం భర్తీచేసింది. ప్రధాని మోడీ రెండో హయాంలో గోయల్ రాజ్యసభా పక్ష నేతగా కొనసాగిన సంగతి తెలిసిందే. కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారంచేసిన వెంటనే జెపినడ్డా బిజెపి జాతీయ అధ్యక్షపదవినుంచి తప్పుకుంటారని జోరుగా ప్రచారం జరిగింది. ప్రస్తుత హోంమంత్రి అమిత్‌షానుంచి 2020లో ఆయన జాతీయ అధ్యక్షపదవిని చేపట్టారు. అయితేప్రస్తుతానికి నడ్డా బిజెపి అధ్యక్షపదవిలో కొనసాగుతారని చెపుతున్నారు. సంస్థాగత ఎన్నికలు 50శాతానికిపైగా అన్ని రాష్ట్రాల్లోను పూర్తయిన తర్వాత మాత్రమే జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది. ఈ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ మరో ఆరునెలల్లో పూర్తవుతుందని అంచనా. కొత్త అధ్యక్షుడి ఎన్నిక వచ్చే డిసెంబరు జనవరి నెలల్లో ఉండవచ్చని అంచనా. నడ్డా న్యాయవిద్యలో పట్టభద్రుడయ్యారు కూడా. ఆయన రాజ్యసభకు 2012లో హిమాచల్‌ప్రదేశ్ నుంచి ఎన్నికయ్యారు. బిజెపి పార్లమెంటరీ బోర్డు 2014లో ఎన్నికయ్యారు. అమిత్‌షా పార్టీ అధ్యక్షుడుగా ఉన్న కాలంలోనే ఆయన బిజెపి పార్లమెంటరీబోర్డు సభ్యునిగా ఎంపికయ్యారు. అంతకుముందు నడ్డా హిమాచల్‌ప్రదేశ్‌లో ఎమ్మెల్యేగాకూడా కొనసాగారు. బిలాస్‌పూర్ స్థానంనుంచి మూడుసార్లు అంటే 1993, 1998, 2007 ఎన్నికల్లో గెలిచారు. 1998 నుంచి 2003 మధ్యకాలంలో ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగాకూడా పనిచేసారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ఆయన గుజరాత్‌నుంచి రాజ్యసభకు ఎంపిగా ఎన్నికయ్యారు.

# ప్రశ్నపత్రం ప్రెస్ నుంచే లీక్

## యుపిలో మరో ఘటనలో విస్తుగొలిపే వాస్తవాలు



**న్యూఢిల్లీ, జూన్ 24:** కష్టపడి చదివి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు నిరాశే మిగులుతోంది. వివిధ పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకై, పరీక్షలు రద్దవుతుండటంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఓ వైపు నీట్ యుజి 2024 ప్రవేశపరీక్షపై గందరగోళం నెలకొన్న వేళ ఉత్తరప్రదేశ్‌లో ఫిబ్రవరి 11న జరిగిన రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ ప్రశ్న పత్రం లీకేజీలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. మొత్తం నలుగురు ఇంజనీరింగ్ గ్రాడ్యు యేట్లు లీక్ చేసినట్లు విచారణలో తేలింది. పేపర్ లీకవ్వలేదని తొలుత అధికారులు చెప్పినప్పటికీ టాస్క్‌ఫోర్స్ ముమ్మర దర్యాప్తులో నాలుగు నెలల తర్వాత అసలు నిజాలు బయట పడ్డాయి. మొత్తం రెండు చోట్ల పేపర్ లీకైనట్లు విచారణలో తేలింది. ప్రయాగ్‌రాజ్‌లోని బిషప్ జాన్సన్ గర్ల్స్ హైస్కూల్ కేంద్రంలో పరీక్ష ప్రారంభానికి 4 గంటల ముందే ప్రశ్నపత్రం బయటికొచ్చినట్లు అధికారులు తేల్చారు. అర్పిత్ వినీత్, యశ్వంత్ అనే ఇద్దరు వ్యక్తులు ఫొటోలు తీసి కొందరు అభ్యర్థులకు చేరవేసినట్లు విచారణలో రుజువైంది. దీంతో అర్పిత్‌తోపాటు మరో అయిదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మరింత లోతుగా దర్యాప్తు చేపట్టిన అధికారులు విసుపోయే నిజాలను వెల్లడించారు.

ప్రశ్నపత్రం ప్రింటింగ్ కేంద్రంలోనే లీకేజీ జరిగినట్లు గుర్తించారు. దీనికి నలుగురు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు రాజీవ్ నారాయణ్ మిశ్రా, సునీల్ రఘువంశీ, విశాల్ దుబే, సుభాష్ ప్రకాశ్‌లను కారకులుగా తేల్చారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌కు 950కి.మీలదూరంలోని ఓ ప్రింటింగ్ కేంద్రంలో ప్రశ్నపత్రాలను ముద్రిస్తున్నట్లు ప్రధాని నిందితుడు రాజీవ్ నారాయణ్‌కు సమాచారం అందింది. ఎలాగైనా లీక్ చేయాలనుకున్నాడు. దీని కోసం తన స్నేహితుడు విశాల్ దుబే సాయం తీసుకున్నాడు. అదే ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్న సునీల్ రఘువంశీ, విశాల్ స్నేహితులు కావడం రాజీవ్‌కు కలిసొచ్చింది. ఇద్దరూ కలిసి సునీల్‌ను ప్రలోభపెట్టారు. గతంలో విశాల్ దుబే, సునీల్ ఒకే కాలేజీలో చదువుకోవడం వల్ల అతడిని ఒప్పించడం చాలా సులువైంది. వృత్తిరీత్యా ఓ కన్సల్టేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న విశాల్, సుభాష్ ప్రకాశ్‌తో కలిసి వివిధ ఇంజనీరింగ్ కళాశాల్లో విద్యార్థులను చేరుస్తుండేవారు. ఈ నలుగురు పేపర్ లీక్ చేసేందుకు పన్నాగం పన్నారు.

ఆర్‌వో, ఏఆర్‌వో ప్రశ్నాపత్రం ప్రింటింగ్‌కు రాగానే సునీల్ మిగతా ముగ్గురికి సమాచారం అందించాడు. కాపీలు కావాలంటే రూ.10 లక్షలు డిమాండ్ చేశాడు. క్వశ్చన్ పేపర్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యే అవకాశం ఉన్నందున అభ్యర్థులు వాటి ఫొటోలు తీసుకోరాదని షరతు విధించాడు. ప్రింటింగ్ మధ్యలో ఏదైనా సమస్య వస్తే ఆ పేపర్‌ను చించేస్తారు. పక్కా ప్రణాళిక ప్రకారం మెషీన్‌లో సునీల్ సమస్య సృష్టించి పేపర్‌ను చించేసినట్లు నటించి అధికారుల కళ్లుగప్పి రహస్యంగా ఇంటికి తీసుకొచ్చేశాడు. మిగతా ముగ్గురికి సమాచారం అందించాడు. ఈ లోగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన వివేక్ ఉపాధ్యాయ, బీహార్‌కు చెందిన అమర్జీత్ అనే ఇద్దరు ఏజెంట్లు అభ్యర్థులను గుర్తించి వారి ఉద్యోగ హామీ ఇచ్చి ఒక్కొక్కరి నుంచి రూ.12 లక్షలు వసూలుచేశారు. ఫిబ్రవరి 8న ఓ హోటల్‌కు వారిని పిలిపించి కొంత సమయం తరువాత కీ తయారుచేయించాడు. కీ ఫొటోలను మాత్రమే అభ్యర్థులకు ఇచ్చి వారందరినీ హోటల్‌లో ఉండమన్నాడు. పరీక్ష రాసిన వారిలో సుభాష్ ప్రకాశ్ కూడా ఉన్నాడు. రాజీవ్ నారాయణ్ మిశ్రా.. ప్రశ్నపత్రం ఫొటోలను రవి అత్రి మరో వ్యక్తికి ఫార్వర్డ్ చేశాడు. అతడు మరికొందరికి పంపడంతో సామాజిక మాధ్యమాల్లో ఈ ఫొటోలు వైరల్ అయ్యాయి. ఈ కేసులో ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్టు చేశామని, దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని యుపి పోలీసులు తెలిపారు.

యుపి పోలీస్ కానిస్టేబుల్ ప్రశ్నప త్రాన్ని కూడా రాజవ్ నారాయణమిశ్రా, రవి అత్రిలే లీక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ పరీ క్షకు 10 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 60 వేల యుపి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకోసం 47లక్షలమంది దరఖాస్తు చేసు కున్నారు. ఈ రెండు పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైనట్లు రుజువు కావడంతో ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. మళ్లీ పరీక్ష నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో ఉద్యోగం కోసం ఎన్నో ఏళ్లుగా చదివిన విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారింది.

# కేరళ పేరును మార్చేందుకు అసెంబ్లీ తీర్మానం



**తిరువనంతపురం, జూన్ 24:** కేరళ పేరును కేరళంగా మార్చాలని కేంద్రాన్ని కోరుతూ కేరళ అసెంబ్లీలో సోమవారం ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇందుకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇకపై కేరళను కేరళంగా మార్చాలని ఏడాదికాలంగా కేరళ ప్రభుత్వం కృషిచేస్తోంది. స్వల్ప దిద్దుబాట్లతో కేరళ అసెంబ్లీ మళ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. అంతకు ముందు చేసిన తీర్మానాన్ని కేంద్రం వెనక్కి తిప్పి పంపించింది. కొన్ని సవరణలు తప్పులు ఉన్నాయంటూ కేంద్రం కేరళకు స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాజ్యాంగంలోని 3వఅధికరణం ప్రకారం కేరళ పేరును అధికారికంగా కేరళంగా మార్చాలని, రాజ్యాంగంలోని మొదటి అధికరణలో చేర్చాలని కోరుతూ తీర్మానం సభలో చదివారు. ఐయుఎంఎల్ ఎమ్మెల్యే ఎన్ షంశుద్దీన్ మాట్లాడుతూ మరింత స్పష్టత ఇచ్చేందుకు కేరళంలోని పదాలపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అయితే సభ ఆయన ప్రతిపాదనలను తిరస్కరించింది. తొలుత గత ఏడాది ఆగస్టులో ప్రవేశపెట్టిన తీర్మానం అసెంబ్లీలో ఆమోదం పొందిన తర్వాత కేంద్రం తప్పులు లోపాలను చూపిస్తూ సరిచేసి మళ్లీ పంపించాలని తిప్పి పంపించింది. తాజాగా మళ్లీ సవరణలుచేసిన కేరళ ప్రభుత్వం మరోసారి ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. మళయాళంలో కేరళ పదాన్ని కేరళం అని పిలుస్తారని అందువల్లనే కేరళ సామాజిక స్వభావాలకు అనుగుణంగా కేరళం అని మార్చాలని ప్రతిపాదించినట్లు సీఎం పినరయి విజయన్ తెలిపారు.

# గాయకూరలను నియంత్రించండి - ధరలను దారికి తేవాలి

ప్రభాతవార్త ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా : టమాట , ఉల్లి,తదితర కూరగాయల ధరల నియంత్రణకు తక్షణమే చర్యలు తీసుకోండి: అధికారులు,హెూల్సేల్ వ్యాపారుల సంఘం ప్రతినిధులకు జేసీ బి. లావణ్యవేణి ఆదేశం ప్రస్తుతం పెరుగుతూపోతున్న టమాట , ఉల్లి ధరలను నియంత్రించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా ధరల నియంత్రణ కమిటీ అధ్యక్షులు బి. లావణ్యవేణి అధికారులను, హెూల్సేల్ వ్యాపారుల సంఘం ప్రతినిధులను కోరారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో సోమవారం సాయంత్రం జరిగిన జిల్లా ధరల నియంత్రణ కమిటీ సమావేశంలో జిల్లాలో కూరగాయల ధరల నియంత్రణపై అధికారులను, హెూల్సేల్ వ్యాపారుల సంఘం ప్రతినిధులపై జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ లావణ్యవేణి మాట్లాడుతూ 10- రోజుల క్రితం కిలో 34 రూపాయలుగా ఉన్న టమాటా ధర 60 రూపాయలకు పెరిగిందని వాటితోపాటు , ఉల్లిపాయలు తో పాటు పలు కూరగాయల ధరలు కూడా పెరుగుతున్నాయన్నారు. వాటిని నియంత్రించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని, టమాటా ధరలను నియంత్రించేందుకు మదనపల్లి నుండి టమాటా లను తక్కువ ధరకు రప్పించి, జిల్లాలోని ఏలూరు-1, ఏలూరు-2, కైకలూరు, నూజివీడులలోని రైతుబజార్లలో రెండు విభాగాలలో 40 - 50 రూపాయలకు అమ్మేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధరల నియంత్రణపై తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని, కూరగాయల ధరలు, నాణ్యత విషయంలో తేడాలుంటే చర్యలు తీసుకుంటానని జేసీ హెచ్చరించారు. సమావేశంలో ఆర్డీఓ ఎన్ .ఎస్. కె. ఖాజావలి , వ్యవసాయ శాఖ జేడీ హబీబ్ భాషా, ఉద్యావనాల శాఖ డిడి రామ్మోహన్, ఏ పి ఎం ఐ పి ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్, మార్కెటింగ్ ఏడి వి మహేంద్రనాథ్, ప్రభృతులు పాల్గొన్నారు.



పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## వేంకటేశ్వర స్వామి విగ్రహాని ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులు



ప్రభాత వార్త పెరవలి : పెరవలి మండలం ఖండవల్లి గ్రామం నేషనల్ హైవే దగ్గర ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసా రు.పోలీసు తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తులు సదరు విగ్రహం తరలించు క్రమం లో విగ్రహాన్ని కొంత బాగం ధ్వంసం అయినది. సదరు విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు పెరవలి ఎస్ఐ ఏ.జి.ఎస్ మూర్తి తెలిపినారు.

## నిత్యాన్నదాన ట్రస్ట్ ఒక లక్ష విరాళం



ద్వారకా తిరుమల ప్రభాతవార్త :చిన్న వెంకన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్ కు హైదరాబాద్ వాస్తవ్యులు తల్లాప్రగడ వెంకట సుందరం ఒక లక్ష విరాళాన్ని యాక్సిస్ బ్యాంక్ చెక్కు రూపంలో ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి అందజేశారు. వారికి ఆలయ సూపరింటెండెంట్ గోవాడ సుబ్రహ్మణ్యం నిత్య అన్నదాన బాండ్ పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేసి దాతను అభినందించారు.

## తాళ్లూరి ఇందిర కన్నుమూత



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు తాళ్లూరి ఇందిరా దేవి ఈ రోజున ఉదయం హైదరాబాదులో ప్రైవేట్ హాస్పిటల్ లో మృతి చెందారు. ఇందిరా దేవి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని ఈ రోజున కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కానూరు బుజ్జి మరియు పోలిశెట్టి బాబ్జి మల్లిపూడి శ్రీనివాస్ అమర్ తదితరులు సంతాపం తెలిపారు. ఆమె చాలాకాలం తెలుగుదేశం పార్టీలో కూడా విస్తృత పదవులు పోషించారు. మహిళా సంఘానికి నేతృత్వం వహించారు. రాష్ట్రస్థాయిలో పలు సంఘాల్లో కీలక పదవులు పోషించారు. ఆమె మృతి పట్ల డాక్టర్ సత్యనారాయణ రావు కొత్తపల్లి సుబ్బారాయుడు కడివెళ్ల వరప్రసాద్ శతా వదాని రెడ్డప్ప దవేజీ డాక్టర్ రాజ్యలక్ష్మి తదితరులు తమ సంతాపం తెలిపారు.

### ఈనెల 28వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం

పోడూరు, జూన్-24, ప్రభాతవార్త: మండలంలోని పండితు విల్లూరులోని ఐపిసి చర్చిలో న్యూ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రమం ఆసుపత్రిచే ఈనెల 28వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మినిస్ట్రీస్ డైరెక్టర్, చర్చ్ పాస్టర్ రెవరెండ్ జి. సామ్యూల్ జాన్సన్ ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో పాల్గొన్న రోగులకు ఆశ్రం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. సాధారణ వ్యాధులతో పాటు కార్డియాలజీ, ఎముకలు, చెవి, ముక్కు, గొంతు, క్షయ, ఊపిరితిత్తులు, స్త్రీల విభాగానికి సంబంధించిన రోగులకు శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని పాస్టర్ జాన్సన్ తెలిపారు. ఉదయం-09 గంటల నుంచి మధ్యాహ్నం- 02 గంటల వరకు శిబిరం జరుగుతుందన్నారు. పండితవిల్లూరు గ్రామ ప్రజలు ఉచిత మెగా వైద్య శిబిరంలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# నిర్లక్ష్యపు వైద్యుని పై కఠిన చర్యలు తీసుకోండి

- మీకోసం లో ఎమ్మెల్యే చింతమనేని ఫిర్యాదు
- వేగివాడ ఘటనపై చెలించిన ఎమ్మెల్యే
- ధాన్యం బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలి



**ఏలూరు కలెక్టరేట్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రభాత వార్త** ఇద్దరు బాలురకు సంబందించి వారీ కాలుకు చేసిన శస్త్ర చికిత్సలో నిర్లక్ష్య వైఖరికి సంబంధించిన ఆసుపత్రి, డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి ని కోరారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) కార్యక్రమంలో పెదవేగి మండలం వేగివాడ గ్రామానికి చెందిన చెలమాల నాగరాజు తమ కుమారుడికి యాక్సిడెంట్ కాగా ఏలూరు,పతేబాద్ లోని ప్రముఖ ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో మోకాలుకు ఆపరేషన్ చేశారని,ఆస్పత్రి వర్గాలు నిర్లక్ష్య వైఖరి తో ఆపరేషన్ వైఫల్యంచెంది తమ కుమారుడు చాలా ఇబ్బంది పడుతున్నాడని, అలాగే పెదవేగి మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మాగంటి వెంకటేశ్వరరావు ఆరోగ్యశ్రీ ద్వారా అదే ఆస్పత్రి ద్వారా తమ కుమారుడికి కుడి మోకాలుకు చేసిన ఆపరేషన్ వైఫల్యం చెందడంతో తమ కుమారుని భవిష్యత్ పోయిందని, దీనికి కారణమైన ఆసుపత్రి డాక్టర్ పై చర్యలు తీసుకొని సంబంధిత డాక్టర్ నుండి నష్టపరిహారం ఇప్పించవలసిందిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) కార్యక్రమంలో ఫిర్యాదును అందజేయడానికి వచ్చిన బాధితులతో దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్, స్వయంగా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణికి వారి అర్జీలను అందజేసి ఏలూరులో వున్న ఆ ఆసుపత్రి డాక్టర్ చేసిన నిర్లక్ష్య ఆపరేషన్ కు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తో విచారణ చేసి నష్టపరిహారం అందజేసే చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు కోరారు. అలాగే జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రైతులకు ఇవ్వవలసిన పెండింగ్ సొమ్మును వెంటనే వారికి అందజేసేలాగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గోదావరి డెల్టాకు సంబంధించి చివరి ఆయకట్టు అయిన దెందులూరు నియోజకవర్గానికి సాగునీరు పూర్తిస్థాయిలో కాల్వల ద్వారా రావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను, జెసిని కోరారు. కార్యక్రమంలో డిఆర్ఓ డి. పుష్పమణి, డిఆర్డిఏ పిడి డా. ఆర్ విజయరాజు, డిప్యూటీ కలెక్టర్లు భాస్కరరావు, ముక్కంటి, సర్వశిక్షాభియాన్ ఎపిసి బి. సోమశేఖర్, ఏలూరు ఆర్డిఓ ఎన్ ఎస్ కె ఖాజావలి తదితరులు ఉన్నారు.

## ఇస్రో శాస్త్రవేత్తల కృషిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి!

భీమవరం జూన్ 24 ప్రభాతవార్త : ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగాలే కాదు అంతరిక్షంలో ఉన్న వ్యర్థాలను కూడా పర్యావరణానికి హాని జరగకుండా క్రిందకి దించే విధంగా రూపొందించిన పుష్పక్ ప్రపంచంలో ఇదే ప్రథమం కావటం భారత శాస్త్రవేత్తల దేశభక్తికిది తర్కానమని ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డా.ఎం జగపతి రాజు అన్నారు. ఇస్రో ఆధ్వర్యంలో( రీ యూజబుల్ లాంచ్ వెహికల్) పుష్పక్ విజయవంతంగా ప్రయోగించిన సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జనవిజ్ఞాన వేదిక , ఎన్ ఎస్ ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ప్రధానంగా ఇంజనీరింగ్ విద్యార్థులు ఇటువంటి ప్రయోగాలు పై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి భవిష్యత్తులో తాము కూడా శాస్త్ర సాంకేతిక రంగాలలో నైపుణ్యం సాధించే విధంగా లక్ష సాధన తో విజయాలు సాధించాలని ఆయన సూచించారు. శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకూడా రంగసాయి మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ ఎటువంటి ప్రయోగాలు జరిగిన ముందుగా విద్యార్థుల్లో స్ఫూర్తి కలగాలని విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య, సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ డాక్టర్ కె ఎం గణేష్ , శ్రీ విజ్ఞాన వేదిక కు చెందిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను అరెస్టు చేయాలంటూ మహిళలు నిరసన

చాట్రాయి, జూన్ 24, ప్రభాతవార్త : కేసు నమోదు చేసినప్పటికీ ముద్దాయిలు అరెస్టులో జాప్యం చేస్తున్నారంటూ చాట్రాయి పోలీస్ స్టేషన్ ఎదుట మహిళలు నిరసన తెలియజేశారు. వివరాల ప్రకారం చాట్రాయి మండలం చిత్తపూరు గ్రామంలో ఈనెల 4వ తారీఖున తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురుపై కేసు నమోదు చేయగా ఈ కేసులో ఐదుగురిని మాత్రమే అరెస్ట్ చేశారని మరో మహిళను వదిలేశారని వెంటనే అరెస్ట్ చేయాలంటూ మహిళలు పోలీస్ స్టేషన్ ఎదుట నినాదాలు చేశారు. కేసులో ఉన్న వారందరినీ అరెస్ట్ చేయాలన్నారు. దీనిపై స్పందించిన ఎస్సై స్వామి ఆ ముద్దాయిని కూడా అదుపులోకి తీసుకున్నామని మంగళవారం అరెస్ట్ చేస్తామని చెప్పడంతో మహిళలు వెనుతిరిగి వెళ్లారు.



# పెంట కాలువలను ప్రక్షాళిన చేయండి

- నీరు పారుదల లేక రైతుల అవస్థలు
- మురుగు కాలువలు పంట కాలువలు చిట్టడవిగా మారాయి
- కాలువలు పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్
- మొగల్తూరు పేరుపాలెం ప్రాంత కాలువలు పరిశీలన







నరసాపురం ...ప్రభాతవార్త : పంట కాలువలు పెంట కాలువలుగా మారాయి. మురుగు కాలువలు మహానరకాన్ని తలపిస్తున్నాయి. సాగుకు కాలువ నీరు అందడం లేదు. కారులో నీరు న్నా పంట బోధికి చేరదు. మురుగు కాలువలు అయితే చిట్టడిగా మారాయి. గత ప్రభుత్వం వీటిని పూర్తిగా వదిలివేసింది. నిధుల సమస్యతో కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. కాలువల మరమ్మతుపై ప్రస్తుత ప్రభుత్వం దృష్టి పెట్టి రైతును ఆదుకోవాలని చూస్తోంది. సాగునీటి కాలువల ప్రక్షాళన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అధికారులకు సూచించారు.సోమవారం మొగల్తూరు లోని లాకు ప్రాంతంలో ఉన్న ప్రధాన కాలువను, కేపీపాలెం సౌత్, కేపీ పాలెం నార్త్, పేరుపాలెం సౌత్ పేరుపాలెం నార్త్ గ్రామాలకు వెళ్ళు జంగల్ ఛానల్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శివారు ప్రాంతాలకు నీరు అందకపోవడంతో రైతుల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ఆయా కాల్వాలని వెంటనే ప్రక్షాళన చేసి పూర్తిస్థాయి నీరందేలా చర్యలు చేపట్టాలని అధికారులుకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాలువలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అత్యంత భయానకంగా ఉన్న కాలువలను వెంటనే మరమ్మతు చేయమని కోరారు.



## మద్ది ధర్మకర్తల మండలి రాజీనామా



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు సోమవారం తమ పదవులకు రాజీనామా చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, ఇతర ధర్మకర్తల మండలి సభ్యులు తమ పదవులకు రాజీనామా పత్రాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావుకు అందజేశారు. చైర్‌పర్సన్ సరిత విజయభాస్కర్‌రెడ్డితో పాటు ధర్మకర్తలు దండు వెంకటకృష్ణంరాజు, మల్నీడి మోహన్ కృష్ణ(బాబి), మానికల బ్రహ్మానందరావు, నూజివేటి ఏడుకొండలు, పరపతి భాగ్యలక్ష్మి, పాములపర్తి యువరాణి, బల్లే నాగలక్ష్మి, జెట్టి దుర్గమ్మ, ప్రత్యేక ఆహ్వానితులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి, కర్పూరం రవి రాజీనామాలు సమర్పించిన వారిలో ఉన్నారు. ధరన్మకర్తల మండలి ఈ ఏడాది జనవరి 26న రెండవ పర్యాయం పదవీ బాధ్యతలు స్వీకరించింది.

## దిలీప్‌కుమార్‌కు పరామర్శ



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** మండలంలోని శ్రీనివాసపురంలో ఇటీవల హార్ట్ ఆపరేషన్ చేయించుకున్న జొన్నకూటి దిలీప్‌కుమార్‌ను సోమవారం టీడీపీ సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు పరామర్శించారు. టీడీపీ నాయకుడు జొన్నకూటి శ్రీను కుమారుడైన దిలీప్‌కుమార్ ఉన్నత విద్యావంతుడు. ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ఆయనకు రూ.10వేలు ఆర్థిక సాయాన్ని లక్ష్మణరావు అందజేశారు. టీడీపీ గ్రామ కమిటి అధ్యక్షుడు పోల్నాటి సత్యనారాయణ కాలికి గాయం కావడంతో వారిని కూడా లక్ష్మణరావు పరామర్శించారు. వీరి వెంట పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

## మురుగు నీటితో దోమల బెడద



అత్తిలి - జూన్ 24( ప్రభాత వార్త ):అత్తిలి డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న అందే సత్యనారాయణ అపార్ట్మెంట్ వద్ద మురుగు నీటితో నిండి పోయిన ఖాళీ ప్రదేశం. దీంతో విపరీతమైన దుర్వాసన వస్తుందని స్థానికులు ఆందోళన. రాత్రి సమయాల్లో దోమలు తో కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని ప్రజలు వాపోయారు.పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నూజివీడులో ఉద్యాన శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి



**ప్రభాతవార్త, ఏలూరు సిటీ :** జిల్లాలోని రైతాంగ సమస్యలను పరిష్కరించి, అన్నదాతలను ఆదుకోవాలని కోరుతూ ఏపీ రైతు సంఘం జిల్లా కమిటి తరపున జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ లావణ్యవేణికి జిల్లా కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ నరసింహ, జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాస్ వినతి పత్రం సమర్పించారు. పలు సమస్యలను వారు వివరించారు. నూజివీడులో ఉద్యాన శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా ద్వారకాతిరుమల, దెందులూరు మండలాలకు సాగు నీరు అందించాలని, ఇజల్లాలో సాగునీటి ఆయకట్టు ఉన్న చెరువుల ఆక్రమణలను తొలగించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

# విద్యార్థుల ఉన్నతికి ప్రభుత్వం ఎన్నో పథకాలు

## ఉపయోగించుకుంటే ఉజ్వల భవిష్యత్తు - 16 వేల టీచర్ పోస్టులు భర్తీకి చర్యలు





ప్రభాతవార్త నరసాపురం :ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. సోమవారం నరసాపురం పట్టణం 7 వార్డు మున్సిపల్ గరల్స్ హై స్కూల్, మొగల్తూరు జిల్లా పరిషత్ హై స్కూలుల్లో విద్యార్థులకు ప్రభుత్వ విద్యా కానుకలను ఎమ్మెల్యే నాయకర్ పంపిణీ చేసి మాట్లాడారు. ఎంఈవో పుష్పరాజ్యం సభకు అధ్యక్షత వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె వెంకట రమణ, జడ్పీటిసి తిరుమాని బాపూజీ, కౌన్సిలర్ కోటిపల్లి సురేష్, సర్పంచ్ పడవల మేరీ దొండపాటి స్వాములు తదితరులు ఉన్నారు.

# అరుణాచల యాత్ర బస్సు సేవలను ప్రయాణికులు మెచ్చుకోలు.



అత్తిలి – జూన్ 24 ( ప్రభాత వార్త ):ఈ నెల 20 వ తేదిన తణుకు డిపో నుండి అరుణాచలం గిరిప్రదక్షిణ కు వెళ్లిన బస్ ఈరోజు తిరిగి వచ్చి నట్లు ఆర్టీసీ తణుకు డిపో మేనేజర్ సప్పాగిరిదర్ కుమార్ తెలిపారు. తక్కువ ఖర్చుతో సౌకర్యవంతమైన బస్సు లో శ్రీ కాళహస్తి, కాణిపాకం, శ్రీపురం, అరుణాచలం, కంచి క్షేత్రాలను దర్శించుకునే అవకాశం కల్పించిన ఏ పి ఎస్ ఆర్ టీ సి తణుకు డిపో వారికి భక్తులు కృతజ్ఞతలుతెలిపారు. .తక్కువ ఖర్చు తో సౌకర్యవంతమైన యాత్ర స్పెషల్ ఏర్పాటు చేసిన తణుకు డిపో మేనేజర్ ను యాత్రకు వెళ్ళివచ్చిన తణుకు అడ్వకేట్ కౌరు వెంకటేశ్వర రావు, వేల్పూరు కు చెందిన గృహిణి అడ్డా సూర్యలక్ష్మి తదితరులు అభినందనలు తెలిపారు. . డ్రైవర్ లు కూడా చాలా బాధ్యతాయుతం గా సర్వీస్ అందించారని అన్నారు.ప్రతి పౌర్ణమి కి అరుణాచలం బస్సు లు నడుపుతున్నట్లు, భక్తుల నుండి విశేష ఆదరణ వస్తున్నదని ఇప్పటి వరకు తణుకు పరిసర ప్రాంత భక్తులు చాలా మంది తణుకు డిపో బస్సు లలో వెళ్లి గిరిప్రదక్షిణ చేసుకున్నారని డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలిపారు. జులై 19వ తేదీన బయలుదేరే అరుణాచలం ప్రత్యేక బస్ కు రిజర్వేషన్ సదుపాయం మొదలైందని, సూపర్ లగ్జరీ కి 3 వేలు, ఛార్జి అని ఈ బస్ ఈ నెల 19వ తేది సాయంత్రం 5 గంటలకు తణుకు బస్సు స్టాండ్ నుండి బయలుదేరి 20వ తేదీన ఉదయం పంచ భూత లింగాలలో ఒకటి అయిన శ్రీకాళహస్తి వాయులింగం దర్శనం చేసుకుని, మధ్యాహ్నం కాణిపాకం శ్రీ విఘ్నేశ్వరస్వామి దర్శనం అనంతరం శ్రీపురం లోని స్వర్ణ దేవాలయం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం చేసుకున్న తర్వాత పౌర్ణమి రోజు అరుణాచలం చేరుకొని గిరిప్రదక్షిణ , పంచలింగక్షేత్రాలయ మైన అరుణాచలం అగ్నిలింగం దర్శనం తర్వాత కంచి చేరుకొని దర్శనాల అనంతరం 23 వ తేది ఉదయం తణుకు చేరుకుంటుందని డిఎం తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు , ప్రయాణికులు విని యోగించుకోవాలని, వివరములకు 9848284384, రిజర్వేషన్ కొరకు 9440419144 నెంబర్ లలో సంప్రదించాలని డిపోమేనేజర్ గిరిదర్ కుమార్ తెలిపారు.

# మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం



నరసాపురం.... ప్రభాతవార్త : నర్సాపురం పట్టణంలో కోవెల వీధి నందు సీతా శ్రీ మల్టీ స్పెషాలిటీ హస్పటల్ నూతన ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నా నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు. అచంట నియోజకవర్గ ఎమ్మెల్యే పీతాని సత్యన్నారాయణ నర్సాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాజీ మంత్రి జనసేన నాయకులు కొత్తపల్లి సుబ్బారాయుడు మరియు నర్సాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు మాజీ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు మామిడిశెట్టి సత్యన్నారాయణ కడలి మోహన్ కోరడ పాపారావు పాల రాంబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు పల్గొన్నారు

# చింతలపూడి ఆసుపత్రి ఫుల్ డిజైన్ ఇవ్వాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : చింతలపూడి నగర పంచాయతీలోని వంద పడకల ఆసుపత్రికి సంబంధించిన ఫుల్ డిజైన్‌ను జులై 8వ తేది నాటికి ఇవ్వాలని అధికారులను చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ఆదేశించారు. సోమవారం ఆయన చింతలపూడి వంద పడకల ఆసుపత్రి బ్లూ ప్రింట్‌ను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి గురించి, నిర్మాణం గురించి అధికారులతో ఆయన చర్చించారు. త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలన్నారు.

# అంబేద్కర్ విదేశీ విద్యా యోజన పథకం పై హర్షం



పెనుమంట్ర, జూన్–24, ప్రభాతవార్త: ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అంబేద్కర్ విదేశీ విద్యా యోజన పథకాన్ని కొనసాగించడంతో పాటు గత ప్రభుత్వంలో ఉన్న జగనన్న విదేశీ విద్య పేరు మార్చటం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళితులందరు పక్షాన అభినందిస్తున్నామని దళిత నేత సిర్రా బాలాజీ తెలిపారు. సోమవారం ఆయన ఆచంటలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత సమాజం తరపున శుభాభినందనలు తెలియజేస్తున్నామన్నారు. 2015లో ఏర్పడిన అంబేద్కర్ విదేశీ విద్యా యోజన పథకాన్ని రాష్ట్రాల పరిధిలో బలహీనవర్గాల చదువుకు షెడ్యూల్ క్యాస్ట్ నుండి విదేశీ విద్య చదువుకోవడానికి ఎంతగానో ఉపయోగపడిందన్నారు.

# కోడి పందాలదిబ్బకు త్రాగునీరు అందించండి,

## సిపిఎం డిమాండ్

పెనుమంట్ర, జూన్–24, ప్రభాతవార్త: పెనుగొండ గ్రామం కోడి పందాలదిబ్బ ప్రజలు సరైన త్రాగునీటి సౌకర్యం లేక అనేక ఇబ్బంది పడుతున్నారని సిపిఎం తెలిపింది. గత ప్రభుత్వం హయాంలో అప్పటి ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికల వరకు త్రాగునీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేవారని తెలిపింది. ఎన్నికలైన తర్వాత మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ దొరకు త్రాగునీటి సమస్య గురించి ఎన్నిసార్లు తెలిపిన నీళ్లు పంపిస్తానని అంటారే తప్ప ఈరోజు వరకు చుక్క నీరు అందజేసిన పరిస్థితి లేదని సిపిఎం విమర్శించింది. సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కోడిపందాలు దిబ్బ ప్రాంత ప్రజలు త్రాగునీరు సమస్య తక్షణం పరిష్కరించాలని, వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సంతకాలతో కూడిన వినతిపత్రం గ్రామ సచివాలయం–03 లో అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్ వెంకటేశ్వర్ రావు, మాదాసు నాగేశ్వరరావు షేక్ పాదుషా, గుడాల వాణి, జక్కం శెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం సొమ్ములు వెంటనే చెల్లించాలి



పోడూరు, జూన్–24, ప్రభాతవార్త: మండలంలోని కవిటం గ్రామానికి చెందిన రైతులు దాళ్వా ధాన్యం బిల్లులు వెంటనే చెల్లించాలని సోమవారం పోడూరు తాసిల్దార్ బి వి వి మురళీకృష్ణ కు వినతిపత్రం అందజేశారు. దాళ్వా పంట ధాన్యం అమ్మి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా ఇంకా సొమ్ము అందకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు. సార్వా సాగు దమ్ములకు, నారు మడులకు పెట్టుబడులకు చేతిలో చిల్లిగవ్వ లేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రస్తుత సార్వా సీజన్ కు సంబంధించి నీటి ఎద్దడి ఎక్కువగా ఉండటంతో నారుమడులు వేయడం ఆలస్యం అవుతుందని రైతులు తాసిల్దార్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. కవిటం లాకులు వద్ద 5 అడుగుల నీటిమట్టం ఉంటే గ్రామంలోని పంట కాలువలకు, పంట బోదెలకు నీరు పొదుస్తుందని కానీ కవిటం లాకుల వద్ద 3.3 అడుగులు మాత్రమే నీటిమట్టం ఉండడంతో గ్రామంలోని పంట బోదేలకు నీళ్లు రావడంలేదని రైతులు తాసిల్దార్ కు వివరించారు. నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, ధాన్యం బిల్లుల సమస్యను కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తాసిల్దార్ మురళీకృష్ణ రైతులకు హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతులు మండ వెంకటరెడ్డి, మేడపాటి రఘురామారెడ్డి , మేడపాటి కుమార్ రెడ్డి, మేడపాటి గంగిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆరు లైన్ల జాతీయ రహదారిలో సమస్యలు అధిగమించాలి

# ఎమ్మెల్యే చింతమనేని తో సమీక్ష

## ఆదేశాలు జారీ చేసిన జెసి లావణ్య వేణి

ఏలూరు కలెక్టరేట్.. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రభాతవార్త : ఆరు లైన్ల జాతీయ రహదారి నిర్మాణంలో దెందులూరు నియోజకవర్గంలో గుర్తించిన సమస్యలపై జులై, 10వ తేదీ లోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ తో కలిసి సోమవారం సాయంత్రం జాతీయ రహదారి, రోడ్లు,భవనాలు, రెవిన్యూ శాఖల అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ లావణ్యవేణి మాట్లాడుతూ జాతీయ రహదారి–16 లో హనుమాన్ జంక్షన్ నుండి గుండుగొలను వరకు దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పెదపాడు, పెదవేగి, దెందులూరు మండలంలోని కొన్ని ప్రదేశాలలో నిబంధనల మేరకు సర్వీస్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం వంటి పనులు సక్రమముగా జరగని కారణంగాను, రహదారిలో కొన్ని ప్రాంతాలలో ఎత్తుపల్లాలు ఉండడంవల్ల ఆయా ప్రదేశాలలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని, డ్రైన్లు, కల్వర్టులు సక్రమంగా నిర్మించని కారణంగా సాగునీరు, వర్షపు నీరు ప్రవాహానికి సమస్య ఏర్పాటుదుతున్నదన్నారు. ఇటువంటి వాటిని 16 అంశాలు తెలియజేసారని, వాటిని సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని దెందులూరు శాసనసభ్యులు తెలియజేశారన్నారు. దెందులూరు శాసనసభ్యులు తెలిపిన సమస్యలపై జులై, 10 వ తేదీలోగా చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని జేసీ జాతీయ రహదారి, రోడ్లు,భవనాలు, రెవిన్యూ శాఖల అధికారులను జేసీ ఆదేశించారు. చర్యలు తీసుకునే ముందు తర్వాత వివరాలు తెలియజేస్తూ ఫోటోల ద్వారా నివేదిక సమర్పించాలని జేసీ అధికారులను ఆదేశించారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ రహదారి–16 లో 6 లైన్ల రహదారి నిర్మాణంలో దెందులూరు నియోజకవర్గంలో అవసరమైన ప్రదేశాలలో బ్రిడ్జి లు, అండర్ పాస్ లు, సర్వీస్ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు నిర్మాణం వంటి పనులు రహదారి నిర్మాణ డిజైన్ లో జాతీయ రహదారి సంస్థ అధికారులు నిర్లక్ష్యంతో పొందుపరచని కారణంగా, కొన్ని ప్రాంతాలలో రోడ్లు ఎత్తుపల్లాలు, కుంగిపోవడం వంటి వాటివల్ల ప్రమాదాలతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. జాతీయ రహదారిలో దెందులూరు నియోజకవర్గ పరిధిలో తాను తెలియజేసిన 16 ప్రదేశాలలో సమస్యలను అధికారులతో తాను కలిసి పరిశీలించనున్నారు. జాతీయ రహదారి నిర్వహణలో భాగంగా ప్రతీ నెల 24 లక్షల రూపాయల మేర ప్రభుత్వం సంబంధిత కాంట్రాక్టు సంస్థకు చెల్లిస్తుందని, నిర్వహణ పనులలో కనీసం రహదారి మధ్యలో మొక్కల పెంపకం, వాటి నిర్వహణ, రోడ్ల మరమ్మతులు చేపట్టి చేయవలసి ఉన్నప్పటికీ చేయకపోవడం, జాతీయ రహదారి నిర్వహణకు నిమిత్తం ఉండవలసిన వాటర్ టాంకర్, జేసీబి, వంటివి నిబంధనల మేరకు పలు పరికరాలు ఉండాలని, అటువంటి ఏమీ లేక నిర్వహణ చేయడం లేదన్నారు. వీటిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను కోరారు. సమావేశంలో ఆర్ అండ్ బి సూపెరింటెండింగ్ ఇంజనీర్ జాన్ మోషే, ఆర్డీఓ ఎన్.ఎస్.కె.ఖాజావలి, జాతీయ రహదారి సంస్థ అధికారులు, సిబ్బంది, రెవిన్యూ, ఆర్ అండ్ బి సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీనివాసపురంలో విద్యార్థులకు కిట్స్ పంపిణీ



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఇస్తున్న సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకుని విద్యావంతులు కావాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు అన్నారు. మండలంలోని శ్రీనివాసపురంలో ఉన్న జెడ్పీ ఉన్నత పాఠశాల, ఎంపీపీ పాఠశాలలోని విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు, బుక్స్, బ్యాగ్‌లుపంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో డాక్టర్ శేషు పాల్గొన్నారు.

# సీతారామరాజు 127వ జయంతి వేడుక



**ప్రభాతవార్త, ఏలూరు సిటీ :** అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా జులై 4వ తేదిన ఏలూరు పరిసరాల్లో 127 చోట్ల, 127 సంఘాలు సంస్థలు కలిసి సభలు జరపాలని నిర్ణయించారు. స్థానిక యుటీఎఫ్ జిల్లా కార్యాలయంలో వివిధ సంఘాలు, సంస్థల ప్రతినిధుల సమావేశానికి ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు స్వాగతం పలికారు. సమావేశానికి ఆలపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ అల్లూరి మృతి చెంది వందేళ్ళు పైబడినా ఆయన జీవిత పోరాట పటిమ ఆదర్శప్రాయమన్నారు. గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితం గురించి లఘునాటికలు ఎవరైనా ప్రదర్శన, వీడియోలు ఈ నెల 30న సాయంత్రం వరకు పి.రవికిషోర్ 9848215477 లేదా 6303713878, డిగణేష్ 9394551636లలో ఏదో ఒక వాట్సాప్ నెంబర్‌కు పంపించాలన్నారు. నాల్గవ తేదిన ఏలూరు కోటదిబ్బలో ఉన్న చాంబర్ ఆఫ్ కామర్స్ సీతారామకళ్యాణ మండపంలో జరిగే సభలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. బోస్ జాతీయ అధ్యక్షుడు దేవరకొండ వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

# నూతన ప్రభుత్వం వచ్చినా బోర్డు మార్చరా...?




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికలు జరిగి రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడినా, జంగారెడ్డిగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయ అధికారులకు, సిబ్బందికి పాత ప్రభుత్వంలోని సీఎం, ఎం.పీ, ఎమ్మెల్యేలకే ప్రాధాన్యతనిస్తారన్న ఆరోపణలకు నిదర్శనంగా ఈ స్వాగతం బోర్డు దర్శనమిస్తోంది. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి మెయిన్ రోడ్డు నుంచి వెళ్ళే రోడ్డులో స్వాగతం బోర్డును అధికారులు ఏర్పాటు చేశారు. రాష్ట్రానికి నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఏలూరు ఎం.పీగా పుట్టా మహేష్ కుమార్ యాదవ్, చింతలపూడి ఎమ్మెల్యేగా సొంగా రోషన్‌కుమార్‌లు విజయం సాధించి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ స్వాగతం బోర్డులో సోమవారం సాయంత్రం 6.30 గంటల వరకు చిత్రపటాలను మార్చకుండా అదే విధంగా ఉంచడంపై పలువురు అధికారులను విమర్శిస్తున్నారు. పూర్వపు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, మాజీ ఎం.పీ కోటగిరి శ్రీధర్, చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా చిత్రపటాలను ఉంచారు. బహుశా జిల్లా అధికారులు, రాష్ట్ర అధికారులు కాని ఆదేశాలు జారీ చేసే వరకు పూర్వపు సీఎం, ఎం.పీ, ఎమ్మెల్యేల చిత్రపటాలతో స్వాగతం బోర్డును ఉంచుతారేమో ! మంగళవారం చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ జంగారెడ్డిగూడెం పర్యటనకు వస్తున్నారు. వారి దృష్టికి టీడీపీ నాయకులు కొందరు ఈ బోర్డు గురించి తెలియపర్చనున్నారని ప్రభాతవార్తకు తెలిసింది. ఈ బోర్డు ఎప్పటికి మారేనో...?

# మావుళ్ళమ్మకు బంగారం



భీమవరం జూన్ 24 ప్రభాతవార్త : మావుళ్ళమ్మ అమ్మవారికి నెల్లూరు కి చెందిన పి. వంశీకృష్ణ రమ 6 గ్రాముల బంగారం విరాళంగాఇచ్చారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు కొప్పేశ్వరరావు వీరికి పూజలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

# గోడ ప్రతులను ఆవిష్కరించిన డి ఆర్ ఓ. ఉదయభాస్కర్



భీమవరం జూన్ 24 ప్రభాతవార్త :అతిసార వ్యాధి నిర్మూలన సూచనల గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు.సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు చేతుల మీదుగా అతిసార వ్యాధి నిర్మూలన అవగాహన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అతిసార వ్యాధి, డెంగ్యూ, తదితర అంటువ్యాధులు ప్రబల కుండా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది విస్తృతంగా గ్రామాల్లో వార్డులలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జూలై 01 తేదీ నుండి ఆగస్టు 31 వరకు డయేరియా నియంత్రణపై ప్రచార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు భాగస్వామ్యం తీసుకుని విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టి, ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించవలసిన బాధ్యత మనపై ఉందని జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి మహేశ్వర రావు, డి సి హెచ్ ఎస్ డా.పి.సూర్యనారాయణ, జిల్లా అభివృద్ధి అధికారి కె.సి.హెచ్ అప్పారావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఆర్.విక్టర్, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డా.డి దేవ సుధాలక్ష్మి, జిల్లా వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో కష్టాలు .. బాధలు పడుతూనే ఈ స్థాయికి వచ్చా

- నా నిజాయితినే నా విజయ రహస్యం
- కంచుకోటాలు అనేవి శాశ్వతం కాదు .. ప్రజలు తెలివైన వాళ్ళే
- ప్రజల్లో చాలా మార్పు వచ్చింది .. ముఖా ముఖిలో కేకే సర్వే సిఈవో కిరణ్ కొండేటి



భీమవరం జూన్ 24 ప్రభాతవార్త : సర్వే చేసేటప్పుడు ఎన్నో కష్టాలు .. బాధలు పడుతూనే ఉన్నానని, నా భార్య ఏడుపు .. అప్పుల వాళ్ళు తలుపు చప్పుళ్ళతోనే గడిపిన రోజులు కూడా ఉన్నాయని, ఆ స్థాయి నుంచి నేడు ఎంతో ఉన్నతస్థాయికి వచ్చానని కేకే సర్వే సంస్థ సిఈవో కిరణ్ కొండేటి అన్నారు. స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో కొప్పినిడి బాబీ, కొండేటి శ్రీను, కిరణ్ చక్రవర్తి, సంకు మావుళ్ళు, రాపర్తి మల్లిఖార్జున్ రావు ఆధ్వర్యంలో ముఖా ముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. నా నిజాయితినే నా సర్వేల విజయ రహస్యమని, 7 ఏళ్లపాటు ఈ సర్వే చేయడం మొదలు పెట్టానని, మా టీమ్ తో చేసిన సర్వే తప్పు కాలేదన్నారు. ఎంతో మంది ఎన్నో డబ్బుల ఆఫర్స్, ఎన్నో బెదిరింపులు కూడా వచ్చాయని, మాలో ఉన్న శక్తి మమల్ని నడిపిస్తుందన్నారు. కంచుకోటాలు అనేవి శాశ్వతం కాదని, ఎప్పటికైనా బీటలు కూడా రావచ్చు అని, ప్రజల్లో చాలా మార్పు వచ్చిందన్నారు. అనకాపల్లి అయిన అమెరికా అయిన జనం తెలివైన వాళ్ళేనని, వాళ్ళు ఎవరికీ వెయ్యాలి అనుకుంటేనే వాళ్ళకే ఓటు వేస్తారని, అన్ని పథకాలు అంతకన్నా ఏమి ఇచ్చిన ప్రజలు తీసుకుంటారని అన్నారు. ఏ పార్టీతోను కలవనని, టీడీపి సుపర్ 6 అనే పథకాలు లేకపోయినా 150 సీట్లు వస్తాయని ఆయన అన్నారు. అనంతరం కేకే ను సత్కరించారు.

# పారిశుద్ధ్యం నిర్మూలనపై ప్రత్యేక దృష్టి...

## సర్పంచ్ శాంతి కుమారి వెల్లడి



ఉండి. జూన్24 ప్రభాతవార్త : పాములపర్రు గ్రామంలో పారిశుధ్య నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టామని గ్రామ సర్పంచ్ కేసన శాంతి కుమారి వెల్లడించారు. రోడ్లకు ఇరువైపుల పెరిగిపోయిన మట్టి ,చెత్తాచెదారం, పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమానికి సోమవారం శ్రీకారం చుట్టారు. డ్రైనేజీ లోని సిల్ టు తొలగించి, బ్లీచింగ్ సలించే కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ గ్రామంలో వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని ఎటువంటి అంటూ వ్యాధులు అతిసార వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం నిర్మూలనపై ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామంలో తొలగించిన మట్టి పిచ్చి మొక్కలు చెత్తాచెదారాలను ట్రాక్టర్ పై డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నామన్నారు. దోమలు ఈగలు ప్రబలకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పాటిస్తున్నామన్నారు. మంచి నీటిని క్లోరినేషన్ చేసి నిరంతరం సరఫరా చేస్తున్నామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరానికి పాటుపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బలుసులరావు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు కేసన యాదగిరి ,ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, గుమస్తా ప్రసాదు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## విద్యావంతులై గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** ప్రతీ ఏడాది ప్రతీ ఆడబిడ్డ, తల్లికి వందనం పథకంలో రూ.15వేలు వేస్తారని, అందరూ మంచి చదువులు చదివి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని టీడీపీ సీనియర్ నాయకుడు కొడవటి సత్తిరాజు అన్నారు. మండలంలోని తాడువాయి జిల్లా పరిషత్ హైస్కూలు, చల్లావారిగూడెం ఎంపీపీ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు కిట్లు, బ్యాగులు పంపిణీ చేశారు. టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కనికళ్ళ శ్రీను, ఉప సర్పంచ్ కొడవటి వెంకటేశ్వరరావు, ఎస్ఎస్.ఇస్మాయిల్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదేశాల మేరకు నిలిచిన వేలం .

కొయ్యలగూడెం ప్రభాతవార్త జూన్ 24 : కొయ్యలగూడెం మండలం పరింపూడి గ్రామపంచాయతీ వారపు సంత, రోజువారి మార్కెట్ పన్ను వసూలు వేలంపాటను వాయిదా వేయడం జరిగింది. పరింపూడి పంచాయతీ పరిధి కొయ్యలగూడెం పట్టణంలో పంచాయతీ ద్వారా ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల ఒకటవ తేదీ నుండి మరలా సంవత్సరం మార్చ్ 31వ తేదీ వరకు నిర్వహించే వేలం పాటను, ఈ సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలు జరిగిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మూడు నెలల పాటు వేలంపాట ముందుకు సాగింది. ఎన్నికల కోడ్ ముగియడంతో పంచాయతీ వారు వేలంపాట నిర్వహించడానికి గ్రామంలో వారం రోజులు దండోరా వేయించి. సోమవారం నాలుగు గంటలకు పన్ను వసూలు వేలంపాటను నిర్వహించారు. ఆసీలు పాడడానికి 20 మంది వరకు పంచాయతీ కార్యాలయానికి చేరుకుని పాటదారులు ఒక్కొక్కరు ఒక్కొక్క లక్ష చొప్పున డిపాజిట్ కట్టి పాట నిర్వహిస్తూ ఉండగా కొంతమంది వ్యక్తులు 2019 –2020 వరకు పాత బకాయిలు వసూలు చేసి పాట నిర్వహించాలని ఆందోళన చేయడంతో ,విషయాన్ని జనసేన పార్టీ నాయకులు పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు తెలియజేయగా పంచాయతీ కార్యదర్శి కి చారవాణి ద్వారా వేలం పాటను నిలిపివేయాలని తెలపడంతో శాసనసభ్యుల ఆదేశాలు ప్రకారం వేలం పాటను నిలిపివేశామని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు తెలిపారు. వేలం పాట పాడుకోవడానికి వచ్చిన కొంత మంది వివిధ పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు దూషించుకున్నారు.

## ప్రభుత్వ సహాన్ని సద్వినియోగం చేసుకోండి.



అత్తిలి – జూన్ 24( ప్రభాత వార్త): ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని మండల తెలుగు దేశం ప్రధాన కార్యదర్శి అల్లి సత్యనారాయణ కోరారు. అత్తిలి రామన్నపేటలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్య కిట్లను అందచేశారు. మండల జనసేన అధ్యక్షుడు దాసం ప్రసాద్ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కార్యక్రమం లో దాసరి నాగరాజు , వెంకటేశ్వరరావు , రాంపండు సురేష్ , ప్రధానోపాధ్యాయిని కె ఏ అన్నపూర్ణ , ఆకుల భాస్కరరావు , మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## రద్దయిన రైళ్ల స్థానంలో ప్రత్యామ్నాయ రైళ్ళను వేయాలి.

### - ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ప్రజా సంఘాల సమావేశం



భీమవరం జూన్ 24 ప్రభాతవార్త :తాత్కాలికంగా రద్దు చేసిన రైళ్ల స్థానంలో ప్రత్యామ్నాయ రైళ్ళను వేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించి కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మకు ప్యాక్స్ ద్వారా వినతిపత్రాన్ని అందించాలని తీర్మానించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కాగిత వెంకట రమణ, బిల్డర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గన్నాబత్తుల శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సినియర నాయకులు కంతేటి వెంకటరాజు, ప్రజా సంఘాల నాయకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రస్తుతం మన ప్రాంతాలకు ఉన్న రైళ్ల సరిపోక సతమతమవుతున్నామని, రైల్వే ట్రాక్స్ నిర్మాణంలో రైళ్ల మళ్లింపుతో రద్దు చేయడం ద్వారా నరసాపురం – రాజమండ్రి – నిడదవోలు – విజయవాడలకు వెళ్లివారికి ఇబ్బంది కరమని, వేరే ప్రత్యామ్నాయ మార్గాలను చూపాలని అన్నారు. సామాన్య ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించాలని, ఇదే విషయంపై కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు ఫాక్స్ ద్వారా వినతి పత్రాన్ని అందిస్తున్నామని, సహకరించాలని కోరుతున్నామని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవి రమణ, ప్యాడి అండ్ రైస్ మర్చంట్ అసోసియేషన్ కార్యదర్శి పరుచూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ ఈ విషయంపై స్పందించి సహకారం అందించాలని అన్నారు. యూత్ హాస్టల్స్ జిల్లా చైర్మన్ మాట్లపూడి సత్యనారయణ, అరసవల్లి సుబ్రమణ్యం, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నందమూరి రాజేష్, పట్టణ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, బార్ అసోసియేషన్ సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు లు ఈ విషయంపై రైల్వే అధికారులను కూడా కలుస్తామని అన్నారు. కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి ఎస్ కే చాన్ భాషా, కొండ్రు శ్రీనివాస్, మానవతా సేవా సంస్థ కారుమూరి నరసింహామూర్తి, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం డయేరియా పై అప్రమత్తంగా ఉండాలి: వైద్యాధికారి షరాబు సునీల్



కాళ్ల, జూన్ 24 (ప్రభాతవార్త) : వర్షాకాలం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా డయేరియా కేసులు విజృంభిస్తున్న కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి సరాబు సునీల్ అన్నారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులతో డయేరియా కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి తహసిల్దార్ ఎస్.శ్రీదేవి అధ్యక్షత వహించారు. సమావేశంలో వైద్యాధికారి మాట్లాడుతూ డయేరియా కేసులు ఏ గ్రామంలోనైనా,ఎక్కడైనా ఉన్నట్లయితే తమ సిబ్బందికి గాని, తనకు గాని తెలియజేయాలన్నారు. వెంటనే వైద్య సేవలందించి డయేరియా ప్రబలకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఓ.హెచ్.ఎస్.ఆర్. శుభ్రపరచాలన్నారు. పైపులైన్లు లీకేజీలు ఉండకుండా చూడాలన్నారు. ప్రతిరోజు క్లోరినేషన్ చేసిన నీటిని ప్రజలకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో. జీ.స్వాతి, ఏ.వో.ప్రభాకర్, ఈ.ఓ.పి.ఆర్డి. ఎం.వి భాస్కరరావు, ఆర్.డబ్ల్యూ.ఎస్.ఏ.ఈ. శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏ.ఈ. రమేష్, వ్యవసాయ శాఖ అధికారి ఏ.జయ వాసుకి, ఇందిరా ప్రియదర్శిని, హెల్త్ సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


## ఏలూరు ఎం.పీ మహేష్ యాదవ్ ప్రమాణ స్వీకారం



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** ఏలూరు ఎం.పీ పుట్టా మహేష్ యాదవ్ సోమవారం పార్లమెంట్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఏలూరు ఎం.పీ స్థానం నుంచి మహేష్ యాదవ్ అత్యధిక మెజార్టీతో ఉమ్మడి అభ్యర్థిగా విజయం సాధించారు. ఎంపీ మహేష్ యాదవ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## చిత్తపూరు – బూరుగు గూడెం మోక్షం కలగనుందా!

### - డబల్ రోడ్డు వేసేందుకు ప్రతిపాదనలు - సిఫార్సు చేసిన మంత్రి పార్థసారథి





చాట్రాయి, జూన్ 24, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చిత్తపూరు బూరుగూడెం గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రోడ్డుకు మోక్షం కలగనుంది. ఈ రోడ్డును డబల్ రోడ్డుగా విస్తరింప చేసేందుకు తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మందపాటి బసవారెడ్డి ఈ మేరకు మంత్రి కొలుసు పార్థసారథిని కోరగా సానుకూలంగా స్పందించడంతోపాటు ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ కు అంచనాలు తయారు చేయాల్సిందిగా లేఖ రాశారు. డబల్ రోడ్డు గా నిర్మాణం చేయడానికి 10 కిలోమీటర్లకు గాను సుమారు 17 కోట్లు ఖర్చు అవుతుందని మంత్రి సారధి సిఫార్సు లేఖలో రాశారు. ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ను మందపాటి కలిసి లేఖను అందజేశారు. ఎన్నో ఏళ్ల నుండి ఈ రోడ్డు డబల్ రోడ్డు గా మార్చాలని ఈ ప్రాంత ప్రజానీకం కోరుతున్నప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. గత ప్రభుత్వ హయాంలో అంచనాలు తయారు చేస్తున్నట్లు అధికారులు హడావుడి చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గత ఎన్నికల సమయంలో ఈ రోడ్డు పరిస్థితిని పార్థసారథికి వివరించగా అధికారంలోకి రాగానే డబల్ రోడ్డు చేస్తామని హామీ ఇచ్చారు. హామీని నిలబెట్టుకునే దిశగా మంత్రి సారథి అడుగులు వేస్తున్నారు. వెనుకబడిన చాట్రాయి మండలం పై ప్రత్యేక దృష్టి పెడతామనిఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకునేందుకు మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. అంచనాలు తయారవుగానే అడ్మినిస్ట్రేటివ్ కోసం పంపుతామని మంత్రి చెప్పినట్లు మందపాటి చెప్పారు. ఏదేమైనా ఈ రోడ్డుకు మోక్షం కలుగుతుందనే వార్త వెలుగులోకి రావడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు జంగారెడ్డిగూడెంలో ఎమ్మెల్యే పర్యటన



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ జంగారెడ్డిగూడెం పట్టణంలో మంగళవారం పర్యటించనున్నారని టీడీపీ పట్టణాధ్యక్షుడు రావూరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము మీడియాకు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు కిట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని, మధ్యాహ్నం నుంచి క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు.

## ఆర్డీవో కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆర్డీవో అద్దయ్య ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. డివిజన్‌లోని పలువురు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తులు అందజేశారు. పలువురు డివిజన్ అధికారులు పాల్గొన్నారు.


**DEBTS RECOVERY TRIBUNAL**
**VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No. OA/1125/2023**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunals (Procedure) Rule, 1993**

**SBI (SARB) Represent by it's Chief Manager**
**VS**
**Smt. Gopisetti Nirmala & another**

To
**D2: Tumu Nagalakshmi,** W/o. Kesava Srinivasa, D.No.26-7-1, Rayalam Mandal Apartments, Balusumudi, Bhimavaram, Sivaraopeta, WG - 534202.

**SUMMONS TO DEFENDANTS BY PAPER PUBLICATION**

WHEREAS, **OA/1125/2023** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **28/06/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.36,48,658.60/-** (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **28-06-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 20th June, 2024**

**Sd/- Signature of the Officer**
**Authorized to issue summons**



**DEBTS RECOVERY TRIBUNAL**
**VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No. OA/1088/2023**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunals (Procedure) Rule, 1993**

**SBI (SARB) Represent by it's Chief Manager**
**VS**
**Sri Challa Venkateswarlu & another**

To
**D2: Koppula Rambabu,** S/o. Naganna, D.No.19-27-9/2, Reddy Colony, Bhimavaram, WG - 534201.

**SUMMONS TO DEFENDANTS BY PAPER PUBLICATION**

WHEREAS, **OA/1088/2023** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **18/07/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.30,82,369.68/-** (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **18-07-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 20th June, 2024**

**Sd/- Signature of the Officer**
**Authorized to issue summons**


## ప్రజాఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి -డి ఆర్ ఓ



భీమవరం జూన్ 24 ప్రభాతవార్త :నూతన ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజా ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు జిల్లా అధికారులకు సూచించారు సోమవారం స్థానిక కలెక్టరేటు సమావేశ మందిరము నందు నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వహిస్తున్న తొలి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు, కె.ఆర్.ఆర్.సి డిప్యూటీ కలెక్టరు బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావుతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందిన ఫిర్యాదులను అత్యంత జాగ్రత్తగా పరిష్కరించాలన్నారు. ఫిర్యాదును ముందుగా క్షుణ్ణంగా చదివి ఖచ్చితమైన పరిష్కారాన్ని వేగవంతంగా చూపాలన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, స్వంత సమస్యలా భావించినప్పుడే అది సాధ్యం అన్నారు. ఎప్పటికప్పుడు పెండింగు లేకుండా సమస్యలను పరిష్కరించడంతో పాటు అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు తెలిపారు. ఈరోజు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో 86 ఫిర్యాదులను ప్రజల నుండి స్వీకరించడం జరిగింది. అడ్డగర్ల వేంకటేశ్వర రావు ఇరగవరం మండలం తూర్పు విప్పర్రు గ్రామ నివాసి. నా కుమారుడు అడ్డగర్ల సంజీవ్ వ్యవసాయ భూమి అనుకుని ఉన్న పంట బోదే గట్టున ఏడు సంవత్సరాలు నుండి కొబ్బరి,ఇతర మొక్కలు పెంచుకుంటున్నాడు. కొంతమంది వ్యక్తులు వాటిని తొలగించినారు. వారిపై చర్యలు తీసుకుని, మొక్కలు పెంచుకునుటకు అనుమతి మంజూరు చేయవలసిందిగా కోరియున్నారు. మోకా పార్వతి భీమవరం మండలం దెయ్యాలతిప్ప గ్రామ గ్రామ నివాసి. నాకు ప్రమాదవశాత్తు చెయ్యి విరిగింది. నిరుపేద కుటుంబం నాకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేసినా కుటుంబానీకి న్యాయం చేయాలని కోరారు. పి. వెంకటసత్య గోపాల కృష్ణంరాజు ఉండి మండలం యండగండి గ్రామ నివాసి. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా నా ధాన్యం సొమ్మును ఇప్పించవలసిందిగా కోరినారు. వీరవల్లి సాయిరామ్ ఉండి మండలం ఎన్ఆర్ పి అగ్రహారం గ్రామ నివాసి. నా పంట భూమి ఆన్లైన్ లో వేరే వారి పాస్ బుక్కు చూపెడుతుంది. సరి చేయగలరని కోరారు. వంగూరి ధనరాజు పెంటపాడు మండలం రావిపాడు గ్రామ నివాసి. నాకు 82 సెంట్లు వ్యవసాయ భూమి కలదు. నిరుపేద కుటుంబం. ప్రక్కరైతులు రొయ్యలు చెర్వులు తవ్వి ఉప్పునీరు పెట్టుట వలన మా పంట భూమి నాశనం అవుతున్నది. మిగతా రైతులు పరిస్థితి కూడా ఇదే. విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కె.సి.హెచ్. అప్పారావు, కెఆర్ సి డిప్యూటీ కలెక్టరు బి. శివనారాయణ రెడ్డి, జిల్లా వివిధ శాఖల అధికారులు, వయోవృద్ధుల అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

ఇందు మూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ కొప్పుల శేషవేణి గారి తాలూక మల్కిపురం మండలం,మల్కిపురం గ్రామ పంచాయితీ ఏరియా, మల్కిపురం ఎన్ఆర్ఓలో చేరిన లింకు డాక్యుమెంట్ నెం.2043/1995 క్రయ దస్తావేజు పొందినారు నా క్లైయింట్ కుమారుడైన కొప్పుల రవితేజ వ్యాపార పెట్టుబడి నిమిత్తం అవసరమై వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నరసాపురం బ్రాంచ్ నందు ఋణముకై తనఖా చేయాల్సి వున్నది సదరాస్థికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ ఒరిజనల్ దస్తావేజు నెం. 2043/1995 డాక్యుమెంట్ జిరాక్స్ కాపీ తీసుకొని వెల్తుండగా దస్తావేజు కవర్ పోయినది ఎంతగా వెతికినా దొరకలేదు ఒరిజనల్ డాక్యుమెంట్ కనుగొనబడిన యడల దొరికిన వారు ఈ దిగున చిరునామాకు ఇవ్వవల్సిందిగా కోరుచున్నాను.

ఇట్లు
మిరియాల కొండలరావు,
సెల్. 9848655345,
అడ్వకేట్
నరసాపురం.


## మహిళపై దాడి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని మంగిశెట్టిగూడెంకు చెందిన కనకదుర్గ అనే మహిళ దాడిలో తీవ్రంగా గాయపడింది. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కనకదుర్గమను సీఐ రాజేష్ పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. కనకదుర్గను అదే గ్రామానికి చెందిన నల్లగోపు చిరంజీవి భార్యతో కలిసి దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. దాడికి గురైన కనకదుర్గకు న్యాయం చేస్తానని సీఐ రాజేష్ తెలిపారు.

## వడ్ల డబ్బులు కోసం వడగాల్పులో ధర్నా




ప్రభాతవార్త నరసాపురం : ధాన్యం డబ్బులు వెంటనే ఇవ్వాలని కౌలురైతుల ధర్నా ధాన్యం డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నరసాపురం సబ్ కలెక్టరేట్ ఎదుట ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం,రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు మాట్లాడుతూ జిల్లాలో దాళ్వాపంట ధాన్యం మాసూలై రైతులు ధాన్యం అమ్మి రెండు నెలలు గడుస్తుందన్నారు. సారవ సాగు ముందుకు వచ్చి పెట్టుబడికి డబ్బులేక రైతాంగం ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారులు రైతులకు దాన్యం డబ్బులు ఇంతవరక ఇవ్వకపోవడం దారుణమన్నారు. జిల్లాలో పంటలు పండించేది కౌలురైతులు, పేద రైతులు మాత్రమేనని వీరంతా పెట్టబడి నిమిత్తం లక్షలాది రూపాయలు ప్రైవేటు అప్పులు తెచ్చి పంటకు పెట్టుబడి పెడుతున్నారన్నారు. ప్రభుత్వం నెలలు తరబడి ధాన్యం డబ్బులు ఇవ్వకపోవడంతో తెచ్చిన అప్పులకు అధిక వడ్డీలు కట్టి తీవ్రంగా నష్టపోతున్నారని. దీనికి తోడు వరికోత మిషన్, కూలీలు, బరకాలు, ధాన్యం ఎగుమతి వంటి ఖర్చులు ఉండటంతో పాటు, సారవ సాగు ముందుకు రావడంతో రైతాంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాలో దాదాపు 70 వేల మంది రైతులకు 1000/– కోట్ల రూపాయలు వస్తాయన్నారు. నరసాపురం మండలంలో ఐదు వేలమంది పైబడి 47 కోట్ల రూపాయలు వస్తాయని తక్షణం సమస్యను పైఅధికారులతో మాట్లాడాలని నరసాపురం ఆర్డీవో అంబరీష్ దృష్టికి తీసుకెళ్లారు. ఆర్డీవో జిల్లా జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి వారం రోజుల్లో ధాన్యం డబ్బులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రైతు,కౌలురైతుల సంఘం నాయకులు కటకంశెట్టి మాణిక్యాలరావు, కవురు శ్రీనివాసు,పిల్లి కామేశ్వరరావు, గుత్తుల శ్రీరామచంద్రుడు, జల్లి రామ్మోహనరావు,కటకంశెట్టి గురవయ్యానాయుడు,దిడ్ల నరేష,చల్లబోయిన పాండురంగా,నెక్కంటి శ్రీనివాస్, భారతాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఆటు పోటుల మధ్య ముగిసిన మామిడి మార్కెట్




చాట్రాయి, జూన్24, ప్రభాతవార్త : అటు పోటుల మధ్య మామిడి మార్కెట్ ముగిసింది. వాతావరణం అనుకూలించపోవటంతో ఈ ప్రాంతంలో కాపు లేతగా రావటం వల్ల రైతులకు పెద్ద లాభం చేకూరలేదనే చెప్పాలి.మందులు పిచికారీ కే లక్షలాది రూపాయలు ఖర్చు చేశామని ఆ పైకం కూడా రాకుండా పోయాయని బోరున వినిపిస్తున్నారు. మొదట్లో బంగినపల్లి తోతాపూరి లకు మంచి రేటు ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో కాపు లేకపోవడంతో రైతులకు లాభం చేకూరలేదు. చాట్రాయి మండలంలో సుమారు 15000 ఎకరాల్లో మామిడి సాగు ఉండగా బంగినపల్లి మామిడి రైతులు మాత్రం పూర్తిస్థాయిలో నష్టాలను చవి చూశారు. మామిడికి మంగు రావడంతో కొనే నాథుడు లేక చెట్లకే వదిలేసారు. తోతాపూరి మామిడి మాత్రం కొద్దిగా రేటు పలకడంతో రైతులకు కొంత మేలు చేకూరింది. మామిడి దిగుబడి కోసం రైతులు అనేక విధాలుగా మందులు పిచికారి చేసినప్పటికీ చివరకు ప్రయోజనం సూన్యమైంది. ఉద్యానవన శాఖ అధికారులు కూడా మామిడి రైతులకు ఎటువంటి సహాయ సహకారాలు అందించకపోవడంతో రైతులు నష్టాలు చూడక తప్పలేదు. కొట్లాది రూపాయల టర్న్ అవర్ జరిగే మామిడి పై ప్రభుత్వం కూడా చిన్న చూపు చూడటంతో మామిడి రైతులు బాధ వర్ణనాతీతంగా మారింది. మొదట్లో తోతాపూరి ధర 70000 వరకు టన్ను పలకగా చివరకు 8,000కు పడిపోయి తిరిగి 20 వేలకు చేరుకుంది. తోతాపూరి మామిడి రైతులుకు కొంతమేర లాభాలు చేకూరినా మిగిలిన రైతులకు నిరాశ మిగిలింది. ఏది ఏమైనా ఈ ఏడాది మామిడి రైతులకు చేదు అనుభవం ఎదురైంది.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి - ఎమ్మెల్యే రోషన్‌కుమార్



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** డాక్టర్లు వారి విధి నిర్వహణ సమయంలో ప్రజలకు, రోగులకు అందుబాటులో ఉండాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ హెచ్చరించారు. చింతలపూడిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన ఆదేశించారు. ఆసుపత్రిలోని రోగులను ఆత్మీయంగా పలకరించి, వారి పరిస్థితిని తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి తెలిపారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని పాయిజన్ తీసుకొని ఆసుపత్రిలో చేరడంతో ఆమెను మందలించి నీకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా తాను ఉన్నానని భరోసానిచ్చారు. ఆసుపత్రినంతా పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న వివిధ విభాగాల వైద్యులతో మ ఆట్లాడారు. పరికరాలు, మందుల కొరత గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి కావాలసిన పరికరాలు, సిబ్బంది, మందుల కొరత ఏది ఉన్నా ముందుగా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఆసుపత్రిలో డెలివరీ సంఖ్య పెంచాలని, సాధారణ డెలివరీ జరిగేలా అవగాహన కల్పించాలన్నారు. వైద్యులు, నర్సుల పనితీరు ఎప్పటికప్పుడు తెలుసుకుంటానని, అందరూ బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. చింతలపూడి సెంట్రల్ లైటింగ్‌పై ఆయన దృష్టి పెట్టారు.

# నిద్రపోయే ముందు మేకప్ తీస్తున్నారా?



**మేకప్ ఇది మనల్ని రోజంతా అందంగా కనిపించేలా చేసినా రాత్రి పడుకునే ముందు మాత్రం దీన్ని పూర్తిగా తొలగించక తప్పదు.** లేదంటే వివిధ రకాల చర్మ సౌందర్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐ మేకప్ విషయంలోనూ ఇది వర్తిస్తుందంటూన్నారు నిపుణులు. ఒక బద్ధకంతో కంటికి వేసుకున్న మేకప్ తొలగించకపోతే మాత్రం కళ్ల కింద నల్లటి వలయాలు, కంటికి సంబంధించిన ఇన్ఫెక్షన్లు తప్పవంటున్నారు. మరి, ఇంతకీ పడుకునే ముందు ఐ మేకప్ తొలగించుకోకపోతే ఎలాంటి సమస్యలొస్తాయి? దీన్ని సరైన పద్ధతిలో తొలగించుకోవడమెలా? తెలుసుకుందాం.. వివిధ పనుల రీత్యా అలసిపోయి ఇంటికి చేరుకోవడం, ఆలస్యమవడం. ఇలా కారణమేదైనా రాత్రయ్యేసరికి ఒక రకమైన బద్ధకం ఆవహిస్తుం టుంది. దీంతో ఏదో పైపైన మొహం కడిగేసుకొని మేకప్ సంగతి రేపు చూసుకుందాంలే అనుకుంటారు చాలామంది. అయితే ఈ అజాగ్రత్తే లేనిపోని కంటి సమస్యల్ని తెచ్చిపెడుతుందని చెబుతున్నారు నిపుణులు.

**చర్మ అలర్జీలు తప్పవు..** కంటి మేకప్ తొలగించుకోకుండా ఏదో పైపైన శుభ్రం చేసుకొని పడుకుంటుంటారు కొంతమంది అమ్మాయిలు. దీనివల్ల రాత్రి మనకు తెలియకుండానే కళ్లు దురద పుట్టచ్చు. నలపచ్చు దాంతో మేకప్ కళ్లలోకి చేరుతుంది. అలాగే అటు ఇటూ దొర్లే క్రమంలో దిండ్లు, బెడ్‌షిట్స్‌కి సైతం మేకప్ అంటుకుంటుంది. అక్కడి నుంచి చర్మం పైకి చేరి లేనిపోని ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. కాబట్టి ఈ సమస్యలన్నీ తలెత్తకూడదంటే కాస్త ఓపిక చేసుకొని ఐ మేకప్‌ని తొలగించుకోవడం మంచిది.

**మస్కారా తొలగిస్తున్నారా?** ...కనురెప్పల్ని తీర్చి దిద్దుకోవడానికి, వాటిని వంపులు తిరిగేలా చేయడానికి మస్కారా వాడడం మనకు అలవాటే అయితే ఇది రెప్పలకు మందంగా అంటుకొని.. వాటిని అలాగే బిగుసుకుపోయేలా చేస్తుంది. తద్వారా కనుర్పెల్లోని నూనె గ్రంథులు మూసుకు పోతాయి. ఇక రాత్రంతా కూడా మస్కారా పెట్టుకొని ఉండడం వల్ల రెప్పలకు తేమ అదక అవి తమ సహజత్వాన్ని కోల్పోతాయి. పెళుసుబారిపోయి తెగిపోయే ప్రమాదమూ లేకపోలేదు. ఇదిలాగే కొనసాగితే కనురెప్పలు క్రమంగా పల్చబడి కంటి అందం దెబ్బ తిం టుంది. కాబట్టి రాత్రి ఇంటికి చేరుకున్న తర్వాత మస్కారాను పూర్తిగా తొలగించుకోవడం మంచిది.

**నల్లటి వలయాలొస్తాయ్ !** .రోజంతా అలసి పోయిన శరీరం రాత్రి పడుకున్నప్పుడు విశ్రాంతి



తీసుకున్నట్లే. కళ్లూ రాత్రిపూట రిలాక్స్ వుతాయి. ఈ క్రమంలో కళ్ల చుట్టూ ఉండే చర్మకణాలు యాక్టివేట్ అయి అక్కడ చర్మాన్ని రిపేర్ చేసుకుంటాయి. అయితే రాత్రి పూట మేకప్ తొలగించకుండా అలాగే పడుకోవడం వల్ల దీనిలోని రసాయనాలు ఈ కణాలు పనితీరును అడ్డుకుంటాయి. తద్వారా కళ్ల కింద నల్లటి వలయాలు, కంటి చుట్టూ వాపు.. వంటి సమస్యలొస్తాయి. ఫలితంగా చిన్న వయసులోనే వృద్ధ్యాప్య ఛాయలు అలుముకుంటాయి. కాబట్టి రాత్రి పూట కల్లకు వేసుకున్న మేకప్ తొలగించి వాటికి కాస్త సాంత్వన ఇవ్వడం మంచిదంటున్నారు నిపుణులు. □

# ఫ్రెండ్లీ పోలీసింగ్ పెరగాలి



**పల్నాడు.. ఒకప్పుడు పౌరుషానికి మారుపేరు. తెలుగు రాష్ట్రాలకే తెలిసిన ఆ పేరు ఇప్పుడు దేశం మొత్తానికి పరిచయమైంది. అయితే అది అలనాటి చరిత్రను తెలియజేస్తూ కాదు.. గొడవలు, అల్లర్లతో అప్రతిష్ట మూటగట్టుకుంది. వాటిని అదుపు చేయలేక ఇద్దరు ఎస్పీలు బదిలీ అయ్యారు. ఆ తరవాత వచ్చారు మలికా గర్గ్. 'మగవాళ్ల వల్లే కాలేదు. ఈమె ఏం చేయగలుగుతుందను కున్న వాళ్ల నోల్లను తన పనితనంతో మూయించి, అందరిచేతా 'శభాష్' అనిపించుకున్నారు. ఆవిడ గూర్చి తెలుసుకుందాం..**

ఐఐటి నుంచి సివిల్స్‌కెలా? . మాది ఢిల్లీ ఐఐటి ఢిల్లీలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ చదివా. ఆఖరి ఏడాది వరకూ తరవాతేంటన్నది తెలియలేదు. మానాన్న కూడా పిఎస్ అధికారే. ఆయన స్ఫూర్తితో సివిల్స్ వైపు అడుగేశా. తొలి ప్రయత్నం విఫలమైనా రెండో ప్రయత్నంలో ఐపిఎస్ సాధించా. 2015 బ్యాచ్ మాది. మొదటి పోస్టింగ్ బెంగాల్‌లో. అక్కడ మూడేళ్లే చేశాక కృష్ణా జిల్లాకి అడ్మిన్ ఏఎస్పీగా వచ్చా. అక్కడి నుంచి ప్రకాశం జిల్లాకి ఎస్పీగా పదోన్నతిపై వెళ్లా. తిరుపతిలోనూ 20 రోజులు చేశా. వెనక ఏం జరిగిందో తెలియదు కానీ. బదిలీ అయ్యి వేరే ప్రాంతానికి వెళ్లిపోయా.

**పల్నాడుకి వెళ్లాలన్నప్పుడు...** ఓరోజు పల్నాడు ఎస్పీగా వెళ్లాలని ఆదేశాలొచ్చాయి. అప్పటికి నేను ఛండీ గఢ్‌లో ఎన్నికల అబ్జర్వర్‌గా ఉన్నా. ఇంకా వారం పనిచేయాల్సి ఉంది. కానీ.. వెంటనే బయల్దేరాలంటే రాత్రికి రాత్రి నరసరావుపేటకు వచ్చా. అప్పటికే ఇద్దరు ఎస్పీలు బదిలీ అయ్యారు. నేను చేయగలనా అన్న ఆలోచనా వచ్చింది.కానీ ఎలాంటి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ముందుకెళ్లాలన్న తత్వం కాదు. అందుకే వెంటనే విధుల్లో చేరిపోయా.

**భాష ఇబ్బందేమైనా....** పల్నాడు నాకు ముందు నుంచీ పరిచయమే. ప్రకాశం జిల్లాలో చేస్తున్నప్పుడు కింది స్థాయి సిబ్బంది చాలావరకూ ఆ ప్రాంతంవారే. దాని గురించి చాలా గొప్పగా చెప్పేవారు. అలాంటిచోట ఇలా గొడవలు జరగడం బాధించింది. ఆ అల్లర్లకు కారణాలపై కొంత అధ్యయనం చేశా. పెద్ద ఎత్తున హింస చెలరేగుతున్నా వీళ్లపై పోలీసులు కేసులు నమోదు చేయట్లేదు. రాజీ కుదిర్చి పంపేస్తున్నారు. అందుకే ఏ మాత్రం భయపడట్లేదని అర్థమైంది. దాంతో ఇలా దాడులు, అల్లర్లకు పాల్పడుతున్నారు. అది గ్రహించాక ఈ అల్లరి మూకలపై కేసులు పెట్టించడం, ఎక్కడిక్కడ అరెస్టులుచేసి, రిమాండ్‌లకు పంపడం చేశా. బైండోవర్లు, రౌడీషీట్లూ తెరిపించా. దీంతో పరిస్థితి కొంత దారిలోకి వచ్చింది. అన్నట్టూ నాకు తెలుగు మాట్లాడటమే కాదు, రాయడం, చదవడం కూడా వచ్చు. పైగా ఒత్తిళ్లకి తలొగ్గని నా స్వభావం కూడా ఇందుకు సాయపడింది.

**కౌన్సెలింగ్ ఆలోచనెలా? ...** కేసులు, రిమాండ్‌లు యువతకు హీరోయిజంలా తోచినా వాటివల్ల జరిగే నష్టమెంతో. వారికి ఆ విషయం తెలియజెప్పాలని అన్ని ప్రధాన పట్టణాల్లో బహిరంగ సభలు పెట్టి, కౌన్సెలింగ్ ప్రారంభించాం. బైండోవర్ చేసేటప్పుడు రూ.లక్ష నుంచి 2 లక్షల వరకూ తహశీల్దార్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇదెంత భారం? అనవసరమైన గొడవల్లో ఇరుక్కుని ఇలా డబ్బుల్ని పోగొట్టుకోవడం, కోర్టుల చుట్టూ తిరగడం అవసరమా? అని ప్రశ్నించేదాన్ని. కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు నాశనమైపోతుందని కౌన్సెలింగ్ చేశాం.ఒకేరోజు మూడు పట్టణాల్లో కౌన్సెలింగ్ సభలూ, పోలీసులు, సాయుధ బలగాలతో ర్యాలీలూ నిర్వహించా. ఇంటికెళ్లేసరికి రాత్రి 2 అయ్యేది. తిరిగి ఉదయం 6 కల్లా విధులకు హాజరయ్యేదాన్ని.



ఇంత కష్టపడ్డాం కనుకే పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఇందులో నా సిబ్బంది సహకారాన్నీ మర్చిపోలేదు.

**అమ్మ బాధ్యతనెలా..?** నాకు నాలుగేళ్ల బాబు. రాత్రి ఇంటికెళ్లేసరికి పడుకునేవాడు. నేను బయల్దేరే సమయానికి లేచేవాడు కాదు. కౌంటింగ్ ముగిసిన మరుసటిరోజు అంటే 20 రోజులకు వాడిని దగ్గరకు తీసుకుని ముద్దాడగలిగా. జిల్లాలో ఉన్న పరిస్థితులు, డ్యూటీ కారణంగా కుటుంబానికి దూరమవ్వక తప్పదు. మా అత్తగారు ఉండటంతో బాబు బెంగలేదు. మావారు వకుల్ జిందాల్ బాపట్ల జిల్లా ఎస్పీ, ఈ ప్రయాణంలో ఆయన సలహాలూ నాకు సాయపడ్డాయి.

**భవిష్యత్తులో...** పల్నాడులో ప్రజలు పోలీసుస్టేషన్ గడప తొక్కడానికే భయపడుతున్నారు. పోలీసులు సరిగా స్పందించకపోవడమూ ఇందుకు కారణమే అని గ్రహించా. ఫ్రెండ్లీ పోలీసింగ్ పెరగాలి. స్థానికంగానే ప్రజల సమస్యలు పరిష్కరించాలి. ఎస్పీ కార్యాలయం వరకూ వాళ్లు రాకూడదు. అలాగైతే పోలీసులు ఫెయిలైనట్లే. ఇక్కడే ఉంటే ఆ మార్పు తీసుకురావడానికి ప్రయత్నిస్తా. ఇది ఒక్కరోజులోనో నెలలోనో రాదు. కొంత సమయం పడుతుంది. కాకపోతే అధికారులు మారిపోతూ ఉంటారు. దీంతో పరిస్థితి మొదటికొస్తుంది. అయితే దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచిన పల్నాడులో చాలా వరకూ అల్లర్లను అడ్డుకట్ట వేయడం ఆనందంగా ఉంది. ఇక్కడి అనుభవం మరోచోటా పనికొస్తుందని చెప్పగలను. ఆడవాళ్లం ఎంత ప్రతిభ ఉన్నా భయంతో ముందడుగు వేయం. అప్పగిస్తే చేసేవారుంటారు. అలాకాకుండా 'నేను చేయగలను అని ధైర్యంగా ముందుకు రండి. మీ సత్తా మీకే తెలుస్తుంది. ఆ తరానికి నా సలహా ఇది. □

# సర్వపిండి



**కావలసినవి :** జొన్నపిండి, కప్పు, ఉల్లిపాయ, ఒకటి, కారం: 2 టీస్పూన్లు, ఉప్పు: టీస్పూను, బియ్యపిండి: 3, టేబుల్‌స్పూన్లు, జీలకర్రపొడి, టేబుల్‌స్పూను, పసుపు: పావు టీస్పూను.

**తయారుచేసే విధానం :**
- ఉల్లిపాయలు సన్నగా తరిగి గిన్నెలోవేయాలి.
- అందులోనే ఉప్పు, పచ్చి మిర్చి ముక్కలు, జీలకర్ర పొడి, పసుపు వేసి కలిపి ఐదు నిమిషాలు పక్కన ఉంచాలి.
- విడిగా మరో గిన్నెలో జొన్నపిండి, బియ్యపిండి వేసి కలపాలి. తరవాత ఓ కప్పు నీళ్లపోసి చపాతీ పిండి కలపాలి.
- ఇప్పుడు పెనంమీద నాలుగు టీ స్పూన్ల నూనె వేయాలి. చేతులకి కూడా నూనె రాసుకుని కొద్దిగా పిండి ముద్దను తీసుకుని బిళ్లలా చేసి దాన్ని పెనంమీద వేసి వేళ్లతో జొన్నరొట్టె మాదిరిగానే పెనం అంతా వచ్చేలా వత్తాలి.
- చివరగా మద్యలో చిన్న చిన్న రంధ్రాలు చేసి అందులో కొద్దిగా నూనె వేయాలి. దీన్ని రెండువైపులా కాల్చి తీయాలి. □

# లక్ష్యం దిశగా నడవాలన్నా..

ఆడపిల్లలుగా పోటీ ప్రపంచంలో నెగ్గుకురావాలంటే ఎన్నో అవాంతరాలు ఎదురుకావొచ్చు. అలాగని ప్రతి చిన్నదానికి నిరాశపడితే మీరు మరింత బలహీనంగా మారొచ్చు. లక్ష్యం దిశగా నడవాలన్నా, శక్తిని పుంజుకోవాలన్నా.. మీ అలవాట్లను, ఆలోచనా శైలినీ ఇలా మార్చుకుని చూడండి.



- చాలామంది తమలో లేనివి ఏంటో గమనించుకోవడం వదిలేసి.. ఇతరులతో పోటీపడుతుంటారు. ఇలాంటి పోలిక, పోటీ మీకు మేలు చేయకపోగా అది దక్కనప్పుడు ప్రతికూల ఆలోచనలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఫలితంగా మిమ్మల్ని మరింత నిరాశలోకి నెట్టేసే ప్రమాదం ఉంది. ఎదుటివారి విజయాన్నీ మనస్ఫూర్తిగా స్వీకరించండి. మీలోని లోపాల్ని బేరీజు వేసుకోండి. మీ బలహీనతల్ని సరిదిద్దుకునే అవకాశం ఉంటుండి.
- పురుషాధిక్యత, ఇతర సామాజిక పరిస్థితులు మీకెన్నో ఆంక్షల్ని అడ్డుపెట్టొచ్చు. అంత మాత్రాన మీ ప్రయాణాన్ని ఆపేయాల్సిన అవసరం లేదు. దానికోసం మనలోని శక్తిని వందశాతం వినియోగించుకోవడానికి ప్రయత్నించాలి. అప్పుడే మీ శక్తి సామర్థ్యాల మీద వాస్తవిక అంచాన రావడంతోపాటు, లోటుపాట్లను సరిదిద్దుకునే అవకాశమూ దక్కుతుంది.
- విశాల ప్రపంచంలో అవకాశాలు అపారం. వాటిని అందుకోవాలంటే.. ముందు మనపై మనకు నమ్మకం ఉండాలి. ఏదైనా లక్ష్యం చేరుకోవాలను కున్నప్పుడు మాట్లాడాల్సిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండటం ముఖ్యం. దానికోసం ఎప్పటి కప్పుడు మిమ్మల్ని మీరు అప్‌డేట్ చేసుకోవ డానికి ప్రయత్నిం చండి మీరు చేరుకునే మార్గంలో మీకు ఇదెంతో తోడ్పడు తుంది. □

# పిల్లలను ప్రశ్నిస్తున్నారా ?

**ఇల్లు, ఆఫీసు, పిల్లల స్కూల్ పనులతో రోజంతా బిజీగా ఉంటాం. అయితే రాత్రి నిద్రపోయే ముందు పిల్లల కోసం కేటాయించిన సమయంలో** ఆ రోజు గురించి ప్రశ్నించాలంటున్నారు నిపుణులు. దాంతో వాళ్ల ఆలోచనాతీరును గుర్తించొచ్చు అని చెబుతున్నారు.



- పిల్లలు జీవితంపై ఆ రోజు ఎటువంటి ప్రభావాన్ని చూపిందో అడగాలి. ఇది వాళ్ల ఆలోచనలు, భావోద్వేగాలను బయటపడేలా చేస్తుంది. వాళ్ల అవసరాలూ గుర్తించొచ్చు. అలాగే ఆ రోజుల్లో ప్రత్యేకంగా అనిపించిన విషయమేదో అడగాలి. సానుకూల అంశాలతో పాటు ప్రతికూలంగా అనిపించినవీ చెప్పమనాలి వీటినిబట్టి పిల్లల మానసికస్థితిని అంచనా వేయొచ్చు.
- వారిని బాధపెట్టిన విషయాన్ని అడగాలి. ఎదుటి వారివల్ల వారు పడుతున్న ఇబ్బందులతోపాటు వాళ్లలోని భావోద్వేగ మేధస్సునూ గుర్తించొచ్చు. చుట్టూ ఉన్న వ్యక్తులను వారెలా అర్థం చేసుకోగలుగుతున్నారో తెలుసుకోవచ్చు. అలాగే పిల్లల సమస్యలను పరిష్కరిస్తే, తమకంటూ తల్లిదండ్రులు తోడున్నారనే భరోసా, నమ్మకం వాళ్లలో కలుగుతుంది. మనసులోని విషయాలను అమ్మానాన్నతో స్వేచ్ఛగా చెప్పడం అలవరుచుకుంటారు.
- ఏదైనా కొత్త విషయం నేర్చుకున్నారేమో అడగాలి. వాళ్ల చెప్పేది పూర్తిగా వినాలి. నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నందుకు ప్రశంసించాలి. ఇది వారిని మరిన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాసను పెంచుతుంది.
- ఏదైనా విషయం ఆ రోజు పిల్లలకు ఛాలెంజ్‌గా అనిపించిందేఎలా ప్రశ్నించాలి. దాన్ని సవాల్‌గా తీసుకొని ఎలా దాటొచ్చనేది సలహా ఇవ్వాలి. సమస్య ఎదురైతే ధైర్యంగా నిలబడగలుగుతారు.
- కొత్త స్నేహితులతో పరిచయాలు చదివిన పుస్తకం గురించి లేదా వాళ్లకు ఆ రోజు నచ్చిన సంభాషణ వంటివన్నీ పిల్లలతోకబురు చెబుతూనే తెలుసుకోవచ్చు. స్నేహం విలువ, ప్రముఖ వ్యక్తుల గురించి తెలుసుకోవడం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవచ్చని తెలుసుకుంటారు. గడిచిన రోజుఎంత విలువైందో అలాగే మరుసటి రోజుకు మరింత ప్రాముఖ్యత ఇవ్వడమెంత ముఖ్యమో నేర్చుకుంటారు. □

# నలభైలో అధిక బరువు తగ్గాలంటే ఇలా..

**అధికబరువు. ఏ వయసు వారైన సరే. చాలామంది అంగీకరించలేని విషయమిది! అయితే ఎంత వద్దనుకున్నా.. 40 దాటాక చాలామంది మహిళలు క్రమంగా బరువు పెరుగుతారంటున్నారు నిపుణులు. ఇందుకు మన శరీరంలో జరిగే మార్పులతో పాటు జీవనశైలి విషయంలో నిర్లక్ష్యంగా ఎలా కారణమని చెబుతున్నారు. మరి, ఈ సమస్యను అధిగమించి ఈ వయసులో ఫిట్ ఉండడం సాధ్యపడదా అంటే.. అదీ మన చేతుల్లోనే ఉంది. ఇందుకోసంకొన్ని నియమాలుపాటించాల్సి ఉంటుంది. అవేంటో తెలుసుకుందాం..**


ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలంటే బరువు అదుపులో ఉండాలి. అయితే వయసు పెరుగుతున్నకొద్దీ శక్తి క్షీణించడం వల్ల ఏ పని పైనా దృష్టి పెట్టలేం. వ్యాయామమూ చేయలేం. మరోవైపు జీవక్రియల పనితీరు నెమ్మదిస్తుంది. ఇది క్రమంగా తీపి తినాలన్న కోరికను పెంచుతుంది. ఇలా అటు శరీరానికి శ్రమ



లేక, ఇటు అనారోగ్యపూరిత ఆహారానికి అలవాటు పడడం వల్ల క్రమంగా బరువు పెరుగుతాం.

- జీవక్రియల పనితీరు నెమ్మదించడం వల్ల శరీరంలోకి చేరిన కొవ్వులు, క్యాలరీలు కరగడానికి చాలా సమయం పడుతుంది. ఇది క్రమంగా అధిక బరువుకు దారితీస్తుంది.
- 40 దాటిన చాలామంది బరువు పెరగడానికి మెనోపాజ్ కూడా ఓ కారణమంటున్నారు నిపుణులు. ఈ వయసులో మెనోపాజ్‌కు చేరువవ్వడం,లేదంటే అప్పటికే ఈ దశలోకి ప్రవేశించడం వల్ల ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్, టెస్టోస్టిరాన్.. వంటి హార్మోన్ల స్థాయుల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ హార్మోన్ల అసమతుల్యత అధిక బరువుకు దారితీస్తుంది.
- . వయసు పెరిగే కొద్దీ ఎముక, కండరాల సామర్థ్యం తగ్గడం వల్ల వ్యాయామం చేయడానికి శరీరం సహకరించదు. ఒకవేళ బలవంతంగా చేసినా గాయాలయ్యే ప్రమాదం ఉంటుంది కాబట్టి ఇలా శారీరక శ్రమ లేకపోవడం వల్ల కూడా శారీరక బరువు పెరుగుతాం.
- మెనోపాజ్‌కు చేరువయ్యే కొద్దీ వేడి ఆవిర్లు, అర్ధరాత్రి ఉన్నట్లుండి చెమటలు పట్టడం. వంటి సమస్యలొస్తాయి. తద్వారా రాత్రుళ్లు సుఖ నిద్రకు దూరమవుతారు. దీనివల్ల ఒత్తిడి, ఆందోళనలు పెరిగిపోవడం.. జీవనశైలి అదుపు తప్పడం. ఆఖరికి ఇవి అధిక బరువుకు కారణమవుతాయి.అయినా

**ఫిట్‌గా ఉండవచ్చు!......**
- బాదం పప్పులు, వాల్‌నట్స్, గుమ్మడి గింజలు, పొద్దుతిరుగుడు గింజలు వంటి నట్స్‌ని సాయంత్రం స్నాక్‌గా తరచూ తీసుకోవడం మంచిది. తద్వారా ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉండి, ఆకలేయకుండా, ఇతర పదార్థాల పైకి మనసు మళ్లకుండా జాగ్రత్తపడచ్చు.
- తీసుకునే ఆహారంలో ప్రొటీన్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలో పాలు–పాలపదార్థాలు, మాంసం, గుడ్లు, వంటివి ముఖ్యమైనవి.



- ఫైబర్ అధికంగా ఉండే కాయగూరలు, పండ్లు ఎక్కువగా తీసుకుంటూ.. ప్రాసెస్డ్, నూనె సంబంధిత పదార్థాలను పూర్తి పక్కన పెట్టాలి.
- శరీర బరువును అదుపులో ఉంచుకోవాలంటే వ్యాయామం కీలకం. కాబట్టి వయసు పెరుగుతున్నా వర్కవుట్ చేయడం మానకూడదు. ఈ క్రమంలో స్క్వాట్స్, లాంజెస్, పుషప్స్, కెటిల్‌బెల్‌తో ఎక్సర్‌సైజ్.. వంటివి రోజూ సాధన చేయాలి ఒకవేళ ఒంటరిగా చేయడం ఇబ్బంది అనుకుంటే జిమ్‌లో చేరచ్చు.

5.సుఖ నిద్ర వల్ల ఒత్తిడి, ఆందోళనలు తగ్గడంతో పాటు హార్మోన్ల సమతుల్యత పెరుగుతుంది. తద్వారా బరువు పెరగకుండా జాగ్రత్తపడచ్చు. కాబట్టి రోజూ రాత్రుళ్లు 7–8 గంటలపాటు నిద్ర పోవడం మంచిది.

6. విటమిన్లలోపాలు కూడా శారీరక సత్తువను కోల్పోయేలా చేస్తాయి. కాబట్టి పోషకాహారం తీసుకోవడంతో పాటు అత్యవసరమైతే నిపుణుల సలహా మేరకు ఆయా విటమిన్ సప్లిమెంట్స్ వాడడం వల్ల ఫలితం ఉంటుంది. □

# అందరికీ ఆరాధ్యుడు

ఆధ్యాత్మికం




ద్వాపర యుగంలో భీమునికి తన విశ్వ రూపాన్ని చూపించి, అధిక బలసంపన్నుడయ్యేలా అనుగ్రహించాడు. అర్జునుడు ధ్వజంపై నిలిచి పాండవుల విజయానికి తోడనపడ్డాడు. అందువల్లే అర్జునుడికి కపిధ్వజుడు అనే పేరు వచ్చింది. శివరూపం, విష్ణునామం, బ్రహ్మశక్తి, వాయుతేజం కలగలసిన శక్తిస్వరూపుడు హనుమంతుడు.హనుమ–పంచముఖుడు, ఆ ముఖాలన్నీ మహోజ్వలమైనవే ఆంజనేయుడు, నరసింహుడు, గరుడుడు, వరాహస్వామి, హయగ్రీవుడు.. ఇవే హనుమంతుని పంచముఖాలు. ఆంజనేయుని ముఖం రుద్రాంశ. తక్కిన నాలుగూ విష్ణ్వంశలే. శైవులు, వైష్ణవులు, అద్వైతులు.. అనే భేదం లేకుండా అందరికీ ఆరాధ్యుడయ్యాడు పవనతనయుడు. అశ్వత్థామ, బలిచక్రవర్తి, వ్యాస మహర్షి హనుమంతుడు, విభీషణుడు, కృపుడు (ద్రోణుడి కంటే ముందు కౌరవుల అస్త్ర గురువు), పరశురాముడు ఈ ఏడుగురూ చిరంజీవులు. వీరిని తలచుకుంటే చాలు సర్వవ్యాధులూ నశిస్తాయి. ముఖ్యంగా నిద్రించే ముందు ఎలాంటి భయాలకూ లోనవకుండా, పీడకలలు రాకుండా ఉండటానికి ఆంజనేయుని స్మరించుకుంటాం. భయం కలిగినా, ఉలిక్కిపడినా, కలవరపాటు చెందినా వెంటనే ఆంజనేయుని తలచుకోమని పెద్దలు చెబుతుంటారు.




సర్పదోష, గ్రహదోష, విశేషించి శనిదోష నివారణకు ఆంజనేయుని స్తుతిస్తాం. సకల భూత ప్రేత పిశాచ మండలోచ్చాట అని తలచుకుని ధైర్యంగా ఉంటాం. అంటే ఎలాంటి భయాలనైనా హనుమ సమూలంగా పోగొడతాడన్నమాట. □

# పొగలు కక్కే సిజ్ లర్స్



**వేడి వేడిగా పొగలు** కక్కే లా తినడ మంటే చాలా మందికి ఇష్టం కానీ ఈ శీతకాలం అది అయ్యేపనేనా? పొయ్యిమీదవి పొయ్యిమీదే చల్లారిపోతుంటే ఇక పొగలు



కక్కడం ఎలా అనుకుంటున్నారా? అయితే మీలాంటి వాళ్లకోసమే బజారులో సిజ్‌లర్స్ వంటకాలు, పాత్రలు దొరుకుతున్నాయి. సిజ్‌లర్స్ అంటే ప్రత్యేకమైన పద్ధతిలో వండే వంటకాలు. చెక్కతో చేసిన వెడల్పాటి పాత్రలో ఇనుప పల్లెం ఉంటుంది. ఈ ఇనుప ప్లేట్‌ని గ్రిల్‌పై బాగా కాల్చి దానిపై గ్రిల్ చేసి కబాబ్స్, కాయగూరలు, చికెన్ వంటివి వడ్డిస్తారు. ఆపై సూప్ లేదా సాస్ వెయ్యగానే సుయ్యి మని శబ్దం వస్తూ పదార్థాలు పొగలు కక్కుతూ నోరూరిస్తుంటాయి. ఇవే సిజ్‌లర్స్ మొదట్లో ఇది జపాన్, అమెరికా సంస్కృతి. 70ల్లో అక్కడ నుంచి వచ్చి ముంబయిలో స్థిరపడిన ఫిరోజ్ ఇరానీ అనే ఆయన మొదటిసారి ఈ సిజ్‌లర్స్ హోటళ్లకి శ్రీకారం చుట్టాడు. తర్వాత వాళ్ల అబ్బాయి షారుఖ్ఇరానీ వాటిని విస్తరింపచేశాడు. ఇప్పుడు దాదాపుగా అన్ని నగరాల్లోనూ ఈ సిజ్‌లర్స్ దొరుకుతున్నాయి. వీటిని ఇంట్లో కూడా చేసుకుందాం అనుకొనేవారికి. సిజ్‌లర్స్ పాత్రలు ఆన్‌లైన్‌లోనూ దొరుకుతున్నాయి. తేలిగానగనే ప్రయత్నించొచ్చు. □

ఆట



# టీమిండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

## జింబాబ్వే 5 మ్యాచ్‌ల సిరీస్‌కై జట్టును ప్రకటించిన బిసిసిఐ

**ఢిల్లీ:** జింబాబ్వే పర్యనకు టీమిండియా సిద్ధమవుతోంది. వచ్చే నెలలో 6న జరగనున్న ఈ పర్యటనలో భారత్ ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఆడనుంది. ఈ సిరీస్ ఆడేందుకు 15 మందితో కూడిన భారత్ జట్టును సోమవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రకటించింది. ఈ జట్టుకు యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇక ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో అదరగొట్టిన తెలుగు కుర్రాడు నితీశ్‌రెడ్డికి తొలిసారి టీమిండియాలోకి తీసుకున్నారు. అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, నితీశ్‌రెడ్డి ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024లో మంచి ప్రదర్శన కనపరిచారు. అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. నితీశ్‌రెడ్డి 303 పరుగులు, అభిషేక్ 484 పరుగులు, రియాన్ పరాగ్ 573 పరుగులు చేశారు. దీంతో వీరిని జింబాబ్వేతో ఆడే సిరీస్‌కు భారత్ జట్టులోకి తీసుకున్నారు. అలాగే రెండో వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్‌కు జట్టులో చోటు లభించింది. ఈ భారత్ జట్టులో శుభమన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), నితీష్‌రెడ్డ, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేష్ ఖాన్, ఖలీల్ అమ్మద్, ముఖేశ్ కుమార్, తుషార్ దేశ్‌పాండే ఉన్నారు. జింబాబ్వేతో తొలి టీ 20 జూలై 6న, రెండో మ్యాచ్ 7న, మూడో మ్యాచ్ 10న, నాలుగో మ్యాచ్ 13న, ఐదో మ్యాచ్ 14న హరారేలోని స్పోర్ట్స్ మైదానంలో జరగనున్నాయి. కాగా ప్రస్తుత ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో టీమిండియా జట్టులోని సీనియర్లకు రెస్ట్ ఇవ్వనున్నారు. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, జస్ప్రిత్ బుమ్రా, రవీంద్ర జడేజాకు బిసిసిఐ రెస్ట్ ఇచ్చింది. ప్రస్తుత టీ 20 వరల్డ్ కప్ ముగిసిన తర్వాత వీరంతా న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్టు సిరీస్ కోసం సన్నద్ధం కావాల్సి ఉంటుంది.

# ఆర్చరీ వరల్డ్ కప్‌లో భారత్‌కు కాంస్యం



**ఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్-3లో భారత్ ఆర్చర్ల పతకాల వేట కొనసాగుతోంది. అంటల్యాలో జరిగిన రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ కాంస్య పోరులో భారత్ ఆర్చర్లు భజన్ కౌర్-బొమ్మదేవర ధీరజ్ ద్వయం కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ రికర్వ్ ఈవెంట్‌లో 5-3తో మెక్సికన్ ఆర్చర్లు వలెన్సియా-గ్రాండెపై భజన్ కౌర్, ధీరజ్ ద్వయం విక్టరీ సాధించారు. అలాగే పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్‌లోనూ 22 ఏండ్ల ధీరస్ 7-3తో ఇటీకి చెందిన నెస్పోలిపై గెలిచికాంస్యం సాధించాడు. ఈరికర్వ్ టోర్నీలోభారత్‌కుఇది నాలుగవ పతకం.

# దక్షిణాఫ్రికా సెమీస్‌కు వరుణుడి హెల్ప్

## డక్‌వర్త్‌లో 3 వికెట్ల తేడాతో సఫారీల గెలుపు

## ఉత్కంఠ పోరులో ఓడిన వెస్టిండీస్





**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 ప్రపంచ కప్-2024లో భాగంగా 10వ సూపర్-8 మ్యాచ్‌లో వరుణుడు సహకరించడంతో దక్షిణాఫ్రికా సెమీస్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది. దీంతో గ్రూప్ 2 నుండి దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఓటమితో వెస్టిండీస్ సెమీస్ ఆశలు ఆవిరయ్యాయి. వివైన్ రిచ్‌హార్డ్స్ స్టేడియంలో సోమవారం దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ 136 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే వర్షం కారణంగా డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం 3 ఓవర్లను కుదించారు. అనంతరం దక్షిణాఫ్రికా 17 ఓవర్లలో 124 పరుగులతో లక్ష్యాన్ని అందుకుంది. దీంతో దక్షిణాఫ్రికా 16.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ దక్షిణాఫ్రికా బౌలర్లు మూకుమ్మడిగా చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 135 పరుగులు మాత్రమే చేయగలిగింది. విండీస్ ఇన్నింగ్స్‌లో రోస్టన్ ఛేజ్ 52 పరుగులు చేసి అర్థ సెంచరీతో రాణించగా, కైల్ మేయర్స్ 35 పరుగులతో పర్వాలేదనిపించాడు. వీరిద్దరూ మినహా విండీస్ బ్యాటర్లంతా చేతులెత్తేశారు. హోప్, రూథర్ ఫోర్డులు ఒక్క పరుగూ చేయలేకపోయారు అలాగే పూరన్ 1 పరుగు, రోవ్‌మన్ పావెల్ 1 పరుగు, రసెల్ 15 పరుగులు, అకీల్ హొసెన్ 6 పరుగులతోనే సరిపెట్టి ఘోరంగా విఫలమయ్యారు. అల్జరీ జోసఫ్ 11 పరుగులతో నాటౌట్‌గాను, మోటీ 4 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. 10 పరుగులు ఎగ్స్ట్రాల రూపంలో వచ్చాయి. తబ్రేజ్ షంషి తన స్పిన్ మాయాజాలాన్ని ప్రదర్శించి విండీస్‌ను దారుణంగా దెబ్బకొట్టాడు. షంషి 4 ఓవర్లలో 27 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. షంషికి జతగా సఫారీ బౌలర్లంతా రాణించారు. జన్సెన్, మార్క్రమ్, కేశవ్ మహరాజ్, రబాడ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం స్వల్ప పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా ఆటకు వరుణుడు రాకతో ఆటంకం ఏర్పడింది. అప్పటికే సఫారీల స్కోర్ 2 ఓవర్లలో 15/2 వద్ద ఉండగా, వర్షం మొదలైంది. దీంతో అక్కడే మ్యాచ్‌ను నిలిపివేశారు. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలవాలంటే మరో 18 ఓవర్లలో 121 పరుగులు చేయాల్సి ఉంది. చేతిలో 8 వికెట్లు ఉన్నాయి. ఈ దశలో దక్షిణాఫ్రికా టార్గెట్‌ను 17 ఓవర్లలో 123 పరుగులకు కుదించారు. చివరలో జేన్సన్ ఓ సిక్సర్, బౌండరీతో జట్టుకు విజయాన్ని అందించాడు. ఫలితంగా లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా 16.1 ఓవర్లలో 7 వికెట్లను కోల్పోయి 124 పరుగులు చేసి గెలుపు సాధించింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ 3 వికెట్లు, రస్సెల్, జోసెఫ్ చెరో 2 వికెట్లు పడగొట్టారు.

**ప్రమాదం లో ప్లేయర్‌కు తీవ్ర గాయాలు**

ఈ మ్యాచ్ జరుగుతున్న కీలక సమయంలో ఓ ప్రమాదకర ఘటన చోటు చేసుకుంది. మార్క్రమ్ బౌలింగ్ కైల్ మేయర్స్ కొట్టిన సిక్సర్‌ను క్యాచ్‌గా మలిచే క్రమంలో మార్కో జన్సెన్, రగిసో రబాడ తీవ్రంగా గాయపడ్డారు. బౌండరీ లైన్ వద్ద రబాడ, జన్సన్ ఒకరినొకరు దారుణంగా ఢీకొట్టుకున్నారు. ఈ ఘటనలో జన్సన్ తీవ్రంగా గాయపడగా, రబాడ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.



# వరల్డ్ టైటిల్ నెగ్గిన తొలి భారత్ అమ్మాయి

## తెలంగాణ ప్యాడ్లర్ శ్రీజ సరికొత్త చరిత్ర

**ఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) కంటెండర్ ఈవెంట్‌లో తెలంగా యువ ప్యాడ్లర్ ఆకుల శ్రీజ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ టోర్నీలో సింగిల్స్ టైటిట్ నెగ్గిన తొలి భారతీయ ప్యాడ్లర్‌గా రికార్డుల కెక్కింది. నైజీరియాలోని లాగోస్‌లో జరిగిన ఫైనల్స్‌లో శ్రీజ 4-1 (10-12, 11-9, 11-6, 11-8, 11-6)తో చైనా యువ సంచలనం డింగ్ యిజిపై నెగ్గి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇదే టోర్నీలో మహిళల డబుల్స్‌లోనూ శ్రీజ-అర్చన ద్వయం 3-0తో భారత్‌కే చెందిన దియా-యశస్విని జంటపై గెలిచి విజేతగా నిలిచింది. ఇక పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లోమానవ్ ఠక్కర్-హర్మీత్ దేశాయ్ ద్వయం 3-0 (11-8, 11-9, 11-8)తో నైజీరియాకు చెందిన ఒమొటయొ-సోలంకె జోడీపై గెలిచింది.

# అగ్రశ్రేణి జట్లకు అఫ్ఘాన్ షాక్


## 45 దేశాలపై జైత్రయాత్ర



**ఢిల్లీ:** ఒకప్పటి పసి కూన నేడు ప్రపంచ క్రికెట్‌లో అగ్రశ్రేణి జట్లను ఒణికిస్తోంది. ఇప్పటి వరకూ 45 దేశాలపై విజయం సాధించి క్రికెట్ ప్రపంచంలో నబీ సరికొత్త చరిత్రను సృష్టించింది. గత ఏడాది భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచ కప్‌లోనే ఆఫ్ఘనిస్థాన్ సంచలన ప్రదర్శన చేసింది. బలమైన పాకిస్థాన్, శ్రీలంక జట్లను ఓడించి తమ ఉనికిని ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా చాటుకుంది. అమెరికా, వెస్టిండీస్ దేశాలు ఆతిథ్యం ఇస్తున్న టీ 20 ప్రపంచ కప్-2024లో రెండు సార్లు విశ్వవిజేత ఆస్ట్రేలియాను మట్టి కరిపించింది. ఈ విజయంతో ఆ జట్టు వెటరన్ ఆల్ రౌండర్ మహ్మద్ నబీ అంతర్జాతీయ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర రికార్డు చేశాడు 45 దేశాలపై జట్టు సాధించిన విజయాలలో భాగమయ్యాడు. ఇండియా, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ ఇలా క్రికెట్ ఆడే పదే పది దేశాలకు అత్యంత ప్రాధాన్యతన ఉంది. అలాంటిది ఏకంగా 45 దేశాలపై ఆఫ్గనిసాథన్ జట్టు విజయాలు సాధించడం అంటే మామూలు విషయం కాదు. ఆఫ్ఘనిస్థాన్ జట్టు విజయాలు సాధించిన 45 దేశాల్లో ఐర్లాండ్, జింబాబ్వే, వెస్టిండీస్, శ్రీలంక, బంగ్లాదేవ్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పూర్తి స్థాయి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌లో సభ్య దేవాలు కావడం గమనార్హం. డెన్మార్క్, బహ్రెయిన్, మలేషియా, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, ఇరాన్ తదితర అన్ని దేశాలతోనూ తలపడడం, విజయం సాధించడం జరిగింది.

# క్లిష్ట దశలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం!

**న్యూఢిల్లీ, జూన్ 24:** ఎలక్ట్రానిక్స్ విడిభాగాల దిగుమతులు పెరుగుతుండడం వల్ల దేశీయ సంస్థల ఉత్పత్తి ప్రమాదంలో పడుతుందని భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) హెచ్చరించింది. దీనివల్ల స్థానిక కంపెనీల స్థిరత్వంపై ప్రభావం పడుతుందని నివేదికలో పేర్కొంది. సిఐఐ తెలిపిన వివరాల ప్రకారం 'భారత ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ క్లిష్ట దశలో ఉంది. దిగుమతి ఆధారిత ఉత్పత్తులు పెరుగుతున్నాయి. విడిభాగాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుని ఉత్పత్తులను తయారు చేసుకునేందుకు బదులుగా దేశీయంగా తయారవుతున్న పరికరాలను వినియోగించుకోవాలి. ఈ రంగంలో దేశీయ విలువ జోడింపు 15శాతం వద్దే ఉంది. దీన్ని పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ పరిశ్రమ ఊపందుకునేందుకు యేటా 6-8శాతం చొప్పున వృద్ధి నమోదవ్వాలి. ఎంపిక చేసిన విడిభాగాలను స్థానిక కంపెనీలు వినియోగించేలా, అందుకు అవసరమయ్యే ఆర్థిక సహాయాన్ని అందించేలా పథకాలను రూపొందించాలి. 25-40 శాతం సబ్సిడీతో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్, సెమీకండక్టర్ల తయారీని ప్రోత్సహించడానికి ఒకప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలి. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కెమెరా మాడ్యూల్స్, డిస్ప్లే మాడ్యూల్స్ తయారీకి అవసరమయ్యే కాంపోనెంట్స్ దిగుమతి సుంకాలను తగ్గించాలి. ఆయా విభాగాల్లో పనిచేస్తున్న నిపుణులు ఇతర దేశాలకు వలస వెళ్లకుండా అటు కంపెనీలు, ఇటు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి' అని పేర్కొంది.



# ఎఫ్‌పిఒను భగ్నం చేయాలనే హిండెన్‌బర్గ్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, జూన్ 24:** అమెరికా షార్ట్‌సెల్లర్ గత యేడాది అదానీ గ్రూప్‌పై చేసిన ఆరోపణలు కుట్రపూరితమైనవని చైర్మన్ గౌతమ్ అదానీ పునరుద్ఘాటించారు. తమ మలిదశ పబ్లిక్ ఆఫర్ (ఎఫ్‌పిఒ)ను భగ్నం చేయాలనే ఉద్దేశంతోనే తప్పుడు ఆరోపణలు గుప్పించారని పేర్కొన్నారు. అదానీ గ్రూప్ 32వ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ సోమవారం ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. హిండెన్‌బర్గ్ ఆరోపణల వెనక రాజకీయశక్తులు కూడా ఉన్నాయని అదానీ ఆరోపించారు. వీటిని మీడియాలోని ఒక వర్గం మరింత ఎక్కువ చేసి చూపేందుకు ప్రయత్నించిందన్నారు. తద్వారా తమ గ్రూప్ ప్రతిష్ఠను దిగజార్చి కంపెనీల మార్కెట్ విలువను కుంగదీయాలని చూశారన్నారు. తమ కంపెనీలను అప్రతిష్ఠ పాల్జేసి ఆర్థికంగా హాని తలపెట్టాలనే ఉద్దేశంతోనే అలాంటి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. తద్వారా తమ గ్రూప్‌పై మార్కెట్ వర్గాల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూశారని ఆరోపించారు. హిండెన్‌బర్గ్ నిరాధార ఆరోపణలన్నింటినీ తాము సమర్థంగా ఎదుర్కొన్నామని అదానీ తెలిపారు.



రూ.17,500 కోట్ల రుణ వాయిదాలను ముందస్తుగా చెల్లించి ఇన్వెస్టర్లు, రుణదాతల విశ్వాసాన్ని నిలబెట్టు కోగలిగామని పేర్కొన్నారు. ఎఫ్‌పిఒ విషయంలోనూ తమ కంపెనీ నైతిక విలువలకు కట్టుబడి వ్యవహరించిందని తెలిపారు. రూ.20వేల కోట్లు సమీకరించినప్పటికీ, వాటన్నింటిని తిరిగి ఇచ్చేశామని గుర్తుచేశారు. ఇన్వెస్టర్ల ప్రయోజనాలు, విలువలతో కూడిన వ్యాపారంపై తమ నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. తమస్థానంలో ఇంకో కంపెనీ ఉన్నా, తిరిగి కోలుకోవడం సాధ్యం అయ్యేది కాదని అదానీ అభిప్రాయపడ్డారు. తమ వద్ద ఉన్న అధిక ద్రవ్యలభ్యతే తమని కాపాడిందని తెలిపారు. నగదునిల్వలను మరింత పెంచుకోవడం కోసం రూ.40వేల కోట్లు అదనంగా సమీకరించినట్లు వెల్లడించారు. అదానీ గ్రూప్ తమ నమోదిత కంపెనీల షేర్ల ధరలినన కృత్రిమంగా పెంచిందని 2023 జనవరి 23న వెలువడిన నివేదికలో అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం విదితమే. అలా విలువ పెరిగిన షేర్లను తనఖాపెట్టి రుణాలు పొందిందని ఆరోపించింది. అకౌంటింగ్ మోసాలకు పాల్పడినట్లు పేర్కొంది. పన్నుల విషయంలో స్నేహపూరితంగా ఉండే కరేబియన్, మారిషస్‌ల నుంచి యుఎఇ దేశాల్లో అదానీ కుటుంబం పలు డొల్ల కంపెనీలను నియంత్రిస్తోందని తెలిపింది.

# హిందూజా ఫ్యామిలీకి జైలు శిక్ష అవాస్తవం!



**ముంబై, జూన్ 24:** హిందూజా కుటుంబానికి ఎటువంటి జైలు శిక్ష పడలేదని వారికి సంబంధించిన అధికార ప్రతినిధి తెలిపారు. హిందూజా గ్రూప్ చైర్మన్ ప్రకాశ్ హిందూజా, ఆయన భార్య కమల్ హిందూజా, కుమారుడు అజయ్, కోడలు నమ్రత తమ జెనివా నివాసంలో పనిచేసే భారతీయ వలసదారు సిబ్బందిని వేధించారంటూ స్విస్ కోర్టులో పిటిషన్ వేయగా కోర్టువారికి జైలుశిక్ష విధించినట్లు వార్తలు వచ్చాయి. అయితే హిందూజా కుటుంబంలోని నలుగురు సభ్యులను జైల్లో పెట్టలేదని, వారిపై మానవ అక్రమ రవాణా అభియోగాలను కోర్టు కొట్టివేసినట్లు హిందూజా అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. 'స్విస్ పౌరులైన హిందూజా కుటుంబానికి చెందిన నలుగురు సభ్యులు కమల్, ప్రకాశ్ హిందూజా, నమ్రత, అజయ్ హిందూజాలకు ఎలాంటి జైలు శిక్ష, నిర్బంధం విధించలేదు' అని పేర్కొన్నారు. మిగిలిన అభియోగాల్లో దిగువ కోర్టు తీర్పుపై ఉన్నత న్యాయస్థానంలో తాము అపీల్ చేసినట్లు హిందూజా ప్రతినిధి చెప్పారు. 'స్విస్ చట్టాల ప్రకారం, అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పు వచ్చేంత వరకు నిర్దోషిత్వ భావన చాలా ముఖ్యమైనది కాబట్టి దిగువ కోర్టు తీర్పు పని చేయదు' అని వివరించారు. తమకు అర్థం కాని స్టేట్‌మెంట్లపై సంతకాలు చేయించారని బాధిత సిబ్బంది కోర్టులో ప్రకటించారని, హిందూజా కుటుంబం తమను గౌరవంగా, హుందాగా, కుటుంబ సభ్యుల్లా చూసుకున్నారని వారంతాసాక్ష్యం చెప్పారని వివరించారు. స్విస్ న్యాయ ప్రక్రియపై తమకు పూర్తి విశ్వాసంఉందని, సత్యం గెలుస్తుందని పేర్కొన్నారు.

# 'హీరో మోటోకార్ప్' ధరల పెంపు




**న్యూఢిల్లీ, జూన్ 24:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ తన వాహనాల ధరలను పెంచనుంది. ఎంపిక చేసిన మోటార్ సైకిళ్లు, స్కూటర్ల ధరలు పెంచుతున్నట్లు హీరోమోటోకార్ప్ సోమవారం తెలిపింది. గరిష్టం 1500 రూపాయల వరకు ఈ పెంపు చేపడుతున్నట్లు పేర్కొంది. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నట్లు వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం పెరిగినందునే ధరలు పెంచాల్సి వచ్చిందని హీరో ఓ ప్రకటనలో తెలిపింది. మోడల్‌ను బట్టి, మార్కెట్‌ను బట్టి ఈ పెంపు ఉంటుందని తెలిపింది. హీరోసంస్థ స్ప్లెండర్, హెచ్‌ఎఫ్ డీలక్స్, గ్లామర్ వంటి మోటార్ సైకిళ్లతో పాటు జూమ్, డెస్టినీ 125 ఎక్స్‌టెక్ వంటి స్కూటర్లను విక్రయిస్తోంది. హీరో మోటోకార్ప్ షేరు స్వల్ప లాభంతో 5,477 రూపాయల వద్ద ట్రేడవుతోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, ఐసిఐసిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. నిఫ్టీ 23,500 పాయింట్ల ఎగువన ముగిసింది. మార్కెట్లు ముగింపు సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 131 పాయింట్లు పెరిగి 77,341 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 46.30 పాయింట్లు పెరిగి 23,547 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 43 పాయింట్లు పెరిగ్గా, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 148 పాయింట్లు పెరిగింది. ఈ క్రమంలో ఇంట్రాడేలో ఆటో రంగానికి చెందిన షేర్లు లాభాల్లో కొనసాగడం మార్కెట్లను తిరిగి పుంజుకోవడంలో దోహదపడింది. ఎన్ఎస్ఇలో మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, గ్రాసిమ్ ఇండియా, టాటా కన్జూమర్, బజాజ్ ఆటో, అపోలో హాస్పిటల్స్, డాక్టర్ రెడ్డీస్, హీరోమోటోకార్ప్, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, ఐషర్ మోటార్స్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో ఇండస్ ఇండ్ బ్యాంకు, సిప్లా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ లైఫ్, బిపిసిఎల్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బ్రిటానియా, ఎస్‌బిఐ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎల్ టిఐఎమ్, టాటా మోటార్స్, దివీస్ ల్యాబ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.48గా ఉంది.



# వాణిజ్యం

## జిపి ఎకో సొల్యూషన్స్ ఐపిఒ భేష్

**ముంబై, జూన్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లో జిపి ఎకో సొల్యూషన్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఐపిఒ సోమవారం మార్కెట్లో బంపర్ లిసింగ్ నమోదు చేసింది. కంపెనీ 298శాతం ప్రీమియం ధరకు ఎన్ఎస్ఇ ఎస్ఎంఇలో రూ.375 వద్ద జాబితా చేయబడింది. వాస్తవానికి ఇష్యూ సమయంలో కంపెనీ ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను రూ.90 నుంచి రూ.94గా నిర్ణయించిన విషయం విదితమే. దీంతో ఐపిఒ దరఖాస్తు చేసుకున్నప్పుడు షేర్లను పొందిన ఇన్వెస్టర్లు ఊహించని రాబడులను సోమవారం అందుకున్నారు. అద్భుతమైన లిస్టింగ్ తర్వాత సోలార్ కంపెనీ షేర్లు మార్కెట్లో 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో ఎన్ఎస్ఇలో కంపెనీ షేర్ల ధర రూ.393.75 స్థాయికి చేరుకుంది. ఐపిఒ లిస్టింగ్ తర్వాత ఐపిఒపై




బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్ల సొమ్ము కేవలం నిమిషాల్లోనే 4 రెట్లు పెరిగింది. వాస్తవానికి ఐపిఒ జూన్ 14న ప్రారంభించబడి జూన్ 19న ముగిసింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొనేందుకు లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా నిర్ణయించిన విషయం విదితమే. దీని కింద పెట్టుబడి పెట్టాలంటే ఎవరైనా ఇన్వెస్టర్ కనీసం రూ.1,12,800 పెట్టుబడిగా పెట్టారు. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా రూ.30.79 కోట్లను విజయవంతంగా సమీకరించగా, ఇందుకోసం 32.76 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీ చేసింది. కంపెనీ జూన్ 13న యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.8,30 కోట్లను సమీకరించింది. ఐపిఒ ఇష్యూ ఇన్వెస్టర్ల కోసం తెరిచి ఉన్న మూడు రోజుల్లో 1187.72 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. చివరి రోజున 856.21 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. రిటైల్ విభాగంలోని ఐపిఒ చివరి రోజున 793 సార్లు సభ్యత్వం పొందగా, మొదటి రోజు 61.92 సార్లు, రెండవ రోజు 269.59 సార్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. కంపెనీప్రమోటర్లు దీపక్ పాండే, అంజు పాండే, ఆస్తిక్‌మణి త్రిపాఠిలకు ఐపిఒకిముందర కంపెనీలో 86.40శాతం వాటా ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.